రెండును కలిగియుండువాని నిచ్చుట కష్టమని మృకండమహర్షి యనెను. బిడ్డ పుట్టకయే యుండుట పుట్టి చచ్చుట అయోగ్యుడుగనుండి మూర్ఖుడై బాధించుట అను మూటిలో కడపటిది సహించుట కష్టము. కావున గుణముమాత్రము కలిగియుండిన చాలునని ఋషిభార్య కోరెను. కావున సత్పుత్రుడు కలుగవలయును. విద్యావంతుడుగ నుండవలయును. ఈసుఖములు పొందుటకు నీకు ప్రాప్తములేదు. అయోగ్యుడైన యీపుత్రుని వదలము. అయోగ్యుని సహవాసముచేత యోగ్యుడవైన నీవు కష్టపడుచున్నావు. ఎండుకట్టెలతోడ పచ్చికట్టెలను పెట్టినయెడల వీనిగుణముచేత అవి మండును. సజ్జనసహవాస ముండినయెడల తమయందున్న లోపములుపోయి క్షేమపడగలరు. అట్టి సత్పుత్రునియొక్క సహవాసము నీకు లేకపోయెను. కనుక వృద్ధుగ నుండియు నీకు బుద్ధిచెడిపోయినది. నేను చెప్పితినని కోపించరాదు. ఈదుర్మార్గుని విషయమును యముడే విచారించవలయును అని విదురుడనెను. ధృ- విదురా మన పాండవులు యేమి చేయుదురు. వి- అన్నా వారికేమి యోచన. వారు యెచ్చట పోయినను బంగారు పండును. శూరులై యేవిద్యయందును సంపూర్ణులు. ఎట్టిప్రభువులనైన స్వాధీనపరచుకొనునట్టి అనుసరణశక్తి గలవారై యుండువారు. ధృ- విదురా అల్పాయువు కలుగుటెందుకు. వి- అతిమానము అతివాదము (ఇతరులకు హింసకలుగునట్టి వాక్యములు చెప్పరాదు.) అత్యాగము. ఎట్టివారినైనను పరమాత్మదించివేయును. అతికోపము అతిభోజనము అమితస్త్రీసంభోగము అనునట్టి ఆరుదోషములు ఆయువును కోయునట్టి కత్తివంటివి. ధృ- విదురా చాల భయముగ నున్నదే. నేనేమి చేయుదును. నామాట యెక్కలేదే. వి- మీరు జీవించి ప్రయోజనములేదు. సిగ్గులేక చెప్పుచున్నారు. సంతోషము కలిగినపుడు దుఃఖము కలిగినపుడు దాని స్వరూపమును చూపకపోయినయెడల ఆరాజు ఉండి ప్రయోజనమేమి. పురుషునికి కోపము వచ్చిన సుఖము పోవుననియు సంతోషము కలిగిన సుఖించవచ్చుననియు స్త్రీ భయపడుచుండును. పురుషుడుకాక నపుంసకుడుగ నుండిన రెండిటినిగూర్చి భయపడవలసి యుండదు. ధృ- విదురా యేమి చేయుదును. వి- వీడు పుట్టినపుడే వీనిత్యజింపుమని చెప్పితిని. అపుడు నాతో కలహము చేసితివి. ఆఫలము నిపుడు అనుభవింపుము. ధృ- విదురా అనేక నీతిశాస్త్రములు చెప్పితివి. వేదాంతోపదేశము చేయుము. వి- నేను శూద్రయోనియందు పుట్టినవాడ నగుటచేత నే నటుల చేయరాదు. మరియొకరిని రప్పించెదను. అనిచెప్పి విదురుడు మనసా తలచి బ్రహ్మ మానసపుత్రుడైన సనత్సుజాతుని రప్పించెను. అతడు యిటు లనెను. రాజా వినుము. శరీరమును రథమందు మనసను సారథి యింద్రియములనెడి అశ్వములను స్వాధీనమున నుంచుకొనినయెడల ఆత్మయైన రథి సుఖముగ గమ్యస్థానమును చేరును అనిచెప్పి మరియును అనేక వేదాంతవిషయములు చెప్పి రాత్రియంతయును గడపిరి. మరునాడుదయమున సభకు సంజయుని పిలిచి కృష్ణమూర్తి చెప్పిన విషయమును ముఖ్యముగ చెప్ప

ము. ఎందుకనగా భగవద్గీత 11 అధ్యా 33 శ్లోకమున నిమిత్తమాత్రముగ నుండుమని చెప్పి యుద్ధమును చేయించువాడు కదా. మరియును అతనికి ప్రాణతుల్యుడైన ధనంజయు డేమి చెప్పెను. చెప్పుము. గీతయొక్క కడపటి శ్లోకము వరకె యిచట నే స్వారస్యము. వారు చెప్పినటులే చెప్పుము అని కోరగా సంజయుడు తాను వినివచ్చిన సంగతులం చెప్పి పోయెను. అసభలోనుండిన దుర్యోధనుడు ధృతరాష్ట్రుని జూచి తండ్రీ సంజయుని వాక్యములకై భయపడకుము. నే నొక యాగము చేయ దలచియున్నాను. అందుకు ధర్మపుత్రుని పశువుగ నుండును. శీఘ్రముగ అనుజ్ఞనీయవలయును. నేను కర్ణుడు చేరి దీక్షవహించవలయును అనెను. భీష్మాచార్యులా మాటలు విని సహించక దుర్యోధనా యేమి యోచనలేక ప్రేలుచున్నావు. ధర్మపుత్రుడా నీకు యాగ పశువు. కృష్ణార్జునుల నెవరని తలంచితివి. బదరికాశ్రమమున నుండిన నరనారాయణులు కదా. అర్జునునియొక్క ప్రభావము నెరుగవా. కాలకేయ నివాతకవచములతో నేమి, కిరాతార్జునీయమున నేమి, ఎన్ని కార్యములను చూచియుండలేదు. అనెను. ఆది యంతయును నిశ్చయముగనా మీరు దగ్గరనుండి చూచితిరా. పరమశివుడు చిన్నవాడని వదలెను, అని దుర్యోధనుడనెను. పోనిమ్ము. నిన్న ఉత్తరగోగ్రహణమున నాలోడ సకలులైనవారును దెబ్బలుతిని వచ్చినవారే కద. అపుడు యీ అయోగ్యుడు కర్ణుడు [illegible] పోయెను. ఘోషయాత్రలో అర్జున భీమాదులచేత విడిపించబడినపుడు యీ అయోగ్యుడు కర్ణుడు యెచటికి పోయెను అని భీష్మాచార్యులు అధిక్షేపించి పలుకగా కర్ణుడు కోపముగలవాడై దుర్యోధనా నీకు తాతయగుటచేత యింతమాటలాడినను ఓర్చుకొనెదవు. నాకేమి కావలయును. ఈముసలివాడు చచ్చునంతవరకును నేను శస్త్రమును తాకను అని ప్రతిజ్ఞచేసి లేచిపోయెను. దుర్యోధనా మంచి దాయెనని భీష్మాచార్యు డనెను. దుర్యోధనాదు లందరును హోయని కేకలువేసిరి.

---

(53) శ్రీకృష్ణదూత్యము (మొదటిభాగము)

దుర్యోధన దుశ్శాసనులు మాటలాడ వచ్చును. కర్ణుడేల మాటలాడవలయునని పాండవులకు కోపము. పాండవులనిన దుర్యోధనాదులకు కోపము. దుర్యోధనాదులు అల్లరిచేయగా భీష్మద్రోణాదులు నిధానించి యుండిరి. కులనాశమునకు కాలమువచ్చెన దనిరి. దుర్యోధనాదులు పదునొకండు అక్షౌహిణులతోను పాండవులు యేడక్షౌహిణులతోను యుద్ధసన్నద్ధులై రథ గజ తురగ పదాతులతో నుండిరి. భీష్మద్రోణాది మహాత్ములను హింసింపవలసినటు లున్నదే, అశకునము లగుచున్నవే. యుద్ధము చేయకుండుట మేలు అని ధర్మరాజుకు తోచెను. యుద్ధము వలదనిన భీమార్జునులకు కోపము వచ్చును. వనవాసమునకు పోయిన పదుమూడవమాసములో [illegible]

పదుమూడేండ్లు గడువగా పదునాల్గవయేట యుద్ధము చేయుద మంటివి.వలదనిన [illegible] [illegible] వచ్చును. ఏమిచేయుదును. భీష్మద్రోణాదులకు హింస కలుగును అని ధర్మరాజు కన్నీరు ధారాధారగ విడుచుచు యేమియు తోచక కృష్ణుడే గతియని తలచెను. భగవద్గీత 2 అధ్యా 4 శ్లో కృష్ణా పూజార్హులైన భీష్మద్రోణులనెటుల బాణములచేత హింసింపుదునని అర్జును డనెను. అటులే ధర్మరాజనెను. కృష్ణా యేమి సేయుదును. ఇటుల ధర్మసంకటము వచ్చినది. యుద్ధము వలదనిన అర్థము పోవును. యుద్ధము చేసిన ధర్మము పోవును. నాకు ధర్మము కావలయును. తమ్ములకు అర్థము కావలయును. దుర్యోధనుడు వస్త్రాపహారములో యేమిమాటలాడెను. చేసెను. వారిచేత కాదా. సహించియుంటిరి. మరల ద్యూతమని పదుమూడేండ్లు అయెను. ఇపుడు సమాధానముగ మాటలాడిన నెపుడు సుఖపడుదు మందురు. ధర్మమునకు అర్థమునకు హానికలుగకుండు నటుల యేర్పాటుచేయుము అని ధర్మరాజు కృష్ణుని చూచి యేడ్చుచు చెప్పెను.కృష్ణా అచ్చటచట అపహాసనము లగుచున్నవనెను.బావా అర్జునుని నేను పరిపరచెదను. నీ నిజాభిప్రాయమేమి అని కృష్ణు డనెను. కృష్ణా మన మిపుడు యేడక్షౌహిణులసేనలను చేర్చి యున్నామే వారందరును బంధువులు. దుర్యోధనుడు చేర్చెనే వారెవరని విచారింప బంధువులని తెలియుచున్నది బంధువుల నేల చేర్చుదుము. సుఖముగ నుండుటకుకదా. ఇపుడేల చేర్చితిమనిన చంపుటకు. బుద్ధిపూర్వకముగ నిటుల ఇందరిని చంపి రాజ్యము లభించిన నేమిలాభము.(భగవద్గీత 1 అధ్యా 32 శ్లో లోకములో యెందుకై ప్రజలుధనము సంపాదింతురు. తాముమాత్రము సుఖపడుటకా. అటులైన స్వల్పము చాలదా. తమతో చేరినవారినందరిని సుఖపెట్టుటకు సంపాదింతురు. కృష్ణా యుద్ధముచేసి రాజ్యము సంపాదించుటెందుకు. ఎవరికై సంపాదింతుమో వారందరును వచ్చి నిలుచుచున్నారని అర్జును డనెను. అటులే ధర్మరాజు చెప్పెను.) కృష్ణా అచట యెందరు ఇచట యెందరు బంధువులున్నారు. ఇందరినిచంపి రాజ్యము సంపాదించవలయునుకదా అని ధర్మరాజనెను. (ఒకజ్యోతిష్కుడు ఒక గృహస్థునిచూచి నీవు కోరినది లభించు ననగా గృహస్థుడు సంతోషించెను. ఒక దుర్గయున్నది. దానికి నీసంసారమును బిడ్డను బలియీయవలెనని జ్యోతిష్కుడు చెప్పెను. తోడనే ఆగృహస్థుడు వాని కొట్టిపంపెను. అటులె) భీష్మద్రోణులను చంపి మేము యేసుఖమును సుఖముగనుందుమా యని ధర్మరాజనెను.కృ- యుద్ధముచేయకపోయిన రాజ్యము లేక పోవునుకదా.ధ- పదుమూడు సంవత్సరము లేమిచేసితిమి, ఆచొప్పు నదులు గాలి యేమా యెను.అవిరాటరాజు యొక్కడ పోయెను. మరల పోయిన వచ్చిందుకా. ఇపుడు స్వరూపమును మరపసనిలేదు. కృష్ణా [illegible] తెలిపిన కాలుక యెంతపోవుచున్నది. మనుష్యులకు కన్నులలో [illegible] [illegible] కాంతలో తడి లేకుండరాదు. సామాన్యకాలపుసంగతి యిది. ఇదివరలో [illegible] ఇపుడు [illegible] తడి కన్నులలో [illegible] పోయెను. [illegible]

తోను చేరినవారు వశించి కులము పోవునని తలపగా దుఃఖముచేత నాలుకలో జలము
రెండు కన్నులనుండి ధారధారగ వచ్చుచున్నది. (ఏ రీతుల మాటలాడుచుండగా
కృష్ణుడును అన్నయును చేరి యుద్ధమును లేకుండచేయుదురేమోయని భీమార్జునులు
చేతులను నలుపుకొనుచుండిరి. మర్యాదకై ఊరకుండిరి.) కృ- యుద్ధము చేయకున్న
మీగక కాలమును రెండు గడుపదలచితిరి. ధ- ఆచెట్లును నాని క్రిందరాలిన పండ్లును
రెండటికి పోయెను. విరాటుడు సాధారణమైన రాజుగ నుండెను. ఇపుడు సంబంధి
యాయెను. కృష్ణా అంతఃక్షమ (శాంతి) మిక్కిలి యున్నది. ఆనందమైన అక్షమను
విడిచి యిందరిని చంపుటచేత కలుగు బహిఃక్షమను (భూమిని) కోరుచున్నానే
నాజన్మమేల కాల్పనా. కృ- బావా యేమిచేయవలయు ననుచున్నావు. ధ- కృష్ణా
యీసమయమున యేమిచేయవలయునో దాని చేయుము. నీవు సర్వోపాయశాలివి.
హే గరుడధ్వజా నినువినా గతిలేదు. కార్చిచ్చు వచ్చుచుండగా తప్పించుకొనుటకు
శక్తిలేక దానిలోపడి చచ్చుటకు సిద్ధముగనుండు జింకపిల్లను నెవరు కాపాడవల
యును. మేఘము వచ్చి కాపాడవలయును. అటులే బంధుహింసతాపముచేత అల్లాడు
చుండు నన్ను మేఘశ్యామలుడవైన నీవు కాపాడవలయును. (అని ధర్మరాజు
యేడ్చెను. వాస్తవముగ మంచివాడగుటచేత అటుల దుఃఖించెను.) కృష్ణా నీకంటెను
తెలివిగలవారున్నారు. పరమదయాకరా సుగుణాకరా సాక్షాత్ పరమాత్మవు కావా మాకు
కావలసినదాని చేయువాడవుకదా. కృ- బావా యేడ్చుచున్నావేమి. ఊరక యేడ్చి
యేమి ప్రయోజనము. ఏమిచేయవలయును. ధ- దుర్యోధనాదులు నశించిననేమి. మన
వంశము పోవును. మనవంశము చెడిపోరాదు. కృ- బావా నీవు చెప్పినది బాగుగ
నున్నది. నీగొప్పతనమునకును శాంతమునకును తగియున్నది. నీవంటి మహాత్ములకు యిది
యుక్తము మిగుల యుక్తము. సంధిమాత్రము కాదు. ధ- కృష్ణా నీవు పోయినను
కాదా. కృ- బావా యిక నేను పోయి చెప్పవలయునా. అచట మనకు కావలసిన
వారు లేరా. ధ- ఎవరు. కృ- పితృ(?)ండ్రికిని నాతండ్రికిని నీకును నాకును చెప్పువారు
న్నారు. భీష్మాచార్యులు మిగుల హితముగ చెప్పియుండరా. పదునూడు సంవత్సరము
లుగ అపుడపుడు చెప్పరేమో యుందురు. వారు చెప్పియును వాడు సరియైన మార్గము
నకు రాలేదు. నేను చెప్పిన వచ్చునా. ఏమియో నాకు సంశయముగ నున్నది. నీమాటను
తప్పను. పోయెదను. సంధిమాటలాడెదను. సంధిమాత్రము కాజాలదు. (భగవద్గీత ౪
అధ్యా ౮ శ్లోకములుల స్వామి దుష్టులను శిక్షించి శిష్టులను రక్షించుటకుకదా అవతరిం
చెను. ఆయన సంధి చేయునా. మరిఏలకై నను పోయిన సంధి యగును. స్వామిఅటుల
చెప్పక తగదు భాగవతోత్తములు వారుచెప్పగా కాదని నేనుచెప్పిన అగునా పోయెద
ననెను.) జితేంద్రియులు మహాతపస్వులు కామక్రోధములు విడిచినవారు అగు ఋషు
ర్షులు మేము తపముగావించుచున్నాము, ఈధర్మపుత్రునియొక్క శాంతమును చూడగ

పన్నదే యుందురు. బావా అట్టివాడవు నీవు చెప్పుచున్నావు. వారు ఒప్పరు. ధ-
కృష్ణా ప్రయోజనము లేకుండ్రిఃరొమల పోవలదు. కృ- బావా పోవలసినదేను,
(స్వామికి పోవలయుననిలేకద అభిప్రాయము. పాండవులు భగవంతుని పంపిరి.
భగవంతుడు దూతభావము వహించి పోయిరి. ఇంతా క్రియను వినరేమి. వీని చంప
వలయును అని బ్రహ్మాదులకు తోచవలయును. అట్టియనుగాగను వానిమీద వేయవల
యును అని స్వామి తలంపు.) ధ- కృష్ణా ఫలించదనుకొన్నావే యిక పోకేల. కృ-
అటుల కాదు. ప్రయత్నించవలయును. మనము మనఃపూర్వకముగ ప్రయత్నించిన ఫలిం
చినను ఫలించకున్నను మనయందు దోషముండదు. అందరికిని నావలన నైనంత చెప్పె
దను. అని స్వామిచెప్పగా ధర్మరాజు తమ్ముల నడిగెను. వారు సరి సరి యనిరి. కృష్ణా
సంధియని యేర్పరచుకొని వచ్చెదవాయని భీము డడుగగా లేదని తెలుపుటకై స్వామి
నవ్వుచు చూచెను. మరియు ధర్మరాజునుచూచి బావా తక్కువైనపనియని యోచిం
చుచున్నానని అనుకొంటివా. ఇంతకంటెను హీనమైనకార్యమును చేయుటకు సిద్ధు
డనై యున్నాను. సంధిమాత్రము కాదు. అనిచెప్పి దారుకుని పిలిచెను. స్వామి సంధికి
పోట్లాడినటుల మాటలాడుదును వలదని చెప్పినటుల మనసును త్రిప్పెను. అట్టివాడు
స్వామి. పాండవులుసాక్షాత్ కృష్ణుని పంపిరి. పాపి ఒప్పలేదని యుండవలయునని
స్వామి పోయెను. భగవంతునికి యిదియంతయును లీల. తన్నాశ్రయించినవారిని రక్షిం
చులీల. స్వామిని ఒకనిగ పంపుదురా. ధర్మనందన భీమార్జున నకులసహదేవులును
యేడక్షౌహిణులును సకల రాజులును సకల వాద్యఘోషములును చతురంగబలములును
కొంతదూరము పోయిరి. స్వామి రథములో గూర్చుండి మరియు దిగెను. వీరి యభి
ప్రాయము తెలిసెను. ద్రౌపదియొక్క అభిప్రాయమేమి. ఒకవేళ సంధిచేసికొని
వచ్చిన కృష్ణా సంధియా వారు నాకైకదా అనుకొనిరి అనును. యుద్ధమనిన పెద్ద
లతో యుద్ధమా అనునేమో అని కృష్ణుడు పోయి ద్రౌపదితో కొన్నిమాటలుచెప్పి
అడిగెను. ద్రౌ- కృష్ణా నాభర్త అర్జును డేమనెను. కృ- ఉచితమేదో దాని చేయు
మనెను. ద్రౌ- అట్లుచెప్పెనా. వానిచేతి గాండీవమును తెమ్ము. నిప్పులో వేయుదము.
కృష్ణా నీవుచెప్పిన అటు లగునా. ఒకడుకాక యేవురిని పెండ్లాడితిని. భీమసేను డేమనె
ను. కృ- అతడును అటులే అనెను. ద్రౌ- దక్షిణగోగ్రహణములో భీముడు సింహనా
దము చేయగా భిక్ష్యబృందములు అటుల ధ్వనించుచున్నదనిరి. భీముని సింహధ్వనిచేత
శత్రువులమనసే కాక దిక్కులు వడకెను. అతడు అటుల భుజించెను. సమాధానమా.
వాని భుజములమెందుకు. బాహువులలో నిప్పు వేయుదము. కృ- ఏలనమ్మ అట్లాడుచున్నా
వు. ద్రౌ- వారి పనికి అక్కర మాకులకు నిమిషము బ్రతుకవచ్చునా. పెద్దవారేమనిరి.
కృ- వారును అటులే చెప్పిరి. వారు శాంతి నిలేమ చెదవు. పాం- నీకు నాయెడ
కృప అనుగ్రహము ఉండునేని నిజమైనచో సంధి కూడదు. మాకో పొగ్గిలో వారిని భస్మము

చేయవలయును. కృపయుంచిన పోయినతోడనే యుద్ధమును యేర్పాటు చేసికొని రమ్ము. కృ- అంతకోపమేల. పాం- (కొప్పు ముడవనిచేతితో గప్పి స్వామికి చూపి) వారు సంధికి ఒప్పుకొండ్రేని సరి. ఒప్పిన ఆసంధిలో యీతలను తలంపుము. ఇది దుశ్శాసనుడు యీడ్చినతల. అంతకుముందు నీవు కూడనుండి జరిపిన రాజసూయ యాగములో మహాత్ములచేత మంత్రజలముచేత తడుపబడిన తల. అపుడు దీని తలచుకొమ్ము (అని యేడ్చెను.) కృ- అమ్మా సంధికాదని బాగతో చెప్పితిని. ఒకసారికి రెండుసారులు చెప్పినారని యుండవలయుననుట రాజనీతి. వారిని చంపవలయుననియే. కృష్ణుడు చెప్పియు కాలేదని యుండవలయును. పాం- కృష్ణా ఒప్పుదునే మా. కృ- అమ్మా నీవు తలవిప్పి యేడ్చుచున్నావుకదా, శీఘ్రకాలములో నూర్గురు కౌరవుల భార్యలు నిలిచి యేడ్చునటుల చేసెదను. పాం- కృష్ణా నీవు దీనబంధు. కరుణా నిధి. దయచేత చెప్పుచున్నావేమొ. కృ- సత్యము చెప్పుచున్నాను. క్రొంగొగికన్నులు తుడుచుకొనుము. మిక్కిలి జలము వచ్చుచున్నది. దుర్యోధనాదులను చంపెదను. వారిభార్యలను యేడ్చునటుల చేసెదను, దుర్యోధనుడు ఉండుస్థితిలో నీభర్తలు ఉండు నటుల చేసెదను. పాం- కృష్ణా నీవుమాత్రము పోయెదవా. కూడ భీమార్జునులు వత్తురా. కృ- వారేల. పాం- అయోగ్యులు, నిన్నేమైన చేసిన నెటుల దుర్యోధనకు పంపిన సరి. లేకున్న భీమాదులు చూచుకొందురు. కృ- నాయొద్దనే చేయుచూపిన క్షేమమగును. నేనే చూచుకొనెదను, (భగవద్గీత 11 అధ్యా 32 శ్లోకమటుల) నేను సర్వసంహారమూర్తినికదా. పాంచాలి భయపడకుము, దూతయని విడిచినసరి, లేకున్న హాతము గావించెదను. పాం- కృష్ణా నీవు చెప్పినదాని నేను చెప్పినదాని నాళిగను వారుచేసిన దానిని జ్ఞాపక ముంచుకొనుము. కృ- పాంచాలీ యుద్ధమని యేర్పాటుచేసికొని వచ్చెదను. ధర్మరాజునకై భీమార్జునులు చేయరేమొ. పాం- నేనేమి పరదేశియా. మాతండ్రి యున్నాడే ఆయన యొక [illegible]కదా, ఆయనను కొడుకులతోడవచ్చి చేయుమనెదను, కృ- అమ్మా ఆయన వృద్ధుడే. పాం- ఆయన వృద్ధపులి, భర్తలు చేయకలను, తండ్రి [illegible], సోదరులు ఎలను, నాయేవురు పుత్రులుండలేదా, వారు వింద్రురా. తండ్రి మాట విందురా, తల్లిమాట వింద్రురా. నాబిడ్డలకు కొంచెము సామర్థ్యము తక్కినను అభిమన్యుని చేయుమనెదను. అర్జునుని మించినవాడు. (పాంచాలి యిటులనగ నే యిదికదా వీరపత్ని యనుకొని) కృ- అమ్మా ముగించుకొని వచ్చెదను అని పోయెను. స్వామి రాబోవుచున్నాడని హస్తినాపురములో అలంకరించి యుండిరి. అరటిచెట్లు తోరణములు ధ్వజములు కట్టియుండిరి. అప్పుటచట [illegible] నిలిచి నిరీక్షించిరి. రెప్పవాల్పక స్వామిని చూచుచుండిరి. హస్తినాపురజనులు స్వామిని అనేకసారులు చూచినవారైనను మరల చూడవచ్చిరి. అదిఏమల అటుల [illegible]

అటుల అణపోయిన పోదురు. స్వామిని సేవించిన వృద్ధులు అగజరాజు మొసలిచేత ఆక్రమింపబడి తండ్రీ రారా యని పిలువగా వచ్చి రక్షించె నే అతడనిరి. యావనులు ఆదేమి హస్తములు పాదములు నేత్రములు అని వర్ణించిరి. లక్ష్మికి చాంచల్యగుణ మున్నది. ఒకచోట నుండదు. అట్టి లక్ష్మి స్వామియొక్క ముఖమును చూచుటకై సదా వక్షస్థలమున నున్నదనిరి. బాలురు యేమియాభరణములు మెచ్చుకొనిరి. భీష్మద్రోణాదులు కృష్ణా యిది మాయిల్లు రమ్మని అనిరి. స్వామి సరియనుచు పోయెను. విదురుని గుడిసె వచ్చెను. కృష్ణా ఇది నీయిల్లని విదురుడనెను. అట్లా యీయూరిలో నాకొక గృహమున్నదా అని స్వామి లోపల పోయెను. సరి రేపటికి వచ్చెదను. వారు వారు వారివారి యిండ్లకు పొండని స్వామి పంపెను. సూర్యాస్తమయ మాయెను. స్వామి సంధ్యావందన మాచరించెను. భగవద్గీత 3 అధ్యా 21 శ్లోకమాటల పెద్దలు అనుష్ఠించి చూపుట అవశ్యక మగుటచేత స్వామి అటుల చేసెను. అచట కుంతియుండెను. స్వామి అత్తతో మాటలాడ నారంభించెను. పాండవులు పుట్టినదిమొదలు ఉత్తరా కల్యాణముజరిగి యిపుడు వచ్చినంతవరకు యిరువురును మాటలాడిరి. కృష్ణా నీసహాయము లేకుండిన యీపాండవులొక మనుష్యులై ఉందురా. నీవే వరున్నారు. కరుణా సముద్రా ఆపద్బంధూ యని కుంతి స్తోత్రముచేసెను. రాత్రి ముగిసెను. స్వామి లేచి సంధ్యాదులు చేసెను. సంధికి అనుపయుక్తమైనపనికి అలంకరించుకొని విదురుని చేయి పట్టుకొని బయలుదేరిరి. ప్రజలు మిక్కిలిగుంపులు కూడియుండిరి స్వామి పాదుకలు వేసికొని నడిచెను. ఇది దుర్యోధనుని భూమి. దీనిమీద కాలుంచరాదని పాదుకలు వేసికొనెను. భీష్మద్రోణాదులు ఆశీర్వాదములు చేసిరి. రావలయును రావలయును అనేకరాజులు భగవంతుడు తమ్ము ఒకపర్యాయము కడగంటితో చూడవలయునని అంజలిచేయుచు నిలిచియుండిరి. స్వామి నవ్వుచు పోయెను. స్తుతిపాఠకులు స్తోత్రము చేయుచు కంసాదులను సంహరించిన సంగతులను చెప్పుచు పోయిరి స్వామి పోవు మార్గమున పుష్పములను గుంపలుగుంపలుగ చల్లిరి భృంగములు ఝంకారము చేసెను. వాద్యఘోషమును చేసెను. గొప్పవారు బంగారు ఛత్రములతో గుంపులు తిరుగుచుండగా అది మెరుపువలె నుండెను. సకలరాజులను భీష్మద్రోణాదులను ధృతరాష్ట్రునిని అందరును వచ్చి రండిరండియని పిలుచుకొని పోయిరి. దుర్యోధన దుశ్శాసన కర్ణ శకునులు నలువురుమాత్రము ఆసనమునుండి లేవలేదు. భగవంతుడు విదురుని చేయిపట్టుకొని తనవెంట కూర్చియుండువారిని కటాక్షించెను. దుష్టులగు ఆనలుగురికే వైరము. తక్కినవారందరును స్తుతించిరి. స్వామి నవ్వుచు పోయిరి. సేవకులు పరుగెత్తుకొనిపోయి నవరత్న ఖచిత దివ్యాసనము తెచ్చివేసిరి. తోడనే పురోహితులు అర్ఘ్యపాద్యాద్యుపచారములచే పురుషోత్తముని ఉపచరించిరి. అమృతమును భుజించువారు చాలునని తృప్తిచెందరు ఆ సభలోనివారును స్వామిని తనివితీర చూచుచుండిరి. భగవంతుడు విదురునితో ...

మొదలైన అనేక మహర్షులువచ్చి దర్శించి కృష్ణా క్షేమమును, వస్తుమా యనిరి. చాలుగు మాటలేకద ఏలయని స్వామి అనెను. ఎన్ని వేదశాస్త్రార్థములను ఉపన్యసింపవు. ఇది మంచిసమయము. నీవు దివ్యసింహాసనములో కూర్చుండి ఉపన్యసింపగా వినవలయును అని పరశురాముడు కణ్వుడు వేదవ్యాసుడు మొదలైనవా గనిరి. స్వామికేమి భయమా రండి యనెను. వారు వచ్చిరి. అందరును కూర్చుండిరి. దుర్యోధన దుశ్శాసన కర్ణ శకు నులు ఒకప్రక్క కూర్చుండి సంధికి వచ్చెనా భీష్మద్రోణాదులు చెప్పగా వినలేదు. వీడు చెప్పిన విందుమా. ఏమి మాటలాడబోవుచున్నాడో చూడుము కడపట దెబ్బతినిని పోవును అనుకొనుచుండిరి. ఆవిదురుని భాగ్యమే భాగ్యము. భగవంతుడు గొప్ప ఆసనము లోగూర్చుండి కాలును చాచియుండగా యీభాగ్యము రేపు లభించుపోవాని ఆపాద మును విదురుడు పట్టుకొని ఒత్తుచుండెను. స్వామి తన కరుణారసమును విదురునియెడ చూపుచు సభ్యులారా ఒకపర్యాయము గమనింపు డనెను. ఇట్లుచెప్పగనే అందరును భగవంతునినే చూచుచు వినుచుండిరి. స్వామి ధృతరాష్ట్రమహారాజా యనెను. పద్మ నాభుడు పాండవబంధు లక్ష్మీపతి అటులచెప్పగా సకలఋషులు మొదలైనవారు వినుచుండిరి. స్వామి గంభీరముగ యిటుల చెప్పిరి.

---

(54) శ్రీకృష్ణదూత్యము (రెండవ భాగము.)

కృష్ణమూర్తి నీలమేఘశ్యామలుడుగను కోమలగాత్రుడుగను నుండెను. నిండు సభామధ్యమున ఇంద్రనీలమాణిక్య పర్వతమువలె ప్రకాశించుచు ధృతరాష్ట్రుని యెదుట కూర్చుండియుండెను. పాదసేవచేయుచుండిన విదురుని విదురా నీకేమి భాగ్యమురా యని కడగంట చూచుచు నవ్వుచు, సభ్యులారా ధృతరాష్ట్రమహారాజా ఒకమాట యనెను. పర్యవసానములో యెటుల ముగియునోయని జనులు చూచుచుండిరి. వినుడనెనే విషయము సామాన్యమైనదిగ నుండునా యేమి వచ్చునోయని బాల్యభక్తుం డెందలగు మహర్షులు కూర్చుండి మౌనముగ వినుచుండిరి. స్వామి సభ్యులారా చూచు చుండిరి. చుచుండ్రోదయమైనటు లుండెను. కొంచెము నవ్వగా వెన్నెలవలె నుండె ను. మాటలాడ నారంభించగా అమృతము చల్లినటు లుండెను. మహారాజా నే నెందు కిచటికి వచ్చితినో తెలియునా. మర్యాదచేత కృష్ణా యిచటికి వచ్చితివని అడుగవు. నేనే చెప్పెదను అనెను. స్వామికి భయమా వానిపేరు చెప్పువారికి యమునివలన భయములేదే. కావున ధృతరాష్ట్రమహారాజా నీకొడుకులు వినరు [illegible] సమీపములో నాశమైపోవును అనెను. కథను [illegible] ధృతరాష్ట్రుడు [illegible] కొట్టెను. కర్ణుడు దుర్యోధనుడు [illegible] యనిరి. [illegible] యునన్ని దుశ్శాసను డనెను. సంధికూడదు. [illegible]

కూడదని సంధిచేయుదమని తగుమాటలు చెప్పుదమని వచ్చితిని. కొన్ని మాటలు చెప్పెదను అనెను. అందరును స్వామిని తప్పవాల్చక చూచుచుండిరి. దుర్యోధన దుశ్శాసనులు క్రూరదృష్టితో చూచుచుండిరి. భీష్మద్రోణాదులు భాగ్యము అనుగ్రహమని చూచుచుండిరి. అందరును వినుచుండిరి. ధృతరాష్ట్ర మహారాజా వారును వీరును యుద్ధమునకు సిద్ధమైయున్నారు. సంధి యగునని తోచలేదు. మీ కులమునకు పెద్దవారు. దుర్యోధనునికి తండ్రిగను పాండవులకు పెద్దతండ్రిగను ఉండుటచేత యిరువురిని పిలిచి సంధిచేయవచ్చును. లేకున్న వంశము నాశమగును. అటుల యిరువురని చేర్చి చూడవలయునని నాకు ఆశయున్నది. దుర్యోధన పాండవులను వేర్వేరుగ చూడరాదా యనిన అటుల చూచుచున్నాను కద. కర్ణుడు లోకవీరుడు. అర్జునుడు పరమశూరుడు. వీరు ఒకటిగ నుండిన ఎన్నిమహాకార్యములో జరుగును. గంగయు యమునయు నున్నవి. ఒక్కొకటికిని మాహాత్మ్యమున్నది. ఈ రెండు నదులను చేరునట్టి స్థలము మరియొకటి యున్నది. అది ప్రయాగ. గంగ యమున సంగమమున స్నానముచేయవలయును. ఆ పుణ్యమే వేరు. ఆ ప్రభావమే వేరు. కర్ణుని అర్జునుని చేర్చినయెడల గంగ యమునలను చేర్చినటు లగును. మీకు మిగుల కీర్తికలుగును అని స్వామి అనెను. అనగా యిపుడు నీకు అపకీర్తి వచ్చియున్నదని యర్థము. తమ్ముని పుత్రులనియు భగవంతునికి ప్రియులనియు తలచియుండినచో అపుడే సరిపోయియుండును. పుత్రునియందలి ప్రీతిచేత సమ్మతించినందున యిటులాయెను. కులము చెడినది నీవలననే. ఆ యపవాదమును నీకేను సంధిచేయుము. ఈ విషయమునుగూర్చి వీనికేమని తలంతురు. మీరు కలహించినను సంతోషము. సంధియైనను సంతోషము. అన్యోన్య చెప్పదురు. అపవాదము వచ్చునని చెప్పవచ్చితిని. నేను చెప్పలేదు. పాండవమాటగా వచ్చితిని. సంధికోరినయెడల పాండవులే రారాదాయనియు భయపడి రాలేదనియు తలంతురు. అటుల తలపరాదు. మీకు నమస్కారములు చేసి చెప్పుమనిరి. ధృతరాష్ట్రమహారాజా పాండవులు ఉన్నస్థితిలో మున్నారు. అధిక ప్రసంగులని తలపవలదు. నేను చెప్పుచున్నాననుకొనకుము. పాండవులు చెప్పుమనిరి. వేయునమస్కారములుచేసి ఆతురతతో చెప్పుమనిరి. ధృతరాష్ట్ర మహారాజా యొక్క చరణారవిందములమీద భక్తితో వేయునమస్కారములుచేసి నామముగ విజ్ఞాపనము చేసికొను మనిరి. అని స్వామి అనెను. కృష్ణా పాండవులు [illegible] విజ్ఞాపనము చేయుమనిరని ధృతరాష్ట్రుడడిగెను.

పెద్దతండ్రీ మేము వనములో పుట్టితిమి. పరదేశులము. తండ్రి పోయెను. మమ్ము [illegible] మీయొద్ద చేర్చిరి. మీరు తమ్ముని బిడ్డలని తొడపై నుంచుకొని కాపాడితిరి. [illegible] పెద్దతండ్రిగారి [illegible] యిందివరకును తమయాజ్ఞను శిరసావహించి నడచుచున్నాము. [illegible] పన్నెండువత్సరములు [illegible] దమాడి పదుమూడేండ్లు వనమునకు పోతిమి. మధ్య [illegible] పదుమూడేండ్ల ప్రతిజ్ఞను చెల్లించి వచ్చితిమి.

రాజ్యములో మాభాగము సంతయును అడుగలేదు. అర్ధభాగము నీయుడనుచున్నాము. అర్ధభాగము నిచ్చి దీని నుంచుకొనియుండు డనిన ఉండెదము. అటులగాక వనములో నుండుడనిన ఉండెదము అని పాండవులు చెప్పిరని స్వామి చెప్పెను. పాండవులు చెప్పిరో లేదో భగవంతుడు నావగుకగగునటులగ చెప్పెను. దుర్యోధన దుశ్శాసన కర్ణ శకునులు ఊ ఊ యనుచుండిరి. ధృతరాష్ట్రుని కన్నులలో నీరు వచ్చెను. అయ్యో పాండవులయోగ్యత యెవరికైనను కలదా. భగవంతునికి ప్రీతిపాత్రులు. అట్టివారలు యెటుల ప్రార్థించుచున్నారు. అంతయు అడుగలేదు. మాభాగము నిచ్చెదరా: లేకున్న పోరెద మనుచున్నారు. తమ్మునిబిడ్డలు ఎంతమంచివారు. వారెంతకష్టపడిరి. మనవారు యిటులచేసిరే అని చింతించి కానిమ్ము అర్ధరాజ్యము నిచ్చెద మనుటకులేక కృష్ణా రమ్ము. వలదని దుర్యోధనుని కెంత చెప్పియుండను. నీకే యింతచింతయుండ నాకెంతచింత భయము ఉండదు. యుద్ధమైనయెడల నాపుత్రులే నశించిపోదురు నాకే పుత్రశోకము. చెప్పిచెప్పి విసిగితినని చెనెను. దుఃఖముచేత ధృతరాష్ట్రునికి నిట్టూర్పు వచ్చుచుండెను. కృష్ణా యీయన్యాయమార్గమును విడువుమురా యనియు యీయయోగ్య కార్యములో ప్రవేశింపకురాయనియు పలుమరు చెప్పిచెప్పి విసిగితిని. కృష్ణా కొంచెము సమాధానమునకు రమ్ము. నాకు అపవాదము. దీని నెవరితో చెప్పుదును. కృష్ణా నాదిజాభి ప్రాయమును చెప్పుదునా. గ్రుడ్డివారు కన్నులులేవని చింతింపరా. నాకన్నులు తల్లి దోషముచేత పోయెను. నాకాసంగతి తెలిసెను. ఆమె అసమయములో కన్నులుమూసి యుండుటచే నేనిటుల అంధుడనైతిని. ద్రోహి యటులచేసెనని తిట్టుకొనుచుంటిని. దుర్యోధనుడు పుట్టి పెరుగను పెరుగను వీనికోపములు చూచి చూచి నాతల్లి మిగుల పుత్రవాత్సల్యము గలది. కావుననే అటుల కన్నులు మూసెను. లేకుండిన యీపాపి యొక్క ముఖము చూడవలసి వచ్చునుకదాయని తల్లియందు ప్రీతిగలవాడనైతిని. ఈ సంగతులను యీపాడు చెవులతో వినుచున్నాను. ఈపాపిని చూడలేను. తల్లి ఉప కారము చేసెనని తలంచితిని. కృష్ణా సంగతి చెప్పితిని. వాడు వినలేదు. వానిమీద అప వాదమేల. శ్వేష్ఠుడు కూరుడు వానిముఖముచూచుటకు లేదనిచింతించలేదు. స్వామి అయోగ్యునిముఖము చూడకుండ చేసెనని సంతోషించుచున్నాను అని ధృతరాష్ట్రుడు చెప్పెను. ధృతరాష్ట్రమహారాజా అదేల అటుల చేయుచున్నాడని కృష్ణు డడుగగా కృష్ణా బుద్ధిశాలిరయ్యే. పరాక్రమమున్నది. అన్నియు నున్నవి. రెండుమాత్రము లేవు.తనకు తెలియదు. పెద్దలు చెప్పినను వినడు. (రావణుడు వచ్చి సీతను జూచి రాముని దూషించి వాని కట్టుకొని అల్లాడుచున్నావేమి అనెను. అందుకామె రావణా యీ యూరిలో పెద్దలు లేరా యనెను.లేకుందురాయని రావణు డనగా అటులైన పెద్దలు చెప్పిన వినరాదని తలంచి యున్నావాయని సీత యనెను.) అటుల వీడు వినడు అని ధృతరాష్ట్రు డనెను. నీవు చెప్పకున్న భీష్మద్రోణులు చెప్పుదురా, రాజులు చెప్ప

దురా, నేను చెప్పుమను, నీవెవరవు, మీరును చెప్పననుచున్నారు, నేనేమి చేయుదు నని కృష్ణుడనెను. కృష్ణా సరి. ఎవరును చెప్పరు. నీవును యోచించుచున్నావు. అయోగ్యుడు అమర్యాదగ మాటలాడును. నిజము కర్ణదుశ్శాసనులు చెప్పవచ్చును. వారివలననే యింతవచ్చెను. నీకు మనసును త్రిప్పశక్తి శక్తియున్నదికావున ఒకఉపాయ యము చెప్పిమాకుము. యుద్ధమునిన వీరికేనాశము అని ధృతరాష్ట్రు డనగా స్వామి ఆసనమును త్రిప్పి దుర్యోధనా యనెను. పరమాత్మ పరబ్రహ్మము మాటలాడుచుండగా దుశ్శాసనుడు చేతులు కట్టుకొని దుర్యోధనుని ప్రక్కలో నుండెను. వాడు కర్ణా అచ్చట చెప్పిచూచి అయెను. ఫలించలేదు అని చేతులు తట్టెను. అన్నా యోచింపుము. త్వరగపడి సంధికి ఒప్పకుము అని దుర్యోధనునితో చెప్పెను. సంధికి ఒప్పకుము. నీవేమిరా నోరు మూసికొని పోయెదవా చెరసాలలో వేయుదునా యని అనుమని శకుని దుర్యోధనుని చెవిలో చెప్పెను. కంసారినిగూర్చి యిట్లుల చెప్పెను.

కృ- దుర్యోధనా. ఏమి. పాండవులకు వారిభాగమును పంచియిమ్మని నీతండ్రి చెప్పెనా. దు- ఏల అడుగుచున్నావు కృ- చెప్పుము. అడుగుచున్నాను. దు- చెప్పెను. కృ- ఏల నీవట్లు చేయలేదు. దు- వానిమాట విననేల. కృ- పితృవాక్యపరిపాలనము చేయవలెరా. దు- చేతకానివాడు కదా తండ్రిమాట వినవలయును. భీష్మద్రోణులమాటను విననివాడను గ్రుడ్డివానిమాట విందునా. ఎలదురా. అర్ధరాజ్యము నీయుమురాయని పదివేల మారులు తండ్రి చెప్పెను. నేను శూరపులిని. మేము నలుగురము స్నేహితులము ఒకటి. మేము నలుగురము ఒకటిగచేరి సూదిమోపునంత తావైనను పాండవులకు యీయమని యోచించితిమి అని దుర్యోధనుడు చెప్పగనే స్వామికి సంతోషము. దుష్టులను సంహరించి శిష్టులను కాపాడి భూభారనాశనము చేయవలయుననియు గీతను ఉపదేశింపవచ్చుననియు స్వామికి యోచన. దుర్యోధనా తండ్రిమాట భీష్మ ద్రోణాదులమాట వినవలదు. నీశౌర్యమునకు తండ్రిమాట విననుట సరియగును. నీవు ఇచట పుట్టియుండరాదు. రాక్షసుల కులములో పుట్టియుండవలయును. కొంచెము తప్పి యిచట పుట్టితివి. పితృభక్తి ధర్మమార్గము న్యాయమార్గము కొంచెమైనను నీకు లేదు. నీవెక్కడయీకులములో పుట్టితివిరా. తండ్రిమాట పెద్దలమాట విననని ఈ యిద్దరు ముగ్గురిమాటలు తప్ప యెవరిమాటలు వినవని యెట్లు సిగ్గులేక చెప్పుచున్నావురా. నీగౌరవమున్నను తగునా. నీవు శ్రీచంద్రవంశములో పుట్టియుండరాదని కృష్ణుడనెను. వానితోచేరినవారికి కోపము. భీష్మద్రోణులు మొదలగువారికి యిట్లుచెప్పవా [illegible] యున్నట్లిని. బాగుగ చెప్పుచున్నాడని సంతోషము. దుర్యోధనా తండ్రిమాట పెద్దవాక్యమ్మని ఉల్లంఘించుటెంత [illegible]. తండ్రిమాట వినననుట లోపము కాదు. చిన్నవాడవు. వినియుండవు. చెప్పెదను. వినుము. నీవంశములో పెద్దవాడు పూరు. ఇంద్రుడు కొంతకాలము దాగియుండగా అతనికి బదులుగ నహుషుడు ఇంద్రుడుగ నుండెను. పూరు

అవహుషుని కొడుకైన యయాతికొడుకు. యయాతి దేవయానిని వృషపర్వుని కూతురిని పవా పెండ్లాడెను. దేవయాని అచటికి పోవలదనగా యయాతి శర్మిష్ఠయొక్క సంసర్గము చేసెను. ఆమెకు ముగ్గురు పుత్రులు పుట్టగా దేవయాని తండ్రియైన శుక్రాచార్యులతో చెప్పెను. శుక్రాచార్యులు శాపనిమ్ము. నీకలెనే అడియును ఓక తెకదా యవక భగవద్గీత 7 అధ్యా 14 శ్లోకమటుల మాయచేత రాజా యౌవన క్రొవ్వుచేత దాని గూడితివి. ముసలితనము గాకయను మనెను. రాజు తోడనే వృద్ధుడాయెను.తండ్రీ నాకు సుఖము తక్కువయనగా మొదలే లేకుండునటుల చేసితిరే. ఇటు లగుట నాకు అసమ్మతమని దేవయాని తండ్రితో అనెను. నానోటవచ్చెను. తప్పదు. అవృద్ధత్వమును నెవరైనను తీసికొనుసెడ పోవునని శుక్రుడనెను.యౌవనమును నెవడైన నిచ్చునా. యయాతి తన నలుగురు కొడుకుల నడుగగా వారు పరిహాసము చేసిరి. ఐదవవాడు పూరు అతని నడుగగా తండ్రీ మేము పుట్టినదెందుకు. మిమ్ము సంతోషపెట్టుటకుకదా. అని తన యౌవనము నిచ్చెను. యయాతి తనవృద్ధాప్యమును పుత్రునికిచ్చి అతనియౌవనమును వేయిసంవత్సరములు అనుభవించి వివేకముకలిగి కామము శత్రువని యౌవనమును రాజ్యమును పుత్రునికిచ్చి తపసుకు పోయెను. పెద్దలు అటుల చేసిరి. వారివంశములో పుట్టి యిటుల మాటలాడుచున్నావురా యని కృష్ణుడనగా ఔను. పూరు తండ్రికై యిచ్చెనే అపుడు నీవు ప్రక్కన నిలిచి చూచితివా యని దుర్యోధను డనెను. ఈ భీష్మాచార్యులకు పుంస్త్వము లేదా.నపుంసకుడా. పెండ్లాడిన సుఖము లనుభవించడా తండ్రికై వివాహమును మానలేదా. రాజ్యమును స్త్రీసుఖమును విడిచి బ్రహ్మచారిగ కూర్చుండియున్నాడే అతనిముందు తండ్రిమాట వినవలయునా అనుచున్నావే.ఈకులములో నెక్కడపుట్టితివిరాయని కృష్ణు డనెను. కృష్ణా యీచచ్చుకథ లిచట చెప్పకుము.సంధికున్నదా లేదా యని తెలిసికొని పొమ్ము. నలుగురమునుచేరి యోచించితిమి అనిదుర్యోధను డనెను. దుర్యోధనా కిరాతార్జునీయమున అర్జునుడు శివునితోపోరి గాండీవమునతో కొట్టగా అది లోపల పోయెను.ఇంద్రకుమారుని గాండీవము పరమశివుని శిరములోనుండి రాకుండినకదా యుద్ధము నిలుచును. వచ్చెనే ఇక నడచును. ఈ అయోగ్యులమాటలు విని త్రుళ్ళుచున్నావు అని కృష్ణు డనెను. మరియొకని మనస్సైన భయపడదా. అందరును అల్లాడుచుండిరి. దుర్యోధన దుశ్శాసన కర్ణ శకునులకు మాత్రము లక్ష్యము లేకుండెను. దుర్యోధనా యోచించితివా యని స్వామి అడుగగా నీవు అడుగవలసినది నేను చెప్పవలసినది లేదు. పొమ్ము. పెద్దలమాట వినువట్టి వాడుకలేదు అనిదుర్యోధను డనెను. ఓరీ యిక నీతో మాటలాడరాదు. నీమీద కొంచెమైనను తప్పులేదు. తప్పు పాండవులదేను. పదుమూడు సంవత్సరములు. కాగా రాజ్యము నీయవని తెలిసియు గంధర్వునిచేతినుండి నిన్ను విడిపించిరే దానిఫలము. వారిదే తప్పు. బంధువులు పెద్దలు తండ్రి చెప్పునట్టి సంధిని వినవచుచున్నావు. వారు [illegible]

కార్యమును మరియొకడుచేసినందుకు సంతోషింపవలసియుండగా విడ్చిపంపిరి. బావా వాని పట్టుకొనిపోవుచుండగా ఊరకుండక పంపితివే యనియు భీమార్జునులారా ఏల విడిపించితిరి రాయనియు వారిని కోపించెదను అని స్వామి అనెను. భగవంతుడు కొంచెమైనను భయములేక ఆదరించి మాటలాడగా వానికి మిగుల కోపమువచ్చెను. రాజగుటచేత ఓరీ నీవెవడవు. ఇది రాజసభ. గొల్లసభ యనుకొంటివా. గోరక్షకులు అనితలచి వచ్చితివేమొ. అర్థము తెలియదు. గో అనగా ఆవు. అని అచటియర్థము. గో అనగా భూమియని యిచటియర్థము. నందనందనా పుట్టినచోటనుండిన అనగా వసుదేవు నింట రాజకుమారుడై యుండిన బాగుగ నుండును. అటులగాక నందుని ఇంట చేరినందున నేయి పెరుగు అధికమై నీబుద్ధిని నశింపజేసెను. ఓరీ యీపాండవులు యిన్నిదినములు యిటుల చెప్పిపంపిరా ఇదియంతయును సమానులకుకదా. విరాటుని సంబంధము చేసితిమని క్రొవ్వుచేత చెప్పిపంపిరి. ఈదరిద్రవిరాటునికై లక్ష్యమా. గొప్పరాజులును అక్షౌహిణులగు సేనాధిపతులు అంజలిచేయుచుండగా చూచుటకు అవకాశము లేకున్నది. మిక్కిలిసన్నని సూదితో గ్రుచ్చినకొంతో అంతభూమియు లేదనిచెప్పుము. వృథా ఆయాసమేల. వచ్చినత్రోవను చూచుకొని ప్రాణముతో పోయి చేరుము. వారికిని మాకును సంధియా అని దుర్యోధనుడనెను. ఇదియే కడపటికాలమని ధృతరాష్ట్రుడు తలచి కృష్ణ కృష్ణ యని లేచి నిలిచి సభ్యులారా యిటుల కృష్ణుని దూషించుచున్నాడే దీని వినవలసివచ్చెనే అని చెవులు మూసికొనెను. దుర్యోధనునికి అపుడైనను భయము స్వామినిచూచి నీవేమో ఉపన్యసింతువని వచ్చితినే అదియే తప్పు. నీవుఉండు సభలో నేనుండరాదు నీకు అంతగౌరవము కలిగింపరాదు అని కర్ణా రమ్మని లేచిపోయెను. ద్రోణాదులు గడగడ వడకిరి. ఏమో కులమునకు వినాశకాలము వచ్చినది, భగవంతుడు యీసభను కాల్చక వారివారి యోగ్యతను యోచించి అనుగ్రహించి కాపాడవలయునే అని తలచిరి. సాక్షాత్ పరమాత్మ. ఈపరమాత్మను చూచుటకు యోగులందరును అల్లాడుచున్నారే, వీనికి కాలము వచ్చినది అని భగవంతుని ప్రార్థించిరి. ఈకులమును దేశమును రాజ్యమును యిందరిని నాశముసేయగలవు, నీయనుగ్రహముచేత కులము వృద్ధియగుచున్నది, దానిని నాశము సేయరాదు, కృష్ణా వానిమాత్రము చూచుకొమ్ము అనిరి. దుర్యోధనుడిటుల అలక్ష్యముచేసి లేచిపోగనే స్వామి లేచి సభ్యులారా వాడు నీవేమి మధ్య యనెను, నేను మధ్య రాను తండ్రిమాట భీష్మద్రోణులమాట వలదనెను. వాడు. పాండవులకు రాజ్యమును తీసి యీయవలయునే యెవరు యిత్తురు, మహాభీమునిగద రాబోవుచున్నది, అది తీసియిచ్చిపోవును. నేనేల, ధృతరాష్ట్రుడేల, భీష్మద్రోణులేల. గదయే వారిరాజ్యమును వారికి యిచ్చును అనెను. సభ్యులు భయపడిరి. దుర్యోధన దుశ్శాసన కర్ణ శకునులు లేచిపోయిరి, వాడిటు అనుచున్నాడే, వచ్చినపుడే చెప్పి [illegible] దుర్యోధనునికి చేసినకారణము [illegible]

చేయవలయునని నలుగురును అనుకొనిరి. కృష్ణా నిన్ను కట్టబోవుచున్నారటనే యని విదురుడడనగా నీకు మంచికాలమని స్వామి చెప్పెను, అదేమని విదురుడనగా. నన్ను కట్టవలెనని గొప్పశరీరమును గొనబోవుచున్నాను నీభాగ్యమురా యని కృష్ణు డనెను. ఓరీ దుర్యోధనా రమ్మని. లోపల రమ్మని యోచించితివని కృష్ణుడనగా కట్టుటకు యోచించితినని వా డనెను. స్వామి కట్టుమని (భగవద్గీత 11 అధ్యా 19, 20, శ్లోకములటుల సామాన్యులవలెనుండిన భగవంతుడు విశ్వరూపము చూపెను. అందరికిని దివ్యదృష్టి నిచ్చెను. దుర్యోధనా చూడుమనెను. అర్జునునికి కృపచేత చూపెను. ఇపుడు కోపము చేత విశ్వరూపము చూపెను. అందరును పరుగెత్తిరి. సింహములు సర్పములు సముద్రములు చూపెను. రత్నఖచితమైన ఆభరణములను పెట్టెలోనుండి చూపినటుల చూపెను. భగవంతునిగర్భములో ప్రపంచమున్నది, నక్షత్రములు సూర్యుడు చంద్రుడు పదునాలుగు లోకములు నవగ్రహములు శైల వనసాగరములు మొదలగువాని చూపెను. భగవద్గీత 11 అధ్యా 15 శ్లోకములల బ్రహ్మ శివుడు మొదలగువారిని చూపెను. భగవద్దర్శనముచేత ఒకొక్కరు ఒకొక్కటెని విడిచిరి, దేవగంధర్వాదులు సకల మహాత్ములు అజ్ఞానాంధకారమును విడిచిరి. భీష్మునకు ఆనందబాష్పములు విడిచెను. విదురుడు కన్నులుమూయుటను విడిచెను. జనులు దుర్యోధనునిపై చక్రవర్తియను మర్యాదను ప్రీతిని విడిచిరి. స్వామిని అందరును చూచిరి. అయ్యో పుట్టినదిమొదలు సుఖము లేదని స్వామి దృష్టినీయగా ధృతరాష్ట్రుడును విశ్వరూపముచూచి భగవంతుని స్తోత్రముచేసెను. ధృతరాష్ట్రమహారాజా నన్ను కట్టుటకు గాదని చూపితిని. పోయెదను ఇచ్చినకన్నులు అటులే యుండనీయుము అని స్వామి అనెను. తండ్రీ పుట్టినదిమొదలు దేనిని చూడలేదు, నిన్ను చూచితిని. నిన్ను చూచిన కన్నులతో ఆపాపిని చూడను. కన్నులు వలదని ధృతరాష్ట్రుడనెను. స్వామిఅట్లేచేసెను. వేదవ్యాసుడు మొదలగువారు లేచి అంజలిచేసి స్తోత్రముచేసి ఆయాఅవతారములను వర్ణించి యిక కల్కిగ అవతరింపబోవుచున్నావు, ఇక యీరూపమును మార్చకుండిన జగమునాశమగును, జగత్తు భరింపజాలదు, చాలును దుర్యోధనుడు ఉపకారి చాలును అనిరి. చూడుడు మరలరాదని స్వామి అనెను. ఏమిరూపము ఏమిరూపము అని జగము భరింపదని ప్రార్థించిరి. స్వామి అపుడు చూడుడని ఇచ్ఛామాత్రం ప్రభోస్సృష్టిః అనినటుల భయంకరరూపమును మార్చి గోపికలకు అంగసంగమిచ్చిన రూపమును చూపిరి. (అర్జునునికి విశ్వరూపమును చూపినపుడు మరల రథముతోలిన రూపమును చూపిరి.) అందరును పరమానంద భరితులై స్తోత్రములు చేసిరి. భగవంతుడు రథమెక్కి పోయి జరిగినసంగతి కుంతితో చెప్పి కర్ణునింటికిపోయి కర్ణా నీకు నీయుత్పత్తి తెలియదు. నీవు నా మేనత్తకుమారుడవు. యుద్ధముజరుగును. నేనుస్వామి నా రమ్మని పిలిచెను. వానియన్నము భుజించినాడను. ద్రోహముచేయరాదని కర్ణుడనగా స్వామి సమ్మతించెను. కూరుడవు. అదియును భగవత్కైంకర్యమేను. అనేకదుష్టులకు

చంపుదువుగదా. నీవును మృతినొందుదువు. కొరతలేదు అనిచెప్పి స్వామి కర్ణునిచేయి పట్టుకొని అచటినుండిపోయి, తాతాయని భీష్ముని నాలింగనము చేసికొనెను. నూర్గురు పుత్రులు పోగా పుత్రశోకముచేత అల్లాడబోవుచున్నాడని ధృతరాష్ట్రునిదగ్గరపోయి యీరూపమును చూచి జగత్తు భయపడెను. వాను భయపడడేయని అతని స్పృశించెను. విదురుని ఆలింగనము చేసికొనెను. పిమ్మట నవరత్నఖచిత స్వర్ణరథములో గూర్చుండి సాత్యకిని పిలుచుకొని ఉపప్లావ్యపట్టణమునకు పోయిచేరెను. పోతిని. అపవాదము లేదు. సంధికాలేదు. యుద్ధము చేయవచ్చును. భూమిని కాపాడవచ్చును. అని చెప్పెను. ఇచటినుండి బయలుదేరితివే అది మొదలు సంగతి చెప్పుమని ధర్మరాజనగా కృష్ణుడు చెప్పెను. వచ్చిచేరుము రాయని స్వామికర్ణునితో చెప్పగా అతడు వినకపోయెను. కుంతియు చెప్పెను కర్ణుడు మాతృభక్తి గలవాడగుటచేత అమ్మా వారు కాపాడిరి. నీవు కంటివి. కాపాడితివా పాలిచ్చితివా అని అంజలిచేసి కన్నులలో ధారధారగ నీరు విడుచుచు, అమ్మా నేను వానియన్నము తినినందున కడపట రారాదనెను.

---

(55) కర్ణానునయము.

సంధిజరుగక యుద్ధమేర్పడగా కృష్ణమూర్తి యోగ్యతకు తగినటుల వారివారితో చెప్పిదివ్యమైన గుర్రములు కట్టిన రథములో గూర్చుండి పాండవులు తనకై యెదురు చూచుచుందురని పోయి ఉపప్లావ్యపట్టణము చేరెను. ఈమధ్య నేమిజరిగె ననగా, స్వామి రథములో గూర్చుండి దారుకా అత్తయింటికి గొనిపొమ్మని పోయి విదురు నింటనుండు ఆమెకు నమస్కరించి యిటు లనెను. కృష్ణుడు- అత్తా చెప్పితిని. వారు వినలేదు. నావలనను కాలేదు. త్రిమూర్తులు ముప్పదిమూడుకోటుల దేవతలు చేరినను తలవ్రాత తప్పదు. యుద్ధమేను పోయివత్తునా. కుంతి- యుద్ధమేనా. కృ- ఔను. కుం- కృష్ణా, అన్యాయముగ జూదమాడి రాజ్యమును అపహరించిన మహాపాపులతో యుద్ధముచేయక నీవు వచ్చితివే. మహాచమత్కారివి. సంధిచేయ వచ్చితివే అని తలచితిని. యుద్ధమేనా. సరి. ధర్మరాజు వేదాంతి. నీవు సంధిచేసి వత్తువని నమ్మియుండును. యుద్ధమున చింతించును. నేను ! చెప్పితిననుము. రాజు యుద్ధములో వెనుదీయ రాదు. విదుల యను స్త్రీ యుద్ధములో వెనుకకుపోయిన తనపుత్రునికి అనేక నీతు లను చెప్పెను. కృష్ణా యీకథ చెప్పుము. క్షత్రియుడు ఆపదలువచ్చిన భయపడరాదు. ఉత్తమకార్యములకు కోపమధికముగ నుండును. తట్టి విడిచిన అతివేగముగ పోవును. విదుల యిటుల చెప్పగా పుత్రునికి కోపము వచ్చెను. తల్లిచెప్పినటుల శత్రులతో యుద్ధముచేసి శత్రులను జయించెను. నీవును యిటులచేయుమని చెప్పుము. కృష్ణా. నేను ముసలిదానను. కు[illegible]యుద్ధమేల అనవలసినదానను. నాకు సంభవించిన అవమానము

తలఁచిన అటుల తోఁచలేదు. కృ- రాజ్యము పోయినదనియా. జూదమాడిరనియా పందియాసుపెట్టి అడవికి పంపిరనియా. కుం- అందుకై దుఃఖపడలేను. కృ- అత్తా ఇది యంతయును దుఃఖము కానటుమన్నావే మరియేమి. కుం- ద్రుపదమహారాజు కూఁతురై అగ్నిలోఁ బుట్టి నీకు ప్రాణములైన పాండవులను పెండ్లాడిన ద్రౌపదిని, పాపోయుని యేడ్చుచుండగా, పాండవుల యింటు భీష్మద్రోణులు చూచుచుండగా దుశ్శాసనుడు సభకు దెచ్చెనే అదితలచిన నావంటి స్త్రీల వ్యాకుల మెందుమున్నదో తెలియునా. దుశ్శాసనుడు సిగలోఁ చేయివేసి చెప్పరాని మాటలుచెప్పి రమ్మనెనే అదియే దుఃఖము. మీరుండి కృష్ణునికి ప్రాణములైయుండి చూచుచుంటిరే అని నేను చెప్పితినని చెప్పుము. తండ్రీ రజస్వలనురా ఏకవస్త్రనురా సభలోఁకి తీసికొని పోకుమురా అని నాకోడలు వేడుకొనెను. మిగుల అసందర్భమైన కాలమనగా, మహాపాపి పాంచాలీ నీవు రజస్వలవా ఇంటికి రాగూడదా, ఏకవస్త్రవైన నేమి, వివస్త్రవైన నేమి, నీవు మాయింటి పనికత్తెవు. మాయున్న యేమనినను వినవలయును అనెను. ఓసీ అచ్చట చూచుచున్నావు తొడలోఁ గూర్చుండుము అనెనే దుర్యోధనుడు. కృష్ణా ఇంతయాగ్రహమేల అంటివే. భర్తా రక్షతి యౌవనే అనినటుల యేవురిని పెండ్లాడెనే. వీరుచూచుచున్నారేయని పాంచాలి చూడగా వారినేల మాచెదవే. వారివలన నేమగునే. వారు తలయెత్తనగునా. ఎత్తు మనుము. వారు నాభృత్యులు అని దుర్యోధనుడనెను. కృష్ణా దీనిని చెప్పుము. కృ- అత్తా బాగుగ చెప్పెదను. కుం- కృష్ణా పాంచాలిసంగతి అటుండనిమ్ము. విశేషముగ తిండితినినఅబోతువలె నిలుచుచున్నావేమి రాయని భీముని నడిగెను. అదికొంచెము జ్ఞాపకపరచుము. కృ- కానిమ్ము. కుం- కృష్ణా చెప్పుము. బిడ్డలను కాపాడుము. కృష్ణమూర్తి అటులేచేసెదనని కుంతితోఁ చెప్పి రథములోఁ గూర్చుండి కర్ణునియొద్దకు పోయెను. వీడు ప్రతిపక్షమున నుండిన కష్టము. పాండవులతోడ చేరిన బాగని తోఁచగా స్వామి కర్ణునిచేయిపట్టుకొని లాగి రథములోఁ గూర్చుండబెట్టుకొనెను. వారి కిటుల సంభాషణ జరిగెను. కృ- కర్ణా యుద్ధమని తీర్మానమాయెనే. నీవిచట నుండెదవా అచట నుండెదవా. క- కృష్ణా ఆదేల అటు లడుగుచున్నావు. ఇచటనేకదా ఉండవలసినవాడను. కృ- నీవు సూర్యునికి పుత్రుడై పాండుమహారాజునకు క్షేత్రజుడవై యున్నావుకదా. నీత్రుపక్షమువారు పాండవులు. మాతృపక్షము... యాదవులు.. పక్షము... క- ఏమిచేయవలయును. కృ- నీవు పెద్దవాడవుకదా. నీవు వచ్చిన నీకు పట్టాభిషేకమ్ము చేసెదను. క- పాండవులు నీకు ప్రాణము లంటివే. కృ- నీవు వచ్చిన ధర్మరాజు నీకు చామరము వేయుననెదను. నీకు రాజా. ధర్మరాజు యువరాజు. కృ- భీముడు ... నాడే. కృ- అతడు నీకు ఛత్రముపట్టును. క- నాకు ... అర్జునుడున్నాడే. కృ- వాని నీకు సారథ్యమును చేయుమనెదను. క- అభిమన్యుడు ... కృ-

రథములో పోవునపుడు వాని పితొడపై కూర్చుండబెట్టుకొని పొమ్ము. అట్టిదశవచ్చెను. క- కృష్ణా వచ్చెను. వాని యన్నము భుజించితిని. కుంతికి పుట్టితిని. ఆమె నన్ను పెట్టుకొని పెంచెనా. సూతపుత్రుడై దుర్యోధనుని వలన మిగుల వృద్ధికి వచ్చితిని. అఖండ రాజ్యమండలాభిషేకమైనను స్వర్గాభిషేకమైనను వలదు. కృ- కర్ణా వారు బ్రతుకవలదా. క- కృష్ణా నీవు ఉండలేదా. వారికి ఆపద వచ్చిన నీకువచ్చి నట్టులే. భయమనియా అడుగుచున్నావు. నన్నును కాపాడుటకై చెప్పితివి. అచటికి వచ్చుటకు వలనుపడదు, అని కర్ణుడు కృష్ణుని ఆలింగనము చేసికొని చెప్పెను. రథము తిన్నగ పోవుచుండెను. త్వరితముగ పొమ్మని స్వామి చెప్పెను. ఎపుడు పాండవులను జూతునోయని యుండినందున స్వామి సారథిని .త్వరపరచుచుండెను. కుంతి కృష్ణమూర్తితో చెప్పిపంపినది భీష్మ ద్రోణులకు తెలిసి, దుర్యోధనా వలదురా ధర్మపుత్రుడు మాతృవాక్యమును పాటించి ఐచ్చునురా అని చతురోపాయములచే చెప్పిరి. వినాశకాలే విపరీతబుద్ధిః అనినటుల వానికి రుచించలేదు. తాతా వృద్ధుడవు పొమ్ము. ఆచార్య మీరు వైదిక బ్రాహ్మణులు పొండి యనెను. ధర్మపుత్రుని యుద్ధముచేయుమని చెప్పిపంపితిని. మాతృవాక్యమని వాడు బయలుదేరును. కర్ణుడున్నాడు అనితలచి కుంతి విదురునితో చెప్పెను. ఔను. వాని సరిపరచుకొనిన బాగుగ నుండును. కృష్ణుడు పాండవులతో చేరినవాడని వానిమాట అంతగ వాడు వినడు. నీవు పోయి చెప్పుము అని విదురుడనెను. అట్టులే చేసెదనని చెప్పి కుంతి కర్ణుడు గంగానదిలో స్నానముచేసి సూర్యోపస్థానము చేయువోటును తెలిసికొని అచటికి పోయెను. కర్ణుడు తూర్పు దిక్కును చూచుచు ఊర్ధ్వబాహుడై సూర్యుని చూచుచుండెను. అపుడతడు చూచిన కాలిపోవును. ఉపస్థానకాలము కానిమ్మని కుంతి యుండెను. జపమాయెను. జపమాలను చెవికి వేసెను. కన్నులలో తల్లిని ఉంచెను. సూర్యునియందు లీనమైయుండినందున అతనికి తల్లి తెలియలేదు. సూర్యపుత్రుడైన మహానుభావుడైన కర్ణుడు జపముకాగనే తల్లినిచూచెను. త్వరితముగ లేచి నమస్కరించి అమ్మా అతిరథునికి రాధకు పుత్రుడైన నేను నమస్కరించుచున్నా ననెను. కుంతి- ఓరీ కుంతీపుత్రుడ ననుము. రాధయా నిను కనెను. అతిరథుని పుత్రుడవా. పాండుపుత్రుడ ననుము. క- అమ్మా కంటివి. నీయొద్ద నుంచుకొంటివా. నదిలో విడిచితివే. అతిరథుడు ఎత్తెను. రాధచేతి కిచ్చెను. వారు [illegible]. దుర్యోధనునివలన గొప్పస్థితికి వచ్చితిని. వారినే తలిదండ్రులనెదను. అని కర్ణుడనగా, ఓరీ చెప్పినదంతయు నిజము. చెప్పినటుల చేసిన క్షేమపడుదువు. అని సూర్యమండలములోనుండి ధ్వని కలిగెను. పుత్రునికి తండ్రి చెప్పినటుల చెప్పెను. క- నీవు తల్లివి. సూర్యునికి పుత్రుడను. అటులనయినను చెప్పుచున్నారు. ఐనను దుర్యోధనుని విడువను. కుం- రాధ అతిరథుల కుమారుడ ననుచున్నావే దానిని విడువుము. క- అది విడిచి పోవునా. కుం- ఆబుద్ధిని దుర్యోధనుని స్నేహముతోడ పంపుము. నామాట

వినుము. క- అసహాయముగా నీమాట నెటుల విందును. కుం- పాండవులతోడ పొత్తికొనుము. (కర్ణుడు వినలేదు. మరల ఆమె ప్రార్థించెను.) కర్ణా అటుల చెప్పరాదు. రమ్మా. ఎవడో అడుగగా తోడపుట్టిన కవచ కుండలము నిచ్చితివి తల్లిచెప్పిన విన వనుచున్నావు. నేనటుల దేహముకోసి యిమ్మనలేను. వారితోడ రారా. క- నీవు తల్లివే. అయినను నీమాట వినుటకు యిష్టములేదు. కుం- కర్ణా తల్లిదండ్రులమాట విననివారి జన్మము జన్మముకాదు. వారిదేహమును అగ్నిలో వేయవలయును ధిక్. (ఇంతచెప్పియును కర్ణుని మనసు కొంచెమైనను తిరుగలేదు. క- వానియన్నము భుజించి పెరిగి అంగదేశమునకు అధిపతినై యిపుడు మంచిసమయములో వాని విడువను. కుం- అటులైన ఒకకార్యము చేయుము అచటికి రావలదు. ఇచటను యుద్ధము చేయకుము. క- నేను దుర్యోధనునికి స్నేహితుడనై యుద్ధములో విడువనగునా. వాడు రెండు అంగములను నాయెడ నిచ్చెను అంగమను దేశమును అంగమను దేహమును శాశ్వతములో విడిచిపెట్టెను. వానిని విడిచినయెడ కృతఘ్నుడనుకానా. కృతఘ్నునికి పరలోకము లేదని శాస్త్రముకదా. అది నీకు సమ్మతమా. నీవు నన్ను నిర్బంధించరాదు. నేను వానిప్రక్కనుందును. యుద్ధము చేయుదును. వానికై పాండవులను చంపుదును. కుం- నీవు మిగుల సమర్థుడవే వారిని చంపుదువే యెటుల. క- అమ్మా నీకెందరు కొడుకులు. కుం- ఏవురు. క- అర్జునుడులేక నాతోచేరియైనను నేనులేక అర్జునునితోచేరియైనను యేవురు పుత్రులని భావింపుము. కుం- పుత్రవాత్సల్యముచేత చెప్పితిని. నీవు మిగుల ధర్మముగ మాటలాడుచున్నావు. క్షేమముగ నుండుము. అని కుంతి అనగా కర్ణుడు నమస్కరించెను. ఆమె పోయెను. కర్ణుడు సూర్యునికి నమస్కరించి ఇంటికి పోయెను. కుంతి యింటికిపోయి చింతించి స్వామిని తలచెను. కృష్ణా యెంతచెప్పినను వాడు వినలేదు. వాడు చెప్పునదియును నిజముగ నున్నది. ఎటులైనను ధర్మపుత్రాదులను కాపాడుము అని ప్రార్థించి పోయి యిల్లుచేరెను. కుంతి దుర్యోధనునియెడ ప్రవేశించిన కర్ణుని మనసును త్రిప్పజాచెను. ప్రయోజనము కాలేదు. ధర్మ నీతి శాస్త్రములు చెప్పి చూచెను నిజమేయైనను కృతఘ్నుడౌదు ననెను. మనసు తిరుగలేదు.

స్వామి ఉపప్లావ్యపట్టణమునకు పోయి సభనలంకరించెను. పాండవులు దగ్గర చేరిరి. రాజులును చేరిరి. స్వామి యిచటినుండి పోయినది మొదలు అన్నిసంగతులు చెప్పి నావలన సంధి కాలేదు. యుద్ధమే అగును. భీమార్జున నకులసహదేవులు నలుగురును సంతోషించిరి. ధర్మరాజు పరమ సాత్వికుడు. భీష్మద్రోణులను చంపవలయునని ఆయనకు కొంచెము అసమ్మతము. ఏమి. కృష్ణా నీవు పోయియును యుద్ధమా ధర్మసంస్థాపనార్థము అవతరించినవాడవు. దుర్యోధనాదులు ద్రౌపదిని హింసించిరి. మేము నీకు ప్రాణములు. వారిని హింసింపవలయునని తలచితివి. చతురోపాయవిత్. నీకు కానిదా. కృష్ణా నీవు తోడనుండి యేర్పాటుచేయుము అనెను. కృష్ణమూర్తి కార్యా

ర్థమై అర్జునుని రథములో గూర్చుండెను. వారినిచుట్టి పాండవులు రాజులు పోయిరి. కురుక్షేత్రము చేరిరి. అధికముగ తిని క్రొవ్వి పనిలేని వృషభములవలె పాండవులు తిరిగిరి. అందరును యుద్ధారంభమునకు గురుతుగ శంఖపూరణము చేసిరి. ఎవరిని సేనకు అధిపతిగా చేయవలయును అనిరి. బావా మేనమామకుమారుడను నేను ముఖ్యుడను. నాకు యుద్ధము తెలియదు. ఇక బావమరిది ముఖ్యుడు. ధృష్టద్యుమ్నుని సేనాధపతిగ చేయుమని స్వామి చెప్పెను. వాని సేనాపతిగచేసి తిరుగుచుండిరి. ఎవడు సేనాపతియని దుర్యోధనుడు కర్ణ దుశ్శాసనాదులతో యోచించెను. భీష్ముడు మనవంశమునకు కులవృద్ధుడు. మహాపరాక్రమశాలి. ఆయన కన్ను తెరచిన త్రైలోక్యము భస్మమగును అని వారనిరి. ఆయన నడుగగా నేను వృద్ధుడనసెను. వీరందరును వినక మొండిపట్టిరి. అటులైన సరి రమ్మని భీష్ముడనెను. వారిని సేనాపతిగ చేసి అభిషేకము చేసిరి. ధృతరాష్ట్రుని పుత్రుడైన దుర్యోధనుడు భీష్మునికి పట్టాభిషేకముచేసి పదునొకండు అక్షౌహిణులు చేర్చుకొని కురుక్షేత్రము చేరెను.

బలరాముని సంగతే రాలేదు. ఆయన పాండవులయొద్దకు పోయెను. బలరాముడు.- ఏమిసంగతి. పాండవులు- కృష్ణుడు యుద్ధము నేర్పాటుచేసెను. బ- కృష్ణుడు యుద్ధము చేయబోవుచున్నాడా. పాం- ఆయన చేయననెను. మీరు రావలయును. బ- నేనిచట నుండను. యుద్ధమును నిలుపుడు. పాం- ఇపుడు నిలుపుటకు కాదు. ఏర్పాటుఅయెను. బ- నేను వానివలె సాపాటురాముడను కాను. వేడుక చూడను. పాం- యుద్ధము సేయుడు. బ- భీముడు యిచ్చట, దుర్యోధనుడచట గదాయుద్ధము నేర్చుకొనిన నాశిష్యులు. ఎవరికి సహాయము చేయుదును. కావున యిచటనుండను. తీర్థయాత్రకు పోయెదను. యుద్ధము జరుగనిండు. కడపట యెవరుండిన వారిని చూచెదను. ఎవరు జయించినను సంతోషమేను. కృష్ణుడు.- అన్నా మీరు పోయిన నాకుమాత్రమేమి. నేనును వచ్చెదను బ- నాకు శిష్యులు. నీకు పాండవులు ప్రాణములు. నీ చెలియలి నిచ్చియున్నావు. ఉండుము. (ఇటుల చెప్పియును కృష్ణమూర్తి బలరామునితోడ పోగా ఆయన విశేషముగచెప్పి పంపెను. రుక్మి కృష్ణద్వేషియని పాండవులు వాని యుద్ధమునకు పిలువలేదు. వీడు శూరుడని తలచియున్నాడు. వీని పిలువరాదని దుర్యోధనుడు పిలువలేదు. వానికి అవమానము కలిగి వాడే వచ్చిచేరెను. స్వామిని చూడగా సంతోషమందెను. సహాయార్థముగ వచ్చితినని వాడనగా స్వామి సరియని అర్జునా వీడు సహాయుడని చెప్పెను. నీకు ద్వేషి. నాకుసహాయమా. గోగ్రహణమపుడు గంధర్వులతో పోరినపుడు నాకెవరిసహాయము. నీయనుగ్రహమే. పొమ్మనుమని అర్జునుడనెను. నేనేమి సేయుదునని స్వామి అడుగగా సారథిగ నుండుమని అర్జును డనెను. రుక్మి దుర్యోధనునియొద్దకు పోగా నీవు చెలియలినిచ్చి ద్రోహము చేసితివి. నాకువలదు పొమ్మనెను. వాడు పోయెను. బలరాముడు ఉభయపక్షమువారు కురుక్షేత్రములో నుండిరి. దుర్యో

ధనుడు పాండవులకు మరియొకసారి చెప్పిరమ్మని, పాండవులారా మీరు యేవురు మేము నూర్గురము, మీకు యేడక్షౌహిణులుసేన. మాకు పదునొకండక్షౌహిణులు సేన మీకు సహాయము కొంచెము. మాకు అధికము. మేము బలిష్ఠులము. మీరు బలహీనులు. మీరు పదుమూడు సంవత్సరములుగ ఊరనుండలేదు. కావున పోరువలదు. పారిపొండని ధర్మనందన భీమ అర్జు[illegible]ష్ణులతో చెప్పుడని రాజనీతి ననుసరించి దూతలను పంపెను. భగవద్గీత 11 అధ్యా 36 శ్లో అటుల సర్వయోగక్షేమ నిర్వాహకుడగు స్వామి యుండగా వారు భయపడుదురా. కావున ఉలూకునితో యుద్ధమేను. భయము లేదని ఒక్కొకరును చెప్పిపంపిరి. భీష్మాచార్యులు రథికులను చెప్పునపుడు కర్ణుని చెప్పలేదు. అదియేమి నాపేరు రాలేదని కర్ణుడనగా నిన్ను వారిలో చేర్పలేదు. నీవు అర్ధరథుడవని భీష్మాచార్యుడు చెప్పిరి. కర్ణుడు— దుర్యోధనా నీవేమనెదవు. దుర్యో.— (తాతయొక్క మోమాటముచేత వారిని యేమనలేక కర్ణునిపాదములలో పడి) కర్ణా ముసలివాడు. బుద్ధిలేదు. పోనిమ్ము. క— (స్నేహితుడని తలచి) దుర్యోధనా పోనిమ్ము కార్యమూ వీర్యమూ. ఆభీష్ముడే జయింపనిమ్ము. మంచిదేను. నేను ఆయన ఉండునరకును యుద్ధము చేయను. దు— అదియేల కర్ణా. క— నేను అర్ధరథుడనే. ఎటుల చేయుదును. దు— కర్ణా రెండుమూడు దినములలో తాత పోవును. నీవు ఊరికి పోవలదు. ఇచటనే గుడారములో నుండుము. తాతపోగనే రమ్ము. (అని కర్ణునితో చెప్పి భీష్మాచార్యుల నుద్దేశించి) తాతా కర్ణుని బంపితిరే. ఆభారమును చేరనే. మీరు బాగుగ యుద్ధము చేయవలయును. భీష్మ— ఏమిరా కర్ణుడు కర్ణుడనుచున్నావు. వేవురు కర్ణులటుల చేసెదను. నాకొక యేర్పాటున్నది." స్త్రీవచ్చి యెదుట నిలిచినచో యుద్ధముసేయను. ముందు స్త్రీయైయుండి పిమ్మట పురుషుడై యుండినను వానితో యుద్ధముసేయను. దు— తాతా అటు లున్నదా. భీ— దుర్యోధనా నీకు తెలియదా. ద్రుపదునికొడుకు శిఖండి తెలియదా. స్త్రీగనుండి పురుషుడాయెను. అతడువచ్చి ఎదుటనిలిచిన యుద్ధము చేయను. దు— అంతయేకదా. భీ— మరియొకటి యున్నది. దు— అదియేమి. భీ— పాండవులను చంపను. ఆయేవురినితప్ప యెవరు వచ్చినను చంపెదను. వారు నేను పెంచినబిడ్డలు గాన వారిని చంపను. దు— (భీష్మాచార్యు లిటు లనగా వారిని చంపకుండిన నీవేల యనరాదా. అంతర్యామి ప్రేరేపించెను.) తాతా ఆయేవురినితప్ప తక్కినవారినిచంపెదవా. భీ— ఆహా కానిమ్ము చంపెదను. దు— తాతా శిఖండి యెటుల పుట్టెను. అసంగతి చెప్పుము. భీ— దానికథను యింకరిముందుగ చెప్పి పిమ్మట యుద్ధమారంభింతము.

(56) అంబోపాఖ్యానము.

కాశిరాజుకు అంబ అంబిక అంబాలిక యని ముగ్గురు కూతుర్లుండిరి. యయాతి మహారాజు వంశములో పూరువు, ఇతనిపరంపరలో వసువు అనుమహారాజులు ఉండిరి. వసువు రాజ్యములో నుండిన శుక్తిమతి నదియును కోలాహలపర్వతమును కలియగా గిరికయను పుత్రికయును ఒకపుత్రుడును పుట్టిరి. ఉపరిచరవసువు ఆగిరికను పెండ్లాడి అపుత్రుని సేనాధిపతిగ జేసికొనెను. అతడు ఒకసమయములో వేటకు పోయి యింటికి వచ్చుటకు వలనుపడనందున ఋతుస్నాతయైన భార్యకు అంగసంగమీయక పోయిన పాపము సంభవించునని భయపడుచుండగా రేతస్ఖలితమాయెను. దానిని ఒక దొప్పలో డేగపక్షివశమున నిచ్చి గిరికయొద్దకు పంపగా అది యమునానదిమీదుగ పోవునపుడు మరియొకడేగ అది మాంసపిండమని తలచి పోట్లాడగా ఆ యమోఘమైన వీర్యము నదిలోపడెను. ఆనదిలో అద్రికయను అప్సరస పెద్దమత్స్యమై యుండి దానిని మ్రింగి గర్భముదాల్చెను. చెంబడివారు ఆచేపను తరిగి అందొకయాడుబిడ్డ మగబిడ్డ యుండుటను జూచి వారిని రాజుకు యిచ్చిరి. ఉపరిచర మహారాజు అపుత్రునికి మత్స్యదేశమునిచ్చెను. అవంశస్థులే మత్స్యదేశమైన విరాటదేశమును పాలించువారు. మత్స్యగర్భవాసముచేత ఆబాలికదేహము యోజనమువరకు దుర్గంధము కొట్టగా రాజాజ్ఞచేత దాశరాజునొద్ద ఆపె పెరుగుచుండెను. దాశరాజు ఆమెను పడవనడుపు కార్యమునందు ఉంచియుండెను. భగవత్సంకల్పముచేత నొకనాడు పరాశరుడు అచటికివచ్చి ఆయోడలో కూర్చుండి ఆకన్యయందలి మోహావేశమును దెలిపెను. మహాత్మా నాయొక్క దుర్గంధమును సహింపజాలరు. పగలు చూచుచున్నారు. నాకన్యాత్వము పోవును అని యోచించుచున్నాను అని ఆమె తెలిపెను. ఇందుకై యోచింపకుము. నాతపఃప్రభావమును జూడుము. నీకన్యాత్వము చెడకుండ కాపాడెదను. నిన్ను స్పృశించినమాత్రమున యోజనమువరకు సుగంధము వీచునటుల చేసెదను. ఎవరికిని తెలియకుండునటుల అంధకారమును గల్పించెదను. అనిచెప్పి పరాశరుడు అటులే చేసెను. ఇంతప్రభావ ముండినను కామమునుమాత్రము జయింప వలను కాలేదు. కావున నిది గొప్పవిషయమని యెరుంగవలయును. ఆద్వీపములో వీరిరువురిసంయోగముచేత సాక్షాత్ నారాయణమూర్తి వేదవ్యాసరూపముగ నవతరించెను. పిమ్మట సత్యవతి కన్యాత్వము చెడక దాశరాజునొద్ద చేరెను.

ఇది యిటులుండగా సముద్రరాజు గంగాసంగమముచేత మహాకోలాహలముగ నుండెను. బ్రహ్మదేవుడపుడు సముద్రతీరమున ధ్యానముచేయుచుండెను. అలలు అధికమగుచుండుటచేత సముద్రుడు జలబిందువులను బ్రహ్మమీద చల్లెను. బ్రహ్మ కుపితుడై

పర్యాయములు నరజన్మము రావలయును. గంగా నీవు మానుషజన్మమునుపొంది ఒక మనుష్యుని భార్యవగుము అని శాప మిచ్చెను. ఆశాపముచేత సముద్రుడు ఇక్ష్వాకువంశమున మహాభిషుడను రాజుగ బుట్టి బ్రహ్మసభయందుండగా గంగ అచట నుండెను. గాలికొట్టగా గంగపైట తొలగెను. మహాభిషుడు ఆమెను చూచెను. బ్రహ్మ దీనిని చూచి యిచటనా మీదంపతుల వేడుక. మీరిరువురును మనుష్యజన్మము నొందుడని శపించెను. అంతటితో సముద్రుని మొదటిజన్మముపోయి రెండవజన్మము రావలసియుండెను. గంగ మహోత్తమురాలైనది గనుక తాను స్మరణమాత్రమున పవిత్రము చేయునదిగ నుండియు మనుష్యజన్మము వచ్చెనేయని దుఃఖించుచు పోయెను.

ఈకథ అట్లుండగా వసిష్ఠాశ్రమమునకు అష్టవసువులు వచ్చి వారియొద్దనుండిన కామధేనువుద్వారా గొప్ప అతిథ్యము పొందిరి. వారిలో కడపటివాడైన ద్యు అను వసువు వరాంగియను తనభార్యప్రేరణచేత ఆకామధేనువుపై ఆశజెంది వశిష్ఠుల నడిగెను. అయన యిచ్చుటకు కాదనగా, అపహరించియైనను తేవలయునని భార్య కోరినందున ఆవసువు తక్కినవసువులగూడి ధేనువును అపహరించెను. ఈసంగతిని మహర్షి యెరిగి హుంకరించి వారికి మనుష్యజన్మము వచ్చునట్లుల శపింపగా వారు భయపడి శరణాగతి చేసిరి. వారిపై ద్వేషబుద్ధిలేని మహర్షి అనుగ్రహించి శాపమును మార్చెను. భార్యప్రేరణచేత అపహరించినవాడు దోషి. కావున అవశ్యము మనుష్యజన్మమెత్తి చిరకాల ముండవలయును. తక్కినవారు సహాయపడినవారగుటచేత జన్మించినతోడనే జన్మము చాలింపవచ్చును. ఈ వరాంగియను స్త్రీ భర్తవశుడైయున్నాడను విశేషగర్వముచేత యిట్టికార్యము సేచేను. కనుక మనుష్యజన్మమెత్తి పతియే లేనిదై తనపతిని చంపుటకు తాను కారకురాలుగ నుండును అని వసిష్ఠు లనిరి.

వారు దుఃఖించుచు వచ్చుచుండగా గంగాదర్శన మాయెను. వారామెయొక్క విచారమునకు కారణమును తెలిసికొని మాకు మనుష్యజన్మము వచ్చియున్నది. నీకును వచ్చియున్నది, మేము చిరకాలము జీవించియుండువారము కాము. కాబట్టి నీగర్భమున బుట్టుటకు అనుజ్ఞ నీయవలయునని కోరిరి. ఆమెయును అట్టివసువులు తనగర్భమున బుట్టుట విశేషమేయనియెంచి సమ్మతించెను. సముద్రుడు ప్రథమజన్మమున మహాభిషుడైయుండి ఆజన్మమున చాలించి రెండవజన్మమున ప్రదీపమహారాజుకు పుత్రుడుగ పుట్టవలయునని కోరుచుండెను. ఆప్రదీపమహారాజు తపస్సుచేయుచుండగా గంగపోయి ఆయనయొక్క కుడితొడపై కూర్చుండి తన్ను వరించవలయునని కోరెను. భార్య కూర్చుండవలసిన స్థానమున నీవు కూర్చుండలేదు, అందుచేత నిన్ను కోడలుగ చేసికొనెద నని. ఆప్రకారమే అతనిపుత్రుడైన శంతనచక్రవర్తి యమునాతీరమున విహరించునపుడు గంగాదేవినిచూచి వరించెను, తనమాటకు తూరుబల్కినతోడనే విడిచి పోదునని గంగ చెప్పెను. శంతను డందుకు సమ్మతించెను. వారు సుఖముగ నుండిరి. వసువులు

పూర్వము. తాము యేర్పాటుచేసికొనిన ప్రకారము పుట్టుచుండగా గంగ వారిని తోడనె నదిలో పారవేయుచుండెను. ఏడ్గురు పోయినపిమ్మట నిజదోషియైన యెనిమిదవ వసువును వేయబోవునపుడు వేయుమనాయని అడిగెను, ఆయన పుత్రునియందలి ఆశచేత కొంత ఆక్షేపించగా అంతటితో గంగ అతనివదలిపోయెను. శంతను చక్రవర్తి పుత్రునికి దేవవ్రతుడని నామకరణముచేసి కృపాచార్య పరశురాములయొద్ద అస్త్రశస్త్రవిద్యలు నేర్పించి పురోవృద్ధికి తెచ్చెను.

ఇట్లుండగా శంతనచక్రవర్తి మరియొకసమయమున వేటకు పోయియుండి అచ్చోట యమునాతీరములో దాశరాజు కూతురైన సత్యవతిని చూచి మోహించెను. ఆమెయొక్క గర్భమున పుట్టినవారికి పట్టము గట్టుసెడల ఆమెనిచ్చెదనని దాశరాజు చెప్పగా ప్రథమపుత్రు డుండునపుడు అటుల చేయుటకు కాదని తలచి చక్రవర్తి దుఃఖించుచువచ్చి నగరుచేరెను. దేవవ్రతుడు సారథిద్వారా తండ్రియొక్క దుఃఖకారణ మెరిగి దాశరాజునొద్దకుపోయి తండ్రిసుఖమునకై తాను రాజ్యమును అంగీకరించననియు వివాహమాడననియు ముప్పదిమూడుకోటుల దేవతలముందు శపథము చేసెను. ఆశపథము భయంకరముగ నుండినందున ఆయనకు భీష్ముడని పేరుపెట్టిరి. భీష్మమనగా=భయంకరమని అర్థము. ఆసత్యవతి శంతనుచక్రవర్తికి చిత్రాంగదుడు విచిత్రవీర్యలను పుత్రులు పుట్టిరి. వీరి వివాహార్థమై భీష్మాచార్యులు కాశిరాజుకూతుండ్ర స్వయంవరమునకు పోయి అంబ అంబిక అంబాలిక యను ముగ్గురుని స్వయంవరములో జయించి తెచ్చుచుండిరి. వసువుభార్య వరాంగియనునది శాపముచేత అంబయై జన్మించియుండెను. భీష్మాచార్యులు వారిని తెచ్చునపుడు నాకు సాళ్వునిమీద మనసున్నదని అంబ తెలుపగా ఆయన దానిని పంపివేసెను. అంబ సాళ్వునియొద్దకుపోయి తన కోర్కెను తెలుపగా పరపురుషుడు నిన్ను స్పృశించి రథములో నుంచుకొని పోయినందున నేను చేర్చుకొననని పంపివేసెను. దానిని నీవెటుల చేర్చుకొంటివని భీష్మాచార్యులు దండించునేమోయను భయముచేతను చేర్చుకొనలేదు. అంబ భీష్మాచార్యులయొద్దకు రాగా నీవు పరపురుషుని వరించితివి అందుచేత వలదనిచెప్పెను. అంబ యిటుల యిరువురిచేతను నిరాకరింపబడి తండ్రియొద్దకు పోవుటకు యిష్టములేక వనమునకుపోయి హాయని యేడ్చుచుండెను. అచటి ఋషులు ఆమెయొక్క చింతకు కారణము విచారించుచుండగా అంబయొక్క మాతామహుడైన హోత్రవాహనుడను మహారాజు వచ్చెను. వారు ఆరాజుకు ఆతిథ్యమిచ్చి ఆబాలికను చూపిరి. అత డాకన్యకను చూచి తన మనుమరాలుగ నెరింగి ఆమెకై విచారపడి భీష్మాచారుల స్పర్శయైయుండుటచేత సాళ్వునియొద్దకు బంపుటకు న్యాయములేదని, భీష్మాచార్యులయొద్దకే పోవలయుననెను. తాతా నేనచ్చటికి పోను. పోయిన కొట్టవచ్చుచున్నారని అంబ చెప్పెను. ఆయన నిజముగ పరాక్రమవంతుడే. అతనియొద్ద నాఅధికారమేమియు చెల్లదు. శామ్యతుడైన పర

శురాముని యొద్దకు పొమ్ము. ఆయన భీష్మాచార్యులకు గురువుగ నుండుటచేత చెప్పిన ట్టుల వినును. అట్టుల విననిపక్షమున తోడనే యుద్ధమునకు పిలిచి జయించి వాత్స్నేహితుడైనందున పరశురాముడు నీకోరికను నెరవేర్చును అని రాజు ధైర్యము చెప్పుచుండగా పరశురాముని ముఖ్య శిష్యుడైన అకృతవర్ణమహర్షి వచ్చెను. వారిరాకకై మిగుల సంతోషించి పరశురాముల క్షేమమును విచారించి మరుదినము వారువచ్చుటను యెరింగి వారిరాకకై నిరీక్షించుచుండిరి. అప్రకారమే పరశురాముడు మహాతేజస్సుతో గూడినవాడై రాగా హోత్రవాహనుడు యెదురుగపోయి నమస్కరించెను. పరశురాముడు తన ప్రాణస్నేహితుని జూచి సంతోషించి యీచిన్నది యెవరని అడిగెను. హోత్రవాహనుడు ఆమె తన మనుమరాలనియు మిగుల కష్టదశలో నున్నదనియు చెప్పగా పరశురాముడు అంబవలననుగ సంగతి తెలిసికొని నీకు కావలసిన దేమని యడిగెను. సాళ్వునియొద్దకు పోవుటకు న్యాయములేదు. కనుక భీష్మాచార్యులయొద్ద చేర్పవలయునని అంబ చెప్పెను. ఇంతయేనా ఆయన నాశిష్యుడు. చెప్పినమాట వినును. నీకోరిక ఫలించును అని పరశురాముడనగా మహాత్మా తమమాట వినకపోయిన నేమి చేయగలరు అని అంబ అడిగెను. ఏమీ నీకు సందేహమా ఆయన సమ్మతింపనియెడ యుద్ధమునకీడ్చి భస్మము చేసెదనని పరశురాముడు చెప్పెను. అట్లైనసరి. అదియే నాకు కావలసినదని అంబ అనెను. పరశురాముడు కొంత యోచించి యీమె యిట్టుల పలుకుట చూడ భీష్ముడు దృఢమైనపట్టు పట్టినటుల తెలియుచున్నది. ఆయన అసాధ్యుడు అతని జయించుట సాధ్యముకాదు. అని యోచించుచుండగా హోత్రవాహను డెరింగి పరశురాముని ముఖ్యశిష్యుని పురికొల్పెను. ఆచార్యా శరణన్నవారిని రక్షించుట ముఖ్యధర్మమని మీరు చెప్పుచుండుటచేత శరణు చొచ్చిన యీమెను కాపాడవలయునని ఆశిష్యుడు ప్రార్థించెను. అటుపిమ్మట యుద్ధమేర్పడునని పరశురాముడు నిశ్చయించి అంబను పిలుచుకొని కురుక్షేత్రమునకు వచ్చి ఏరి భీష్మాచార్యులకు సమాచారము పంపెను. భీష్మాచార్యులు గురునియొద్దకు వచ్చి మిగుల భయభక్తులతో వందనాదులొనర్చి ఆజ్ఞకువలో నిలిచియుండెను. పరశురాముడు.— శిష్యా ఈయంబను నీవు స్పృశించి తెచ్చినది నిజమేనా. భీష్మాచార్యులు.— ఔను. ప.— ఎందువలన అంగీకరించలేదు. భీ.— ఆస్త్రీకి పరపురుషునియందు ఆశయుండుటచేత. ప.— ఔను. సాళ్వుడు నీవు స్పృశించిన దోషముచేత అంగీకరించలేదు. కాబట్టి తాకిన దోషముచేత నీవే చేపట్టవలయును. భీ.— నేను బ్రహ్మచారిని. నాసహోదరులు అంగీకరించలేరు. నే నేమిచేయుదును. ప.— ఎందుచేత నీసహోదరులు అంగీకరించరు. భీ.— పరపురుషునిమీద ప్రేమయుంచియున్న స్త్రీని యింటనుంచుకొనుట కృష్ణసర్పము నుంచుకొనుటకాదా. ప.— నీస్పర్శయైనందువలన ఆమెకు భర్తలేకపోయెను. అందుచేత నీవే అంగీకరింపుము. భీ.— ఆచార్యా నాప్రతిజ్ఞను మీరెరుంగరా. ప.— ఎరుంగుదును. వినను

గురువు ఆజ్ఞను మీరరాదు. కావున అంగీకరించవలయును. భీ.— ఆచార్యా సెలవి దేను. మీయాజ్ఞకై ముప్పదిమూడు కోటుల దేవతలయందు చేసిన ప్రతిజ్ఞను విడువను. గురువైనను అన్యాయముగ చెప్పినపుడు వినరాదని శాస్త్రము చెప్పుచుండుటచేత యీవిషయమును ఒప్పుకొనను. ప.— అటులైన యుద్ధమునకు రమ్ము. భీ.— మీయనుగ్రహము. అటులే వచ్చెదను. భీష్మాచార్యులు యిటుల చెప్పగనే వారిరువురికిని యుద్ధమారంభమై యిరువదిమూడుదినములు శస్త్రాస్త్రములందు వెనుదీయక పోరుజరిగెను. మహర్షులందరును శాంతిపొందుడని ప్రార్థించుచుండిరి. ఇరువదినాల్గవ దినము ఉదయమున భీష్మాచార్యులు ఆచార్యులనుచూచి ఆచార్యా మీరు క్రింద నిలిచి యుద్ధముచేయుట మర్యాదగ నుండలేదు. మీకు రథము కవచము ధనుసు తెచ్చియిచ్చెదను. అంగీకరించవలయునని కోరెను. ఓరీ భీష్మా నీవు గురుమర్యాదను మీరి ఆ కన్యను అంగీకరింపక పోతివి. ఇపుడేమి మర్యాద. నీకు రథము కవచము ధనుసు కావలయును. నాకు దేనితోను పనిలేదు. ఈ నాగలి యొకటేచాలును. నేను అసహాయశూరుడను. నా పరాక్రమమును చూడుము అని పరశురాముడు తన సంకల్పమాత్రముచేత స్వర్ణరథములో గూర్చుండి అకృతవర్ణుడను శిష్యుని సారథిగ చేసికొని అట్టహాసముతో యుద్ధముచేసెను. రేణుకాపుత్రుడును (పరశురాముడును) గంగాపుత్రుడును (భీష్మాచార్యుడును) యుద్ధము చేయుచుండిరి. భీష్మాచార్యులు ఆచార్యునిమీద ప్రస్వాపనాస్త్రమును వేయపోగా మహర్షులందరును ప్రార్థించి నిలిపిరి. మరల బ్రహ్మాస్త్రమును వేయపోగా గంగాదేవి ప్రత్యక్షమై పుత్రా వేయకుము. ఆచార్యుడు మహాబ్రాహ్మణోత్తముడు అని ఆపెను. మహర్షులందరును పరశురామునిజూచి శాంతింపుడనగా నా శిష్యునికై నేను శాంతింపననెను. భీష్మాచార్యులను శాంతింపుడనగా శాంతింపజాలననిరి. కడపట చాల శ్రమపడగా యిరువదినాల్గవదినము కడపట పరశురాముడు శాంతించి ధనుసును క్రిందపెట్టిరి. భీష్మాచార్యులు రథమునుండి దిగివచ్చి నమస్కారము చేసిరి. శిష్యా మిగుల సంతోషము. మనమిదివరకు వాది ప్రతివాదులముగ నుంటిమి. ఇపుడు గురుశిష్యులము అని పరశురాము డనగా అది నిజము. వినను యీమాటలకు నేను సంతోషించను. భీష్మాచార్యులచేత నేను జయింపబడితినని చెప్పవలయునని భీష్ముడనగా పరశురాము డటుల సత్యముగ చెప్పి శిష్యుని సంతోషపరచి పంపెను. తన గతియేమని అంబ అడుగగా యిక నావలన కానేరదు. నిన్ను వలదని వదలిపెట్టిన అతని పాదములను పట్టుకొనుమని చెప్పి పరశురాము డామెను పంపివేసెను. ఇదియేనా నావలన నైనకార్యము. నేనేమాత్రమును అతని పాదములమీద పడను. భర్తలేకయే యుండెదను. తపముచేసి యతని జయించెదనని అంబ వనమున కేగి 12 సం॥లు పరమశివుని గూర్చి గొప్ప తపము గావించెను. ఇంతటికిని వసిష్ఠునిశాపమే కారణము. 12సం॥లకు పిమ్మట పరమశివుడు ప్రత్యక్షమై ఆమె కోరినటుల భీష్మాచార్యులను చంపునటుల

వరమిచ్చెను. పరమేశ్వరా నేను స్త్రీనైయుండగ నెటుల చంపగలుగుదునని అంబ అడిగెను. నీవు స్త్రీగ నుండినను మరల పురుషరూపమును ధరింతువు. భీష్మాచార్యులు నీ నిమిత్తముగ చంపబడును అనిచెప్పి పరమశివుడు పోయెను. అంబ తనదేహమును అగ్ని ప్రవేశముచేత చాలించి ద్రుపదునికి కూతురుగ పుట్టెను. యుద్ధమునకు పురుషుడై వచ్చియున్నవాడు శిఖండి యనువాడు. కనుక దుర్యోధనా చెప్పితిని. వాడు వచ్చి యెదుట నిలిచిన నేను యుద్ధము చేయను. ఈయేర్పాటునకు ఒప్పుకొనినయెడల నేను సేనాధిపత్యమును అంగీకరించెదను అని భీష్మాచార్యులు దుర్యోధనునితో చెప్పెను.

---

(57) భీష్మ ప్రథమ ప్రతిజ్ఞ.

అంబ పరమశివునిగూర్చి తపమాచరించి భీష్మాచార్యులను జంపుటకు వరము పొందెను. నేను స్త్రీనికదా యని అంబ అడుగగా నీవు నెదుట స్త్రీయైపుట్టి పిమ్మట పురుషుడవై సంహరించగలవని శివుడనెను. అపుడు ద్రుపదమహారాజు పుత్రార్థియై తపసుచేసి ఒక ఆడుబిడ్డపుట్టి మగశిశువుగ మారునని శివునిచేత వరముపొందెను. అందుచేత అంబ స్త్రీ శిశువుగ బుట్టగా పురుషశిశువుఅగునను నిశ్చయముచేత ద్రుపద మహారాజు పురుషశిశువనియే పేరుపెట్టి దశార్ణవ మహారాజ పుత్రికను వివాహము చేసెను. రహస్యము బయల్పడునట్టి సంధిలో ద్రుపదపుత్రుడు చింతించి వనమునకు పోయి దుఃఖించుచుండెను. కుబేరునితోచేరిన యక్షుడొకడు అతని మానమును కాపాడదలచి తన పురుషత్వమును కొంత ప్రొద్దునకు నిచ్చెను. అపుడు అచటికి కుబేరుడువచ్చి వాని జూచి తన పరివారములలో నొకడు స్త్రీయైయుండుటకు కారణము తెలిసికొని యజమానునియుత్తరువు లేక యిటుల చేసినందున యీ స్త్రీత్వము నీకు శాశ్వతముగ నుండుగాక యని చెప్పెను. అందుచేత ద్రుపదపుత్రుడైన శిఖండికి పురుషత్వము శివునివరప్రకారము శాశ్వతమాయెను. కావున అట్టివాడు వచ్చిన అస్త్రము నంటనని యేర్పాటుచేసికొని భీష్మాచార్యులు దుర్యోధనుని ప్రేరణచేత సేనాధిపత్యము వహించెను. ఎదుటిపక్షమున అగ్నివలె ప్రకాశించునట్టి ధృష్టద్యుమ్నుడు సేనాధిపతిగనుండగా వాద్యఘోషములు చేయుచు యుద్ధసన్నాహులైరి. అట్టి సమయమున వీరిసంగతి యేమైనదోయని ధృతరాష్ట్రమహారాజు చింతించుచుండగా వేదవ్యాసులు వారివిచారము నెరిగి అచ్చటికివచ్చి విచిత్రవీర్యుని పుత్రుడైన ధృతరాష్ట్రుని చూచి పుత్రా యీ యుద్ధమును చూడవలయునని కోరిక యుండిన కన్నులిచ్చెదననెను. మహాత్మా యీ క్రూరకర్మమునుచూచుటకు యిష్టపడను. కన్నులు లేనిదే మంచిదిగ నున్నది. ఒకరుచూచి ఆమూలాగ్రము చెప్పునటుల అనుగ్రహింపుడు అని ధృతరాష్ట్రుడు కోరెను. వ్యాసుడు అటులే చేసెదనని సంజయుని పిలిచి నీవు సర్వమునెరింగి చెప్పుచుండవలయు ననెను. నాకెట్లుల

అన్ని విషయములు బోధపడునని సంజయు డడుగగా అచింత నీకేల. నేను వరమిచ్చుచు న్నాను. అన్నియును రేఖోపరేఖగ తెలియగలదు అని సంజయునికి తెలిపి మహా రాజా యితనికి రాత్రిపగలులందు లోపలను వెలుపలను సర్వత్ర జరుగు విషయములు స్పష్టముగ స్ఫురించునటుల వరమిచ్చియున్నానని ధృతరాష్ట్రునితో చెప్పి వేదవ్యాసుడు పోయెను. సంజయా వ్యాసానుగ్రహమున నీకు అన్నియు బోధపడును. నాకు చెప్పు చుండుమని ధృతరాష్ట్రుడు కోరగా సంజయుడు చెప్పుచుండెను. రాజు వినుచుండెను.

ఇచట అర్జునుని రథములో, త్రిపురాసుర సంహారకాలమున పరమశివుని రథము నందు బ్రహ్మదేవుడు సారథిగ నుండినటులను, సూర్యునికి అనూరుడు సారథియైనట్లును, భక్తవాత్సల్యమును తెలుపుటకై సర్వలోకేశ్వరుడైన పరమాత్మ తన గీతను ఉపదేశిం చుటకు అనుకూలముగ నుండు సారథిస్థానమున చేత చబుకుతోడ కూర్చుండెను. అర్జు నుడు రథిస్థానమున గూర్చుండెను. ఇటు లిరువురును కూర్చుండియుండునపుడు స్వామి అర్జునుని ముఖజాడనుచూచి యేల అటు లున్నావని అడుగగా కొంచెము భయముగ ను న్నదని అర్జును డనెను. అర్జునా దిగరమ్ము. అంజలిచేసి యుండుము. దుర్గమంత్రము నుపదే శించెదను. దానివలన భయమును పోగొట్టుకొనుము అని స్వామి చెప్పెను. అర్జునుడు పరమాత్మ ఆజ్ఞప్రకారము దుర్గమంత్రమును పరమాత్మ యెదుట స్మరించగా దుర్గ ప్రత్యక్షమై అర్జునా నీకు సకల శత్రునాశమగును. జయము గలుగును. ఈ పరమాత్మ సర్వకార్యనిర్వాహకుడై యుండియు కారణార్థము నాకు గౌరవము కలిగించుటకై నన్ను పిలిపించెను. మీ రిరువురును నరనారాయణులని యెరుంగుదును. నారాయణు నితో చేరిన నరునికి భయమెక్కడిది. ఇది మానుషలీలావిడంబనము కాని మరియేదియు కాదని స్తోత్రము చేసెను. అర్జునా దుర్గప్రసాదమును పొందితివి. ఇక ధైర్యముగ రథ మెక్కి యుద్ధము చేయుము. నాపై నీకు అంత గౌరవముండదని దుర్గను తెచ్చి విడిచి తిని. ఇక ధైర్యముగ శంఖమును పూరింపుము అని స్వామి చెప్పెను. కృష్ణార్జును లిరు వురును తమ శంఖములను పరమోత్సాహముతో పూరించిరి. సంజయా ఇరువురి బలము లెటులున్నవి చెప్పుమని ధృతరాష్ట్రుడడిగెను. సంజయుడు.— రాజా వినుము చూచు టకు మనవారిగుంపు అధికముగ నున్నది. పాండవులది తక్కువగ నున్నది ఇటులుండి నను తక్కువసైన్యముగలచోటునదే గౌరవ మధికమని యెరుంగుము. జయము వారిదని నిశ్చయించుము. ధృతరాష్ట్రుడు.— సంజయా నీమాటప్రకారము చూచిన మనవారికి జయము కలుగనేరదని తోచుచున్నది. సం — అందుకు సందేహములేదు. ధృ.— గీత 1 అ 1 శ్లో మనవారు మంచి క్షేత్రమునకు పోయినందున వారి మనసు మారియుండును కదా. సం:- నీకుమారులకు అటుల మారదు. 2 శ్లో పాండవసైన్యమునుచూచి దుర్యోధను డు ఆచార్యునియొద్దకు పోయి మొరపెట్టుకొనెను. శోకమోహములను పొందిన అర్జునుని మోహమును పోగొట్టుటకై స్వామి 2 అధ్యా 11 శ్లోకము మొదలు శోకమోహములు పో

గొట్టి కర్మయోగము 6 అధ్యాయను మొదలు భక్తియోగము 10 అధ్యాయములో తన విశేషగుణముల నంతయును చెప్పి, 37 శ్లో॥ అర్జునుడు నేననిచెప్పగా. యిదియేమిఅన్యాయమని అర్జునుడనెను. ఇదివరకు నేను చెప్పినదానికంతయు నేల నొచ్చుకొనియుంటివని స్వామి అడుగగా దానికెల్లను నీవిభూతివలన విశేషము కలిగినదని యెంచుకొంటినని అర్జునుడనెను. ఆప్రకారమే యిచటను యెంచుకొనుము. నీకేమియును శక్తి లేదని తెలిసికొనుమని చెప్పి నమ్మకము కలుగుటకై 11 అధ్యాయమున విశ్వరూపమును జూపి ఆరూపములో భక్తికలుగుటకై పండ్రెడవ అధ్యాయమున భక్తియోగము చెప్పి 13 అ॥ క్షేత్రక్షేత్రజ్ఞ విభాగమును, 14 అధ్యా॥ గుణత్రయ విభాగమును, 15 అధ్యా॥ తాను పురుషోత్తముడని, తెలిపి 16 అధ్యా॥ ఎవరు గీతకు అధికారులగుదురో వారిని తెలిపి, 17 అధ్యా॥ శ్రద్ధ ముఖ్యముగ నుండవలయునని తెలిపి, 18 అధ్యా॥ జ్ఞాపకార్థము మరల సంగ్రహముగ తెలిపి చరమశ్లోకములో యీయోగములు కాపాడునవికావు. నన్నే శరణుపొందవలయునని తెలిపి అర్జునుడు మరల అహంకారపడుటను మాచి 61 శ్లోకముచేత అతనిమోహమును పోగొట్టి గీతను ఉపదేశింపదగినవారిని తెలిపెను. ధృ.— అటు పిమ్మట యేమాయెను. సం.— కొంతతాలుము. నేను మొదటినుండియు జరిగిన కృష్ణార్జునుల సంభాషణను తలచి తలచి సంతోషింపవలయును. ధృ.— పిమ్మట నిశ్చయమేమి. సం.— 78 శ్లో॥ కృష్ణార్జునులున్నచోట జయము నిశ్చయము. రాజా అర్జునుడు శోకమోహములను వదలి కృష్ణప్రేరితుడై, ఖాండవవనమును అగ్నిదేవుని కాహారముగ నిచ్చిన గాండీవమను ధనుస్సుతో యుద్ధమున కారంభించెను. ధృ.— సంజయా అర్జునుడు గీతను వినగనే యుద్ధమారంభించెనా సం.— హా అరంభించెను. గీత యెట్టిదనుకొంటిరి. సర్వేశ్వరునియందు యెటుల సకలము అణగియున్నదో అటుల దానియందు సకలశాస్త్రి పురాణములు అణగియున్నవి. నాలుగు 'గా' లను వదలరాదని గీతకు వెనుకటి అధ్యాయమున చెప్పియున్నది. గీత గోవిందుడు గాయత్రి గంగ యను నాలుగు గకారములను వదలరాదని వేదవాక్యము. ఇట్టి గీతామాహాత్మ్యమువలన అర్జునుని శోకమోహములుపోయి యుద్ధారంభమై ఉభయసైన్యములలో వాద్యఘోషములు ప్రబలి యితర శబ్దమును వినిపించనట్టిదై యుండెను. సేనాపతుల ఉత్తరువులాయెను. యుద్ధ మారంభమాయెనని జనమేజయమహారాజుకు వైశంపాయనాచార్యులు చెప్పినటుల సంజయుడు ధృతరాష్ట్రమహారాజుకు చెప్పెను. యుద్ధారంభము చూడగా మానుషయుద్ధముగ తోచలేదు. దేవాసుర యుద్ధముగ తోచుచున్నది. సాధారణముగ చిన్నఉత్సవముగ నుండిన యింటనుండి కొందరు పోవువారుక కలరు. పెద్దఉత్సవముగనుండిన యింటనుండు వారందరును పోయి చూచుచుందురు. అటులే యీగొప్ప యుద్ధమును చూచుటకు దేవాసుర యక్ష కిన్నర కింపురుషాదులందరును ఆకాశములో వచ్చిచేరిరి. ఇంతియేకాక ఇంద్రుని నందనవనమునందలి పుష్పములగల్ల బుట్టలతో తెచ్చి చేతనుంచుకొని

యుండిరి. అపుడు ఒకరితోనొకరు కలిసి అనగా పదాతులతో పదాతులు, రథికులతో రథికులు, వేనవేలుగ ప్రథమదివసమున ద్వంద్వయుద్ధము జరిపిరి. ఎదుటిపక్షమువారి సేనాధిపతియైన ధృష్టద్యుమ్నుడు భీష్మాచార్యులను చూచి నీవు నాకు యెదురుగ నెట్టుల సేనాధిపతివైతివి. నాపరాక్రమమేమి. నీవు వయసు చెల్లినవాడవు. నేను పసివాడను. చూడుమని సైన్యమును నిమిషమాత్రమున చీకాకు పరచెను. ధృష్టద్యుమ్న నీకు యేమిధైర్యమురా ఊరక ప్రేలుచున్నావు. నాదెబ్బ చూడుమని భీష్మాచార్యులు బాణవర్షము కురిపించగా ఆకాశమందలి దేవాదులందరు బలేబలే ముసలిపులి బయలుదేరెనని పొగడుచుండిరి. అతని యొకబాణమునకు వేలసంఖ్యగల గుఱ్ఱములు రథములు ధ్వంసమగుచుండెను. అపుడు పాండవులమేనమామ యగు శల్యుడు దుర్యోధనునిమోసముచేత వానిపక్షమున చేరియుండెను. విరాటరాజపుత్రుడు ఉత్తరుడు పోరుచుండుటను శల్యుడుచూచి నీపరాక్రమమును ఉత్తరగోగ్రహణమున చూచితిమికదా. అట్టివాడవు నీవిపుడేమిచేయగలవని అడిగెను. ఆసంగతి నీకేల ఇపుడురమ్ము. యుద్ధముచేయుమని ఉత్తరుడనెను. ఏనుగుమీద నుండిన ఉత్తరునిమీద శల్యుడు శక్త్యాయుధమును ప్రయోగించగా వాడుచేతనున్న అస్త్రములతో క్రిందపడెను. అదిచూచి విరాటుని రెండవపుత్రుడైన శ్వేతుడనువాడు ఆగ్రహమున యుద్ధము చేయగా శల్యుడు తొలగిపోయెను. ఇతడు అధికపరాక్రమవంతుడని యెరిగి భీష్మాచార్యులు తానే మార్కొనెను. ఇరువురికిని గొప్పయుద్ధము జరిగి రెండుసైన్యములందును చాల నష్టమాయెను. భీష్మాచార్యులు వాని సారథిని గుఱ్ఱమును కవచమును శస్త్రమును కొట్టి పిమ్మట ప్రళయకాలాగ్నివలె నొకబాణమును ప్రయోగించి వాని శిరసును త్రుంచెను. దుర్యోధనుడు తాత మిగుల ప్రయాసపడెనని యెంచి శ్రమపరిహారమగుటకై మొదటి దినము యుద్ధమును చాలించెను.

రెండవ దినము యుద్ధము.

పాండవులకు విరాటరాజపుత్రు లిరువురు పోయిరి. రెండవదినమున సంకులయుద్ధము అనగా ఒకరిని ఒకరు చంపుట అను నియమము లేదు. చేతికి చిక్కినవారినందరిని చంపుట. అట్టియుద్ధము జరుగుచుండెను. అందు కళింగదేశపురాజు విజృంభించుటను చూచి మహాబలుడైన భీముడు విజృంభించి తన గదాయుధముచేత యేడునూరుల కూరులను అనాయాసముగ యమపురమునకు పంపెను. మరల యేకకాలమున వచ్చిన రెండువేలసేనను ధ్వంసము చేసెను. అందరును ఆశ్చర్యమొందిరి. అర్జునుడు భీముని పరాక్రమమును మెచ్చుకొని అన్నకు శ్రమపరిహారముచేయదలచి భీముని నాపి భూరియిచ్చుటకు పిలుచునటుల కౌరవవీరులెల్లరు వారందరును పోరుటకు రావచ్చునని పిలిచెను. అతని యొద్దకు వచ్చినవారు యమపురికితప్ప మరియొకచోటికి పోలేదు. అందుచేత రెండవ దినము యుద్ధములో దుర్యోధనాదులకు కొంతయుత్సాహముతగ్గి యుద్ధము చాలించిరి.

మూడవ దివసము యుద్ధము.

మూడవదివసమున పాండవులు రెండవదివమున చూపిన పరాక్రమమును భీష్మాచార్యులు తలచి తలచి ఆశ్చర్యమొంది నేడు గొప్పయుద్ధము చేయవలయునని తలచి సంకుల యుద్ధము ద్వంద్వ యుద్ధము చేయ నారంభించెను. యీ యుద్ధము చేయుటకుముందు దుర్యోధనుడును అర్జునుడును స్వామియొద్దకుపోయి వారి సహాయమును కోరినప్పుడు నేను శస్త్రము పట్టక ఒకప్రక్కనుండెదనని చెప్పెను. అట్టి కృష్ణుని అర్జునుడు కోరెనని దుర్యోధనుడు చెప్పగా, దుర్యోధనా కృష్ణుడు చెప్పినటుల యుద్ధములో శస్త్రము పట్టక యుండుటకు సాధ్యమగునా. నాతోటివాడు యెదుటి ప్రక్కనుండగా అమాట యెటుల సాగును. మేమంగరమున [illegible]లము. చూడుము నాపరాక్రమము. శస్త్రము పట్టునట్లు చేసెదను. అని భీష్మాచార్యులు ప్రతిజ్ఞ చేసియుండెను. దానికి సమయము వచ్చినదని భీష్మాచార్యులు మూడవదినమున విజృంభించి పరమాత్మను ధ్యానించి స్వామీ నాప్రతిజ్ఞను కాపాడుము. రెండుదినములైనవి. దుష్టులైన దుర్యోధనాదులు పరిహాసము సేయుదురు. నేను నీవాడను గనుక భక్తవాత్సల్యమును దెలుపుటకై నీప్రతిజ్ఞను విడిచి నాప్రతిజ్ఞను కాపాడుము అని ప్రార్థించెను. కృష్ణా యెదుటిపక్షములో నున్నానని యెంచకుము. చూచుటకు వారిపక్షమున నున్నాను. నిజముగ నీదాసుడనుకదా యని అనేక ఉపనిషదర్థములతో ప్రార్థించుచుండుటచేత స్వామి కరుణించి భీష్మాచార్యులప్రతిజ్ఞను నెరవేర్ప దలచి కొంత హెచ్చుగ తేజస్సు నీయగా భీష్మాచార్యులు చండప్రచండముగ సేనలను జంపుచుండెను. అట్టి కార్యమును జూపనియెడల తాను శస్త్రము పట్టుటకు అవకాశము కలుగనేరదని వృద్ధునికి అధికశక్తి నిచ్చి ఆదినము పాండవులు తప్పి బ్రతుకుట దుర్ఘటమని తోచునటుల చేసెను. పాండవసైన్యము తాళలేక పరుగిడ నారంభించెను. సాత్యకి వారిని నివారించుచుండెను. కృష్ణుడు.— సాత్యకీ వారిని నివారింపకుము. పోయినవారిని పోనిమ్ము. మనదాక్షిణ్యమునకై నిలిచియుండువారుసహా పోవచ్చును. సాత్యకి.— అటులేల చెప్పెదరు. కృ.— సాత్యకీ సైన్యములో పనిలేదు. ఇప్పుడు నేను చక్రము పట్టెదను. శపథమును చూచుచుండిన మన సుభద్రగతి యేమగునో కనుక చక్రము పట్టుకొనెదను. సా.— భీష్మాచార్యుని కాపాడుటకై ద్రోణాచార్యుడు వచ్చునుగదా. కృ.— రానిమ్ము. నాకేమిభయము. అతడు పదివేలసైన్యముతో వచ్చినను జంపెదను. దేవవ్రతుని పరిమార్చెదను. చూడుము. (అని యాగ్రహములో బలికెను. లోపల భీష్మాచార్యులమీద వాత్సల్యముచేత అతనిప్రతిజ్ఞను నెరవేర్ప బూని ఆగ్రహమొందినటుల కనబరచెను.) సా.—కృష్ణా నీప్రతిజ్ఞను వదలి భీష్మ ద్రోణులను చంపుటచేత నీకేమి ప్రయోజనము. కృ.— సమయములో కాపాడినందుకై పాండుపుత్రు లెంతసంతోషింతురు. సా.— ఇదే యేనా ప్రయోజనము. కృ.— రాజ్యమును సంపాదింపగలను. సా.— దుర్యోధ[illegible]

ఉండలేదా. కృ.- నాచక్రము భీష్మద్రోణాదులతో పోవునా. దుర్యోధనాదులనెల్ల చక్కపరచి రాజ్యమును పొందగలదు. సా.- పొంది యేమిచేయగలవు. కృ.- నేను అజాతశత్రుడైన ధర్మరాజునకిచ్చి పట్టాభిషేకముచేసి చూచి సంతోషింపగలను. సా.- అప్పుడు యేమి ప్రయోజనము. నీప్రతిజ్ఞ పోయినదేకదా. కృ.- పోనిమ్ము. నాకు దాని యందు దృష్టిలేదు. నాభక్తులను కాపాడుటయందే దృష్టికలదు. నాగౌరవమును చూచునట్టివాడనైన నిటుల సారథ్యము చేయుదునా. నీవును యీసారథ్యమును చూచి నాపరాక్రమమును మరచినటులున్నది. ఇపుడీ చక్రమును యెత్తనియెడల అర్జునుడు బ్రతుకుట దుర్ఘటము అని స్వామి చెప్పగా అర్జునుడు భయపడి స్వామీ చక్రమును శీఘ్రముగ స్మరింపుమని కోరెను. స్వామి భీష్ముని పరాక్రమమునకు సహించనివానివలె నటించి కోటిసూర్యప్రకాశమైన తేజస్సుతో గూడిన చక్రమును ధరించి, మదముపట్టిన యేనుగు అట్టహాసము చేయునపుడు కోపముతో సింహము దానిపై దుముకునటుల రథమునుండి దుమికెను. అపుడు భూకంపము కలిగెను. కృష్ణుడు చక్రముతోడ దుముకుటను భీష్మాచార్యులు చూచి పరమానందభరితుడై అతని భక్తవాత్సల్యమునకు మెచ్చుకొని లోపలను వెలుపలను వారిని చూచి ధ్యానించి బ్రహ్మానందమును పొందెను. కృష్ణా నేను నీభక్తుడనని పేరుపెట్టుకొనినందుకు ఫలమో, లేక నాతపఃఫలమో అని యెంచెదను. నేనిదివరకు జరిపిన బ్రహ్మచర్యవ్రతమునకు మెచ్చి వచ్చుచున్నావుగాని నాపరాక్రమమునకు మెచ్చికాదు. నీసన్నిధానమున నన్ను అర్జునుని జయించుటకు నేనెంతటివాడను అని పరమానందముతో చక్రముతో స్వామివచ్చుటకు భయపడక చక్రముచే మరణము కలుగుట పరమశ్రేయస్కరమని యెంచి దేవేశా చక్రపాణే యని అనేకవిధముల స్తోత్రముచేసి, నన్ను యెవరును చంప సాధ్యము కాదని తలచి నీప్రతిజ్ఞను వదలి చక్రముతో వచ్చి చంపి అగౌరవము నిచ్చుటకై వచ్చుచున్నావు. కనుక పరమాత్మా. యేమి నాభాగ్యము. సర్వలోకశరణ్యా రమ్ము. తలచినకార్యమును పూర్తిచేయుము. దీనివలన నాకు చాల గౌరవము అని ప్రార్థించెను. (సర్వలోకశరణ్యుడను నామము పరమాత్మకు మిగుల ప్రియమైన నామమని, 'సర్వలోకశరణ్యాయ రాఘవాయ' యని విభీషణులు శరణాగతి చేసినపుడు చెప్పియున్నారు.) భీష్మ యిటుల చంపవచ్చినవారిని స్తోత్రము చేయుదురా అని స్వామి అనగా కృష్ణా యిది నాకు పరమసమ్మతము. ఇహపరములందును క్షేమకరము. నీవు రథమునుండి దిగిన ప్రయత్నమును వదలకుమని భీష్ముడనెను. అటేమి నీవు కోరినటుల్లను చేయుదునా. నాకు యిష్టములేనియెడల తిరిగి పోగలను అని స్వామి చెప్పగా కృష్ణా అర్జునుని కాపాడుటకై నీప్రతిజ్ఞను వదలి చక్రమును ధరించి [illegible] గౌరవము కలిగించితివి అదియేచాలునని భీష్ముడనెను. ఇంతలో స్వామి అర్జునుని మనవిని [illegible]. కృష్ణుడు తానును చంపినటులైన దుర్యోధనాదులందరును అర్జునుని చేత [illegible] కృష్ణుడు చంపెనని పరిహాసము చేయుదురు

అని అర్జునుడు తలచి రథము దిగి పరుగెత్తి కృష్ణుని పట్టుకొని నా గౌరవమును కాపాడుమని ప్రార్థించెను. అర్జునా యిప్పుడెందుకు వచ్చితివి. మరికొంతసేపు ఊరకున్నచో నీగతి యేమగును. నా ప్రతిజ్ఞ పోయినపిమ్మట వచ్చుటెందుకు. ముందే నీగౌరవమును కాపాడుకొని యుంటివేని నా ప్రతిజ్ఞ చెడునుకదా అని వదిలించుకొని స్వామి పదియడుగులు పరుగెత్తి అర్జునుడు ప్రార్థింపగా నిలిచెను. అర్జునుని విలుపుటచేత నిలువలేదు. అర్జునునియొక్క గౌరవమును కాపాడవలయునను సంకల్పముచేత నిలిచి అర్జునా నీయిష్ట ప్రకారము తిరిగెదను. మరల నీకు కష్టము వచ్చినపుడు దిగమనిన దిగను అనెను. అటులే నీ సన్నిధానబలముచేత నేనే జయించెదను. మరలి రావలయును అని అర్జునుడు ప్రార్థించగా స్వామి అతి ప్రయాసముమీద వచ్చి రథములో కూర్చుండెను. పరమాత్మ భక్తవాత్సల్యమును తెలుపుటకై నా ప్రతిజ్ఞను కాపాడి ఆచంద్రార్కముగ నాకు గౌరవమును కలిగించెనుకదా అని భీష్మాచార్యులు సంతోషించిరి. అసాధ్యముగ యుద్ధము జరిగెను. అర్జునుడు బహుమందిని చంపెను. అనేకులు యేమియుద్ధము చేసినాడని అతని ప్రశంసించిరి. ధృతరాష్ట్రమహారాజా నీతో చేరిన అందరును అర్జునుని ప్రశంసించిరి. మూడవదినము యుద్ధమును చాలించి శిబిరములకు పోవునపుడు అందరు అర్జునుని శౌర్యమును పొగడుచు పోయిరి.

---

(58) భీష్మ ద్వితీయ ప్రతిజ్ఞ.

నాల్గవ దినము యుద్ధము.

నాల్గవదినము యుద్ధములో సంకులయుద్ధమై ద్వంద్వయుద్ధము ఆరంభమాయెను. ధృష్టద్యుమ్నుడు శల్యనందనుని జంపెను. భూరిశ్రవసునకు కోపము వచ్చెను. భగవంతునికి పరమముఖ్యుడైన సాత్యకిని కొట్టవలయునని తోచెను. ధనుస్సునెత్తుకొని యుద్ధము చేయుచు వచ్చెను. రథము పోవును, గుర్రములు సారథి పోవును, వేరొదానిని యెక్కుకొని వచ్చెను. సాత్యకిచేత కొట్టబడిన శూరులు పారిపోవుచుండిరి. భూరిశ్రవసు వచ్చి సాత్యకితో అనేకవిధ యుద్ధములు చేసెను. అది యొక గడబిడ. అటుల నడచునపుడు భీముడు గద నెత్తుకొనివచ్చి దుర్యోధనుని తమ్ముళ్లలో కొందరిని జంపెను. ఒక్కొకరుగ వచ్చిన కాదని వారందరును వచ్చి ఉగ్రులై భీముని నిరోధించిరి. తండ్రికి కొంచెము శ్రమగనుండునట్లు ఉన్నదని ఘటోత్కచుడు వచ్చి రాక్షసులతో యుద్ధము చేయుచుండ మహేంద్రు [illegible] వచ్చి [illegible] మీదవచ్చెను, ఇది ఇంద్రుని ఏనుగు. ఇంద్రుడు [illegible] చేత సృజించి దానిమీద కూర్చుండి వచ్చెను. [illegible] వచ్చి అర్జునుడు నిలి

దైనా, తామసించెదా అరనిమిషములో వచ్చి దుర్యోధనుని సైన్యములను ధ్వంసము చేసెను. దుర్యోధనునికి యుద్ధము చాలునని తోచి నిలిపిరి, పాండవులకు మిగుల సంతోషము. భీము డిట్టుల చేసెననియు అదియును గాక ఘటోత్కచుడు కదా చేసెననియు వారిరువురిని స్తుతించుచు పోయి చేరిరి. నాలుగవదినము యుద్ధమాయెను. ఆదినము రాత్రి దుర్యోధనుడు భీష్ముని గుడారమునకు పోయి యేమి తాతా మనవారు పోవుచున్నారే అనెను. పాండవులను నేను చంపనే యని భీష్ముడనెను. అది సరియేను. ఇతరుల నెవరినైనను సహాయముగ నుంచుకొనరాదా. ఘటోత్కచు డెటుల కొట్టెను అని దుర్యోధను డనెను. దుర్యోధనా గంధమాదనపర్వతములో దేవతలును బ్రహ్మయును మాటలాడుచుండగా నొక ప్రకాశము కలిగెను. దానిని చూచుటకు కాలేదు. ఇట్టిదని బ్రహ్మకు తెలిపెను. అతను లేచి ధ్యాన జ్ఞానదృష్టిచేత తెలిసికొని నమస్కరించి స్తుతించెను. దానికి విశ్వస్తోత్రమని పేరు. భగవంతుడు విమానములో పోవుచుండెను. బ్రహ్మ అంజలి చేయుచుండగా భగవంతుడు విమానమును నిలిపి నేను భగవంతుడను. విశ్వమూర్తిని. నారాయణుడను. బ్రహ్మ! సంతోషము. నీ కేమి కావలయును అని యడిగెను. స్వామీ! నా కేమియు నలదు. తమ యనుగ్రహమున జగత్స్రష్టనై సత్యలోకమున కధిపతినై యున్నాను. ఏమి కావలయును. అసురులు హింసించుచున్నారు. తాము మనుష్యావతారము నెత్తవలయును. ఆ యసురులను సంహారము చేయవలయును అని బ్రహ్మ ప్రార్థించెను. బ్రహ్మదేవా! నీవు కోరినటుల మనుష్యావతార మెత్తి అసురుల సంహార మొనర్చెదనని స్వామి చెప్పెను విమానము అంతర్థాన మాయెను. బ్రహ్మ కూర్చుండెను. తదితరులకు యేమియును తెలియలేదు. పెద్దలు మీరే సత్కరించినారి వా రెవరు అని యడిగిరి. వారెవ్వరో భగవంతుడు. విశ్వమూర్తి. అసురులను సంహరింపుమని యడిగితిని. అటులే చేసెద ననెను అని బ్రహ్మ చెప్పెను. ఎపుడు అవతారమని దేవత లడుగగా నరనారాయణులు కృష్ణార్జునులుగ నవతరింతురని చెప్పి బ్రహ్మ తన లోకమునకు పోయెను అని భీష్ముడు చెప్పగా తాతా గంధమాదనపర్వతములో జరిగినది అనేకదినముల సంగతి కదా మీ కెటుల తెలిసినది దుర్యోధను డనెను. అపు డుండిన ఋషులు చెప్పుకొనగా వింటినని భీష్ముడు చెప్పెను. అటులా అవతరించిరా యని దుర్యోధను డనగా తెలుపుటకో కామరా. రథములో నున్నారే వారేను. నాలుగు దినము లాయెను. జయము కోరే దనుచున్నావు. పన్నెండు దినము లైనను కానుగనేను వచ్చినను నాతల్లక్రిందా చేసినను వారికి జయము కలుగదు. వారిపాదములలో పడుము. ఇతరు లెవ్వరైన జయించవచ్చును. సామాన్యులు కారు. కృష్ణార్జునులమీద ద్వేషము తగదు అని ఆనాటిదినము రాత్రి భీష్ముడు విశ్వోపాఖ్యానమును చెప్పెను. బ్రతుకువాడైన వినును. [illegible] కాలే విపరీతబుద్ధిః అనినటుల వాడు వినలేదు. రావణుడు కూడా సీత దొంగతో చెప్పినది వానికి [illegible] మన్మథవికారముచేత పట్టలేదు. పాము కరచినవానికి

ముందు నిత్తురు. లేక మంత్రింపుదురు. కొందరు బ్రతుకుదురు. ఆ యౌషధమే ఆమంత్ర మే రైనను కొందరు బ్రతుకరు ఆయువు లేనందున పనిచేయదు. అటులె దుర్యోధనునికి ఆయువు లేదు. కావున భీష్ముని మాట రుచించలేదు. భీష్ముడు కులవృద్ధు. వీని హిత ము కోరువాడు. వీని యన్నము భుజించినవాడు. కావున హితము చెప్పగా వీనికి సరిప డలేదు. ఏమి తాతా నాలుగు దినము లైనదనగా పురాణము చెప్పుచున్నా రనెను: పు రాణమా. ఏమి కావలయునని భీష్ము డనగా రేపు సూర్యోదయము కాగా యుద్ధము ఆరంభము కావలయునని దుర్యోధను డనెను అటులే కానిమ్మని భీష్ము డనెను.

అయిదవ దినము యుద్ధము.

ఐదవ దినము యుద్ధము ఆరంభ మాయెను. సాత్యకికి శ్రమ కలుగగా అతని పు త్రులు పదుగురు మిగుల శూరులు భూరిశ్రవస్సుతో యుద్ధము చేయుచుండిరి. భూరిశ్రవస్సు వీరి నుంచరాదని వారి ధనుసులు విరిచి దివ్యబాణములు వేసి వారి శిరస్సులు కరకర న రికెను. ఇకను సంకుల మల్ల యుద్ధము లాయెను. ఇక సాధ్యము కాగని ఐదవదినము యుద్ధము నిలిపిరి. భీష్ముకు పోయి గుడారము చేరెర.

ఆరవ దినము యుద్ధము.

ఆరవదినము సంకులయుద్ధము. రథములు పొడిపొడిచేయబడెను. గుఱ్ఱములు రేణు వుగులు నరకివేయబడెను. మనుజులు చంపబడిరి. సంకులముగా తోచెను. (సంకులయు ద్ధ మనగా ఏ డెవడు వా డెవడు అని తెలియక చేయు యుద్ధము)

ఏడవ దినము యుద్ధము.

ఆరవదినము యుద్ధ మైె ఏడవదినము యుద్ధము ఆరంభమాయెను. శంఖు డను వాడు బయలుదేరి దుర్యోధనుని సైన్యములను రొమ్ముపించెను. ఎవరివలనను కాలేదు. భీ ష్మాచార్యులు యుద్ధముచేసిరి. కొంచెము శ్రాంతులు కాగా ద్రోణులు వచ్చిరి. వారికి కోపము వచ్చెను. ఒక బాణము వేయగా అది సర్పమువలె పోయి పడెను. శంఖుని శ్లే ష్మును భేదించుకొని లోపలపోయి రక్తమును పానముచెసెను. బాణములకు రెక్క లు న్నవి. రాజకుమారుడుగాన అతనిరక్తములో రెక్కలుసహా తడిసెను. ఎప్పుడు శంఖుడు పోయెనో కొంచెము అపజయము అయెను. ఏడవనాటి యుద్ధము అయెను. ధృతరాష్ట్ర మహారాజా! పితృండ్రి పోరు నిలిచెను.

ఎనిమిదవ దినము యుద్ధము.

ఎనిమిదవ దినము యుద్ధమున అర్జునుడు తీర్థయాత్రకు పోయినప్పుడు ఉలూపికి పుట్టిన ఇరావంతుడు వచ్చి విశేషముగ యుద్ధము చేసెను. అర్జునా భీమసేనా రావల యునని గొప్ప యుద్ధము చేసెను. వీడు మనుజుడైనను రాక్షసకృత్యము చేయుచున్నా డని భీష్మాచార్యులు ఆర్ష్యశృంగిని పిలిచిరి. వాడు వచ్చెను. భగవంతుడు 'సమోఽహం సర్వభూతేషు' అనినవాడు. కావున భూభారము తీరవలయునని ఆర్ష్యశృంగి ఇరావం

తుని శిరమును ఖండించెను. అది నవరత్నకుండలములు, కిరీటములతో నుండెను. అర్జునుడు స్వామికి మేనత్తకుమారుడు. తన చెలియలు సుభద్ర నిచ్చియున్నాడు. [illegible] నిబిడ్డయని చూచెదా. వానికి ఖేదము లేదు. ఇరావంతుడు పోగా దుర్యోధనాదులకు సంతోషము. పాండవులకు మిగుల దుఃఖము. మిగుల ఆగ్రహముతో యుద్ధము చేసిరి. ఘటోత్కచునికొరకు భగదత్తుడు దుర్యోధనునిపక్ష బయలుదేరెను. వానికి ఏనుగులు అధికము. వాడు సుప్రతీకమను ఏనుగుమీద వచ్చెను. పాండవులను పాండవసైన్యమును భేదించెను. పాండవసైన్యమును ఛిన్నాభిన్నములు చేసెను. భగవద్గీత 1 అధ్యా॥ 23 శ్లో॥ దుష్టబుద్ధి గల దుర్యోధనునికి యుద్ధమునందు ప్రియము చేయగోరి యిచ్చటికి వచ్చియున్నవా రెవరో వారిని నేను చూచెదను అని అర్జునుడు చెప్పియుండెను. అటులే భీముడు భగదత్తుని చూచి వీనిమీద నేమి. అందరును దుర్యోధనునికొరకే కద వచ్చిరి. వారికి మామీద ద్వేషము లేదు. మమ్ము హింసించ కోరలేదు. సొత్తును గ్రహింపవలయునని కోరలేదు. వీడేకద కారణము. వీని గొట్టవలయును. మంచిది. కడపట వీనిపని చూడవచ్చును. వీని సోదరులున్నారే. వీరిని తీర్చవలయును. గద [illegible] అందరును చత్తురు అని తలచి యుద్ధము చేయదలచి తోడనే ధనుస్సులో బాణములు చేర్చి వేసి దుర్యోధనుని తమ్ములలో అనేకులను అంతము నొందించెను. ధృతరాష్ట్ర మహారాజా! అంతయును చూచితినే చెప్పవలయునే అని సంజయుడు మహారాజా [illegible] ధృతరాష్ట్రు డనెను. ఓకపుత్రులలో అనేకులను జంపెను. భీముడు బాణములు [illegible] ఆ బాణములు నాకొడుకులను క్రింద త్రోసెను. దుర్యోధనునికి భయము [illegible]. [illegible] సూర్యరశ్మి గర్వించితినే. [illegible] లున్నదని తాతా [illegible] నిలువు [illegible]. ఎనిమిదవ దినము యుద్ధము ముగిసెను

తొమ్మిదవ దినము యుద్ధము.

తొమ్మిదవ దినము యుద్ధారంభ మాయెను. అలంబుసుడు ఉపపాండవులను (ధర్మపుత్రాదులకు ద్రౌపదియందు పుట్టినవారిని) చూచి వీరు యుద్ధము చేయలేరు. వీరికి చిన్న రథము లేదు అని ఓ బాలులారా! మీ కేమి పని. భీమసేనుడు అర్జునుడున్నారే. కృష్ణుడు పెద్దవాడున్నాడే అని వారిని తరిమివేసెను. చిన్న బాలురు, వీరి కేమి పని [illegible]న్నాడే. చిన్నవాడు శూరుడా అని అభిమన్యుడు వచ్చెను. [illegible] రాక్షసుని చంపునా యనిన రాముడు రావణుని సంహరించలేడా యనెను. అభిమన్యునికి గారవము అర్జునునిపుత్రుడని సుభద్రపుత్రుడని కాదు. భగవంతునికి మేనల్లుడని గారవము. అభిమన్యుడు [illegible] పోవుచుండగా [illegible] ఘటోత్కచుని [illegible] అడ్డపడిరి. అభిమన్యుడు [illegible] వారిచేత [illegible] దరము. [illegible] ఘటోత్కచుడు వచ్చెను. [illegible] అభిమన్యు[illegible] [illegible]

పుత్రుడని గనలేదు. కృష్ణుని మేనల్లుడ నవెను. అలంబుసుడు ఉపపాండవులను కొట్టి తరువాత అభిమన్యుని ఓరీ నేను అభిమన్యుడను. అర్జునుని పుత్రుడను. సుభద్రకు కుమారుడను అని వీరవాదము చేసి యుద్ధముచేసి వాని తరిమెను. ఉపపాండవులకు వచ్చిన గతి వానికి వచ్చెను. అహా యిట్టిబాలుని కొట్టినాడని దుర్యోధనుడు పరమకుపితుడై తాతా అనెను. అతని ప్రళయకాలములోవలె కొట్టెను. కృష్ణా మూడవనాటివలె రమ్మని తలంచుచుండెను. తాతా యేమి. మూడవనాటివలె రాకుందువా అని దుర్యోధనుడనగా, రానిమ్ము. వచ్చిన చంపెదనని భీష్ముడనెను. స్వామి చక్రముతో రాలేదు. అనేక అయెను. మరియొక విధముగ వచ్చెను. క్రిందదిగి చబుకుతోడ సింహమువలె గర్జించుచు మదించిన యేనుగుదగ్గరకు పోవునటుల తాతా వచ్చితిని. నాటివలె విడిచిపెట్టి పోను. సంహారించిరే పోయెదను అనుచు పోయెను. విశ్వంభరుడు అనేక బ్రహ్మాండములను గర్భములో నుంచుకొని యున్నవాడుగాన పోవుచుండగా భూమి కలిపించెను. కోపముతో పెదవులు అదురగా తాతా వచ్చితిని. కూర్చున్నావా దెవడని వీరవాదము చేయుచు దేహము వడకుచుండగా భీష్ముని సమీపమునకు పోయెను. అందరును భీష్మాచార్యులు పోయిరి పోయిరి పోయి రని హా యని అరచిరి. అటుల చెప్పుచు నేడు సంహారించునటు లున్నదని దుర్యోధనుడు మొదలు అందరును పోయిరి. సకల సైన్యములును పోయిరి. భీష్మాచార్యులు రథములో నుండిరి. తండ్రీ రారా. మరల దర్శింపవలయునని చేసితిని. కృష్ణా! నమస్కారము. రావలయును. మిగుల సంతోషము. నాకు దివ్యరూపమును చూచుచుండగా తిరిగి పోతివి. తృప్తి కాలేదు. నీచేత మరణము కలుగవలయునని కోరిక. గమ్ము. రథ మెక్కి చంపుము. నీవు చంపినయెడల నాకు అవమానము లేదు. నే రవరైనను నన్ను హింసించిన అగౌరవము. సర్వసంహారకుండా త్రిపురాంతకస్వామిని. సదాత్మముగ దలచి వచ్చితివే. అదియే గౌరవము. చంపక పోయినను ఒకటి రెండు పర్యాయములు వచ్చి పోయినాడని నాకు గౌరవము అని భీష్ముడనెను. అర్జునుడు చూచెను. మనయెడ ప్రీతి యధిక మగుటచేత ప్రతిజ్ఞను మరచిపోవుచున్నాడే. ఇది యే బాధకము. కడపట మనకు అపకీర్తి వచ్చును. అర్జునునిచేత కాకే దందురు అని పరుగెత్తిపోయి స్వామి రెండుచేతులను పట్టుకొనెను. స్వామి లాగుకొని చరచరగ నడచెను. అర్జునుడు భూమిలో రెండు కాళ్ళను అని రెండు చేతులతో పట్టుకొనెను. స్వామి పది యడుగులు పోయి నిలిచి యేమి అర్జునా అనెను. అ.—కృష్ణా! నిలువుము. ఇంతదూరము వచ్చినది చాలును. తిరుగుము. కృ.—ఏల? అ.—నీవు యుద్ధము చేయుటకు యిష్టము లేనందున నే రొక రథములో గూర్చుండరాదా. నీమాట అబద్ధమాయెను. కృ.—అర్జునా యేమి చెప్పితివి. అ.—శస్త్రము పట్టను. యుద్ధము చేయను అని యంటివి కదా. శత్రు కృష్ణునికి సత్యము కాదుకదా. నాకు మిక్కిలి అవమానముగ నున్నది. తిరుగుము. కృ.—తిరిగి మరల అరంభింతము. వచ్చితివి. ఇక పోయి సం

హారము చేసి పోరాడెదను. అ.— అటుల కాదు. భీష్ముని నేను సంహరించెదను క్షత్రియ
ములను సంహరించెదను ఆహారము నాయది. రాజ్యము లభించిన సరి. లేకున్న అడవికి
పోయెదను. నీ వేల అడుగడుగునకు లేచుచున్నావు. నన్ను చేతకానివా డందురే. ఇక
యిటుల చేయక తిరుగుము అని అర్జును డనగా స్వామికి లోపల భీష్మునిమీద పరమా
నుగ్రహము. పైకి ఊ ముసలివాని చంపి పోవుదము. వీనివలన విడిచితివని తిరిగి రథ
ములో గూర్చుండెను. తొమ్మిదవనాటి యుద్ధము అయెను.

భీష్మాచార్యులు రాజ్యము వలదని ముప్పది మూడు కోటుల దేవతలముందు ప్ర
తిజ్ఞ చేసెనే. అది ప్రథమ ప్రతిజ్ఞ యనియు మూడవనాటి యుద్ధమున కృష్ణుడు తనప్ర
తిజ్ఞను విడిచి శస్త్రము నెత్తునటుల చేసెదనని చెప్పినది ద్వితీయప్రతిజ్ఞ యనియు ఇప్ప
టిది తృతీయప్రతిజ్ఞ యనియు అనరాదా యనిన రెండిటి లేనందువలన మొదటిది ప్రతిజ్ఞ
యని చెప్పబడదు. కావున మూడవనాటిది ప్రథమప్రతిజ్ఞ యనియు యిది ద్వితీయప్ర
తిజ్ఞ యనియు తెలియవలయును. భీష్మాచార్యులు విశేషముగ యుద్ధము చేయుచుండి
నను వారికి జయము కలుగలేదు. తొమ్మిదవ దినము యుద్ధము చేసి కాగా దుర్యోధను
డు మిగుల దుఃఖపడుచు గుడారములో నుండెను. అహా! మేము నూర్గురు సహోదరు
లము. మా పక్షమున పదునొకండు అక్షౌహిణుల వీర ధీర శూరులు గలరు. ఏడక్షౌహి
ణుల సేన గల పాండవులు సంతోషములో పోవుచున్నారు మేము దుఃఖించుచున్నా
ము. కారణ మేమై యుండును అని యోచించి, మామ యగు శకునిని సోదరుడగు దు
శ్శాసనుని పిలిపించి, మామా యుద్ధమున ఒకనాడు వారికి ఒకనాడు మనకు జయము
కలుగును. మనపక్షమున యింద రుండియు అపజయమునకు కారణ మేమి. భగవద్గీత 18
అ॥ 43 శ్లోకమటుల వెనుకకు పోవుట క్షత్రియధర్మము కాదు. నూర్గురు సోదరు లు
న్నారు. వీరును యుక్తి చెప్పుదురు అని యుద్ధమునకు వచ్చితిని. ఏదియును జరుగలే
దు. తొమ్మిది దినములుగ అపజయమే కలుగుచున్నది. దీని కేదయిన యోచింపుము అ
నెను. దుశ్శాసనా! ఏమి చేసెదవురా. ఇందున కేదైన తగు ఉపాయము చెప్పి పొమ్ము
అనెను. అనిన దుశ్శాసను డిరువురును అయోగ్యశిఖామణు లగుటచేత మామా బాగుగ
బోధింపుమని దుశ్శాసను డనెను. శకుని.— దుర్యోధనా! నా కీయోచన తగిలియే యు
న్నది. చెప్పిన బాగుగ నుండదని యున్నాను. నీవే యడిగితివి. చెప్పెదను. భీష్ముడు
యుద్ధము చేయుచున్నాడని పేరేను. అతడు పాండవులయెడ పక్షపాతము కలిగియు
న్నాడు. తిండియున్న యిచట తినుచున్నాడు కనుక కష్టపడుచున్నాడు. అయినదియుక్ష శౌర్య
మున తగినటుల యుద్ధము చేసిన యెడల మన యోదము ముగియకుండునా. తొమ్మిది ది
నములే. కావున తొంబది దినములైనను జయము కలుగదు. దుర్యోధనుడు — అయ్యో!
తాతగారు అటుల చేయుదురా. శ.— అటు అనుకొనకుము. విశ్వాసఘాతకుడు. అటుల చేయు

స్థానములు తొంగియుండును. ఆయన సరిగా నడపినక దా. దు.— ఔను. అందుచేతనే ఆ భయము కలుగుచున్నది. ఇంతకు మునుపే యీసంగతి నేల చెప్పలేదు. ఇప్పుడు ఏమి చేయవలయును. శ.— కర్ణుడు యుద్ధము చేసిన పాండవుల నేవురిని ఒక్కనాడే చంపును. అందుకు తగు యేర్పాటు చేతుము. దు.— వాడు లేడా. శ.— ఉన్నాడు భీష్ముడు యుద్ధవీరులను యెన్నునపుడు కర్ణుని అర్ధరథుడని లెక్కలో వ్రాసెను. కుల వృద్ధుడు. కోపించుటకు లేదు. ఈయన యుద్ధముచేయువరకు నేను రానని చెప్పి కర్ణుడు గుడారములో కూర్చుండి యున్నాడు. కాని వాడు యుద్ధమునకు వచ్చునటుల చేసిన జయము కలుగును. అందుకు మార్గమును వెదకుము అని దుశ్శాసన శకునులు చెప్పగా. వీరు చెప్పినది సరి యని దుర్యోధనునికి తోచి, ఓరీ కర్ణుని పిలుచుకొని రమ్మని సేవకుని బంపెను. కర్ణుడు మిగుల స్నేహితుడు. తోడనే వచ్చెను. దుర్యోధనుడు కర్ణుని జూచి కర్ణా! నీవు ప్రాణములో నుండగనే నాకిట్టి దుర్దశ వచ్చెను అని దుఃఖించెను. అఖండ భూమండల చక్రవర్తి లోపల పోయి యిటుల దుఃఖించగా మిత్రుడా. ఏమి నేయు దును. సహాయము చేయవలయు ననియే యుంటిని. తాత అటుల చేసెను. నా ప్రతిజ్ఞ ప్రతిజ్ఞయే. భీష్ముడు యుద్ధరంగమున లేకుండిన నేను వచ్చెదను. వారిని యమపురికి బంపెద ను. నిన్ను సంతోషపరచెదను అని కర్ణుడనెను. మిత్రమా! అవృద్ధుని పోరమియక చేయు టెటుల? ఆయన యుండిన నీవు రావు. నీవు రాక జయము కలుగదు. దీ నికేమి చేయుదును అని దుర్యోధను డడుగగా, నీవు భీష్మునియొద్ద కేగి తాతా! పక్ష పాతము చేయుచున్నావు. రేపు సూర్యాస్తమయములోపల పాండవుల నేవురిని జంప వలయును. అటుల చేయకున్న అమరునాడు రణరంగమునకు రానీడను అని యే ర్పాటు చేయుము అని కర్ణుడు యుక్తి చెప్పెను. దుర్యోధనునికి మిగుల సంతోషమై క ర్ణునిచేయి పట్టుకొని అభినందించి పంపెను కర్ణుడు పోగనే దుర్యోధనుడు శకుని దు శ్శాసనుల నుద్దేశించి మీరును నాతోడ రావలయునని పిలిచెను. అందరు కడవరకును వచ్చె దమని వారనిరి. భీష్ముడు మధ్యాహ్నమునింసను దలచుచు స్వామీ; దుర్యోధనునియ న్నము తినినందున పాండవులను హింసించుచున్నాను. నామీద కోపగించక మరల రక్షింపుము అని భగవద్ధ్యానము చేయుచుండగా, మామ తమ్ములతోడ దుర్యోధనుడు పోయెను. భీ ష్మునిధ్యానము చెదరగా కన్ను తెరచి చూచి నాయనా! ఏమిటికి వచ్చితివి. అనెను. తాతా! ఏమియునా యుద్ధము చేయుదు వనుకొంటిని. మిగుల అన్యాయము చేయుచు న్నావు. ఇచ్చట అన్నధ్వంసముచేయుచు పాండవులతోడ పక్షపాతము కలిగియున్నా వు. యుద్ధము చేయుట [illegible] అనెను. భీష్ముడు ఒక్క బాణముచేత, వేలసంఖ్య గల జనులను రథ తురగములను పడవేయుచుండెను. [illegible] స్వర్గమునకు పంపుచుం డెను. అచట స్థలము చాలకపోగా [illegible] స్వర్గమునకు [illegible] యుండిన నిప్పుడు కొందరిని [illegible] [illegible]. [illegible]

ద్ధము చేయు భీష్ముని అన్యాయయుద్ధము చేయుచున్నావని దుర్యోధను డనగా అయ్యో యీపాపికై పాండవులను పార్థసారథిని హింసించుచున్నానే. నన్ను యిటు లనుచున్నాడే అని భీష్ము డనుకొని నాయనా నేను ధర్మయుద్ధము చేయుచున్నానో అధర్మయుద్ధము చేయుచున్నానో సర్వేశ్వరునికి తెలియవలయును. నావలన నీ కేమి కావలయునో చెప్పుము అనెను. శకుని దుశ్శాసనులు కానిమ్ము చెప్పుము అనిరి. రేపు సూర్యాస్తమయములోపల పాండవుల నేవురిని జంపవలయునని దుర్యోధను డనగా భీష్ముకు యోచించి అటులే చేసెదనని చెప్పెను. పాండవులను యిన్నిదినములు కాపాడిన స్వామియే కాపాడును అనుకొని దుర్యోధనా అటులే కానిమ్ము అనెను. సరి యిక పోదమని దుర్యోధనుడు పోవుచుండెను. వాడు ద్వారముయొద్దకు పోగా అణువులో నణువై మహాత్తుకు మహాత్తు అయి యుండు స్వామికి యోచన కలిగెను. అయ్యో భీష్మునిప్రతిజ్ఞ అబద్ధము కారాదు. ఆయనమాట నిజ మయినయెడల పాండవులు మృతు లగుదురు అని తలచి భగవద్గీత 9 అధ్యా॥ 22 శ్లోక మటుల తనభక్తులయోగక్షేమములను వహించు స్వామి దుర్యోధనుని మనసును త్రిప్పెను. పోవుచుండిన దుర్యోధనుడు మరల భీష్మునియొద్దకు వచ్చి తాతా రేపు వారిని చంపకున్న అస్త్రమును క్రింద పెట్టవలయును అనెను. భీష్ము డామాట విని అహా నేను సత్యసంధుడను. పాండవులను చంపుటకు సమ్మతించితిని. వీడు ఊరక పోరాదా. మరల వచ్చి యిటు లడుగుచున్నాడు. ఇది భగవత్ప్రేరణయేను అని యనుకొనెను. దుర్యోధనుడు దుర్బుద్ధిగాన తాతా! చంపిన సరే. లేకున్న కర్ణుడు చంపును అని సంతోషముతో పోయెను. శత్రువుల రహస్యము లారయుటకై భిక్షుకునిరీతి తిరుగుచుండిన చారు డొకడు యీసంగతి తెలిసి కృష్ణునియొద్దకు యేడ్చుచు పోయెను. స్వామి అపుడే గుర్రములను విప్పి ఉడుపులు తీసి దేహము తుడుచుకొని విశ్రమించెను. స్వామీ రేపు పాండవులను చంపుటకుల భీష్ములు చెప్పిరని యేడ్చుచు చారుడు చెప్పగా విని స్వామి నవ్వెను. కృష్ణా యేదైన ఉపాయము చేయుమని చారు డనగా భీష్ముడు చెప్పియుండగా నే నేమి చేయగలను. పోయినకు మూడవనాడే నాప్రతిజ్ఞ వదలి చక్రము పట్టితిని. అది వ్యర్థ మాయెను. ఇంతలో మరల అటుల చేసిన యిదేమి కార్య మనరా. వారిని కాపాడుటకు యెవరు చెప్పవలయునా. ఇదివరలో కాపాడలేదా. ఇది గొప్ప సంగతి గాన [illegible] చెప్పవలె అని కృష్ణు డనెను. స్వామి చేసిన ఆర్భాటమును చూచి యీయనవలన [illegible] తలచి చారుడు యేడ్చుచు పోయి, మహారాజా రేపు సూర్యాస్తమయములోపల [illegible] చంపునటుల తాత చెప్పెను అనెను. కృష్ణునితో చెప్పలేదాయని ధర్మ[illegible]గా ఆయనకు [illegible] తోచుచున్నదని చారు డనెను. ఓరీ నీ వేమి చెప్పితివో [illegible] రమ్మని ధర్మరా జనెను. అంతర్యామి గాన స్వామి తానే వచ్చెను. అంతర్యామి యగు కృష్ణమూర్తి తన్ను పిలువనంపుచుండిన ధర్మరాజుయొద్దకు

వచ్చి బావా! తాత నీరోపురిని సంహరించునటనే యని దుఃఖించి క్రిందపడెను. ని
వు కాపాడవాడవని ధర్మరాజనగా అయ్యో, మిమ్ముల గాపాడుటకు చెప్పవల
యునా. నేను మీబంధుడను సారథిని సేవకుడనుకదా అని స్వామి చెప్పెను. కృష్ణా!
నిమవిదా యితరులు లేరు ఏదుపాయము చేతనైనను కాపాడుము అని ధర్మరాజన
గా బావా! నే నేమి చేయుదును. మీ గతుల చెప్పను చెప్పను నాకు దుఃఖము అధిక
ముగ వచ్చుచున్నది అని స్వామి అనెను. చంపెద ననినవాడు భీష్ముడు. చంపబడ
దగినవారు పాండవులు. చంపించుటయూ తప్పించుటయూ. స్వామికి యెటుల బో
వుటకును కష్టముగ నుండెను. భీష్ముని మాట తప్పదు. నావలన కాదని స్వామి చెప్పె
ను. ఇక చచ్చుట నిజము అని తలచి ధర్మరాజు తమ్ములను తమ్ముల పెండ్లాడిన ద్రౌపది
ని పిలిపించెను. రాత్రివేళ పిలిపించు టేల యని ఆమె దిగులొంది వచ్చెను. ధర్మరాజు
సంగతి చెప్పగా వారందరును యేడ్చిరి. కృష్ణునితో చెప్పితిరా యని వా రడుగగా
చెప్పితిని. స్తుతించితిని. ఇదివరలో కాపాడలేదా యనెను అని ధర్మరాజు చెప్పెను.
మీ సంగతి అటు లుండనిండు. పూర్వము వస్త్రము లిచ్చి నన్ను కాపాడెను. దూర్వా
సుడు భంగపరచుటకు రాగా అతనినే భంగపరచెను. కాన నాయం దాయనకు అను
గ్రహ మున్నది. నే నడిగెదనని ద్రౌపది యనగా అడుగుమని వా రనిరి. కృష్ణమూర్తి
వస్త్రము-పరచుకొని పరుండి యేడ్చుచుండుటను ద్రౌపది చూచి తన భర్తల ప్రాణము
ల గాచుట కీతనకు వలనుకాదనుకొనెను. ఐనను కృష్ణుడు బాంధవు డగుటచేత అ
డుగ దలచెను. ద్రౌ.— కృష్ణా! యేమి సంగతి. కృ.— అమ్మా! యేమి సేయుదును. రే
పు పాండవు లేవురును మృతినొందుదురు. నీ ముఖ మెటుల చూతును. ద్రౌ.— కృష్ణా!
యింతియంతియును నటన. కృ.— ఇదివరలో నెన్ని యాపదలు వచ్చియుండలేదు. అప్పుడు
పగులు దిరుచు వచ్చి కాపాడియుండలేదా. ద్రౌ.— నీవే యిటుల చెప్పిన నిమ్మకు గతి
యెవరు? కృ.— అమ్మా! యిది గొప్పసంగతి. 'మమ ప్రాణాహి పాండవాః' అన్నవా
డను కదా. ఇది అసాధ్యకార్యము. ద్రౌ.— కృష్ణా! నాతల వ్రాత యెటులనో, భగవత్సం
కల్ప మెటులనో. నీ విటు లంటివి. ఏదైన త్రోవ చూచుచూ, కృ.— అదేమి మరల మర
ల చెప్పుచున్నావు. మాట ఒకటియే కదా. నీ ముఖ మెటుల చూతునని నే నుం
డగా నన్నిటు లడుగుచున్నావు. మహానుభావుడు దేవుడు. అతనిమాట తప్పదా. చెప్పిన వ
ద్దువా. ద్రౌ.— కృష్ణా! వలనుకాదనుచున్నావు. రేపు నాపతులు [illegible]
గుదురా. కృ.— అగుదురు. ద్రౌ.— కృష్ణా! నీవే శరణము. కాపాడుమని [illegible]
తేకున్నది. వారి నేపురిని బోగొట్టుకొని యెటుల సహింతును. కృ.— [illegible]
సహించుచు నిన్ను బాధి యెటుల సహింతును. ద్రౌ.— నాయ నేపు [illegible]
అగదా మృతినొందుదురు. నే నిల్లోపలనే ప్రాణత్యాగము చేయుదును కాని. కృ.— మది
మంచి యోచన. ద్రౌ.— అటుల [illegible]

అట్టిసంగతి. నీవు పరపత్ని యగుటచేత అగ్నిప్రవేశము చేయుము. పాంచాలి – కృష్ణా ప
గటివేళ అగ్నిప్రవేశము చేయుటకు వీ లుండదు. అధికారులు పట్టుకొందురు. ఆకార్య
ము రాత్రివేళ చేయవలసియుండును. అందుచేత నీవు నాతోడ వచ్చి ఆకార్యము చే
యించుము. కృ.— ఆ కార్యము నాచేత యగునది. అటులే చేసెదను. పాం.— నేను
నిర్భాగ్యను. ఆకార్యము చెయించుము. కృ.— ఆహా అటులే చేయించెదను. పాం.— కృ
ష్ణా! కాపాడుటకు నీవలన కాదా. కృ.— నావలన సాధ్యమగు కార్యముగ నుండిన అ
గ్నిప్రవేశ మొనరింపు మందునా. ఆదుఃఖ మనుభవించుటకింటెను, యిది మేలని యుంట
ని. తోడ రమ్మనిన వచ్చెద నంటిని అంతయేకాని నావలన సాధ్యము కాదు అని కృ
ష్ణమూర్తి పాంచాలితో చెప్పి భీష్ముడును పాండవులును భక్తు లగుటచేత భీష్మునిమా
టకు గౌరవము కలిగించినటులను పాండవులను కాపాడినటులను యుండవలయునని త్రి
మపడెను. అర్ధరాత్రి సమయమున ద్రౌపదిని పిలుచుకొని గుడారమునుండి బయలుదేరె
ను. అటుల పోవుచు, కృ.— ద్రౌపదీ నేను నీతోడ వచ్చిన నీ వెవరని యందురు. నేను
సంశయింపదగువాడను. సేనలు పట్టుకొందురు. ఇది ఆత్మహత్యసంగతి గాన గూఢ
మార్గమున పోవలయును. పాం.— కృష్ణా! అటులే పోదము. ఎటులైనను నన్ను అగ్నిప్ర
వేశము చేయింపుము. కృ— అమ్మా యీప్రదేశము రాళ్ళు ముండ్లు మొదలగువాని
తో నిండియున్నది. జాగ్రతగ నమ్మ అని స్వామి చెప్పెను. మహాశూరులభార్య యగు
పాంచాలి స్వామి యుండియు పల్లములు ముండ్లలో నడుచుచు పోయి కృష్ణా! నడువ
జాల ననెను. స్వామి సంకల్పించగా రెండు పాదరక్షలు వచ్చెను. అమ్మా వీని తొడి
గొనుమని స్వామి చెప్పగా చేతకాకున్నదే యని పాంచాలి యనెను. స్వామి తన యె
డమ చేతితో ఆమెపాదములు పట్టుకొని కుడిచేతితో పాదరక్షలు తొడిగెను. అటుల
తొడిగి జనసంచారము లేని ప్రదేశమున పిలుచుకొని పోయి భీష్మునిగుడారము వాకిట
నిలిపెను. అచట నిలిపి యిచట అంత భయము లేదనెను. భగవద్గీత 7 అధ్యా॥ 14
శ్లోక మటుల మాయను కప్పెను. ఆప్రదేశ మొక ఆశ్రమముగను భీష్ముడు ఋషివలె
ను అచట నుండిన సేనలు భగవద్గీతను పారాయణము చేయుచుండినవారివలెను భగవ
త్సంకల్పమున నేర్పడెను. పాంచాలి దీనిని చూచి కృష్ణా! యిదే మనెను. ఆశ్రమమని
స్వామి చెప్పగా యిచట యెవరున్నారని ఆమె అడిగెను. ఒక ఋషి యున్నారు నీ
వు లోపల పొమ్మా. పోయి, అచట నుండు ఋషికి ప్రదక్షిణ నమస్కారములు చే
యుము. నీవు పోవునపుడు నిన్ను యెవరును అడ్డగించరు. నమస్కరించి అయ్యవారియొక్క
ఆశీర్వాదమును పొందుము. మంచి కాలముండిన నీ భర్తలు బ్రతుకుదురు అని స్వామి
చెప్పెను. స్వామి పాంచాలి కాళ్ళ చెప్పులు తీయించి ఆశ్రమప్రదేశ మగుటచేత క్రిం
ద నుంచవలె. వానిని మూట కట్టి తన శిరమున ధరించియుండెను. పాంచాలి లోపల పో
వుచుండగా స్వామియున్న చెంత నుండెను. నీ వెవరవని అచటివారు అడుగగా ఆ [illegible]

తరుణశిష్య పరిచారకుడ నని స్వామి చెప్పెను. ఆమె పోవచ్చును. నీవలె మాట నెత్తికొని యుండువాడు పోకూడదు అని అచటివా రనిరి. నే వాడెవ్వడ పోదలపలేదని స్వామి వారితో చెప్పి ఆశ్రమద్వారమున నిలిచి అమ్మా! లోపల పొమ్మా. ఋషి ఆశీర్వదించిన నీభర్తలు బ్రతుకుదురు. లేకున్న అగ్నిని ప్రవేశ్చెదను. నీ వందు పడవచ్చును అనెను. భీష్ముడు సేనాపతి యగుటచేత వారిని కాపాడుటకై సేనలు నిలిచియుండెను. దుర్యోధనుని తమ్ముడగు వికర్ణుడు తల వంచియుండెను. పతివ్రత లోపల పోవుచున్నది. పోనిమ్మని అనుకొనెను. కృష్ణా! వీరియన్నము తినినందున పాండవులను హింసించుచున్నాను. మన్నింపుము అని భీష్ముడు కన్నులు మూసికొని హృదయాకాశమున స్వామిని నుంచుకొని దలంచుచుండెను. స్వామిమాయచేత పాంచాలి భీష్మాచార్యుల నొక ఋషి యని భావించి స్వామీ! యీయన మంచి ఋషిగ నున్నాడు. ఆశీర్వదింపరాదా యనుకొనెను. భగవత్ప్రేరణచేత యోగనిష్ఠలో నుండిన భీష్ములు కన్నులు తెరచి చూడగా పాంచాలి నమస్కారము చేసెను. ఆయన 'దీర్ఘసుమంగళీ భవ' యనెను. ఆహా కృష్ణుడు నన్నిచటికి పిలుచుకొని వచ్చి పెద్దలయొద్ద ఆశీర్వాదము పొందునటుల చేసెను. కృష్ణునికి నామీదను మాయెడ కృపయే. ఈయనమాట తప్పునా. తప్పదుకదా యని యోచించుచు నిలిచెను. అమ్మా! ఆశీర్వదించగా పోక యోచించుచు నిలుచుచున్నావేల అని భీష్ము డడుగగా ఆశీర్వాదము లభించెను. అది అటులే జరుగవలయునని నిలిచితి నని పాంచాలి యనెను. అమ్మా! నేను మనఃపూర్వకముగ చెప్పగా తప్పునా. సత్యము సత్యము సత్యము అని భగవన్మాయచేత భీష్ము డనెను. అంతవరకు కప్పియుండిన మాయను స్వామి తీయ నారంభించగా భీష్మునికి యోచన కలిగెను. ఆమె యోచించగా సంగతి యేమి యని అడుగక సత్యము సత్యము సత్య మంటిని అని తలచి అమ్మా! నీవెవరవని యడిగెను. నేను పేరు చెప్పుకొనినయెడల నేను అను అహంకారముగ నుండుననియు పాండవుల భార్య అనిన వారిని ప్రశంసించినటు లగుననియు తలచి పాండవులు నాభర్త లనెను. ఏ పాండవులని భీష్మాచార్యు లడుగగా 'మమ ప్రాణాహి' యని స్వామి యేపాండవులను చెప్పెనో ఆ కృష్ణప్రాణభూతు లైన పాండవుల భార్యను అని పాంచాలి యనెను. అమ్మా! నీవు ద్రౌపదివా యని భీష్ముడు చూడగా స్వామి మాయను తీసెను. పాంచాలీ! యనెను. ఆ నేను పాంచాలి యనుచున్నారే. అంత స్వంతవారా యని తలచి మీ రెవరని పాంచాలి యడుగగా స్వామి మాయను తీసెను. భీష్ముడని ఆమెకు తెలిసెను. పాంచాలీ యని ఆయన పిలువగా తాతా యని ఆమె పిలిచెను. పాంచాలీ రాత్రివేళ రణరంగములో అనేకసేన లుండ నీ చోటికి వచ్చుటకు అగునా. కృష్ణుడు వచ్చినాడా యని భీష్ము డడుగగా, వచ్చినాడని ఆమె చెప్పెను. ఎచట నున్నాడని భీష్ము డడుగగా కావలివాడు అతని విడువలేదని ఆమె చెప్పెను. ఆహా! తనకు ప్రాణములైన పాండవులను సంహరించెద ననిన పాపిని చూడరాదని తల

చి వాకిట నున్నాడా? ఆయన నావాకిట నిలిచినపాపమునుకూడ నేను మోయవలె నా అని భీష్ముడు పొరలి పొరలి యేడ్చెను. ఈయన బ్రతికిన చాలునని పాంచాలి తోచెను. ఈ ముసలివాని కెంత ధైర్యము. వీనిముఖము చూడరాదని వాకిట నిలుచుచు న్నావా అని స్వామితో బల్కుకొని, పాంచాలీ అతడు వాకిట నున్నాడా? చూచె దవా? నిజమా యని అడిగి ఆమెతోడ వాకిటికి వచ్చెను. ఆయన తన సర్వస్వము పో యినటుల అల్లాడెను. వీరు వచ్చుట విశ్వనికి సేనలకు తెలియదు. భీష్మాచార్యులు ద్రౌపదితోడ గుడారద్వారమువకువచ్చి చూడగా కృష్ణమూర్తి పాదరక్షలమూట మో యుచుండు సేవకుడై దర్శనమిచ్చెను. ఆశ్రయించిన భక్తులను గాపాడుటకు అట్టికార్య మునే సెను. భీష్ముడు ఏమమ్మా పనివాని నూపుచున్నావనగా తాతా అబద్ధము చెప్ప దునాయని పాంచాలి అనెను. భీష్ముడుకన్నులు తుడుచుకొని చూడగా స్వామి భృ త్యునివలె కనుపడెను. ఏమమ్మాయనగా కోటిమన్మథాకృతియై జ్ఞానానంద స్వరూ పుడై యున్నాడే యని పాంచాలి చెప్పెను. సేవకుడుగనే యున్నాడేయని భీష్ముడ నగా మీసన్నిధానమున అబద్ధము చెప్పుదునా. ఇది కష్టసమయము. అటులచెప్పదుగా సత్యమని మున్మాకు చెప్పుచున్నాను. బాగుగ చూడుడని పాంచాలి చెప్పగా భీష్ము డు చూచెను. స్వామి అటులె కనుపడెను. ఓహో యీమె అనృతము లాడదు. నేను రేపు పాండవులను చంపుదునని తనరూపు మాపకున్నాడు అని తలచి భీష్ముడిటుల ప్రార్థించెను. దేవా దయాకరా నేను పాపిని. అపరాధిని. నీవు భక్తవత్సలుడవు. నీ యందుండు కరుణ యను వస్తువుయెక్కడ అని చూడగా కృష్ణుడటులే యుండెను కృష్ణా సహింపను. నీరూపు చూడకున్న కూర్చుండలేను. నీవు తాతాయని పిలువకున్న సహింపను. అపరాధమును క్షమింపుము ఇప్పుడు నానునోబుచ్చ. లెక్కటికో పోయియున్నవి. కృష్ణా నీవు తాతా యని పిలుచుచుంటివే ఆమాటలే చెవు లందున్నవి. అని ప్రార్థించి కృష్ణరూపము చూడలేక పాంచాలీ యెంత తడవు స్తుతించినను అటులే కనుపడుచున్నాడు. ఈయనయేనా కృష్ణమూర్తి యని భీష్ముడడుగ్గగా తాతా శపథపూర్వకముగ చెప్పుచున్నానని పాంచాలి యనెను. కృష్ణా భావనచేత నీవుగ తోచుచున్నావుగా చూడగా కనుపడకున్నావు దీనబంధు దయానిధి దయాసింధు వనుకొంటిని. ఆధియందేయును అబద్ధమా డెను. నేనేమో పాండవులను సంహరించెద నంటినట. అందుకా యింతకోపము. నీవు ఉన్నావు. కావాడుదువనికదా అటులంటిని. కృష్ణా నేను ప్రతిజ్ఞచేసితిని. పాండ వుల గాపాడ దీక్షవహించియుండు నీకు భయమా. నీమాటలంతయు కపటము. ప్రాం దవబంధునట. కోపము వచ్చెనట అని భీష్ముడు అనేకవిధముల స్తుతించి నమ్మి చూడ గా కృష్ణుడదేవిధముగ కనుపడెను. భీష్ముడు మిగుల చింతనొంది ప్రాయోపవేశము చేసెను. సేవ యిచ్చిన పరి. లేకున్న బ్రతుకను అనితలచి గుడ్డపరచుకొని పరుండెకా పాంధు

తన రూపమును చూపెను. స్వామి దర్శనమాయెగా భీష్ముడు గాఢాలింగనము చేసి కొని కృష్ణా యని సాగిలబడి మ్రొక్కెను. భక్తిరసముతోను ఆనందాశ్రులతోను రెండు పాదములపై శిరము నుంచెను. అభిషేకము చేయగోరి ఆనంద బాష్పములతో చేసెను. పాదములను కన్నులనద్దుకొని శిరమున నుంచుకొనెను. అపుడు వారికి యీ సంభాషణ జరిగెను. కృ.— తాతా ప్రాణము విడుతునంటివే. నా రూపమును జూపితిని. భీ.— కృష్ణా నీ శిరమున ధరించునదేమి కృ.— అదియంతయు మీకేల. భీ.— చెప్పుము. భక్తి పురస్సరముగ మోయుచున్నావు. అదేమి. కృ.— పాండవుల జంపుటకుల నీవు ప్రతిజ్ఞ చేసితివి. కావున నీవలననే కానిమ్మని పాంచాలిని నీ పాదముల బడ వేసితిని. వచ్చునప్పుడు మార్గము ముండ్లు మొదలగువానితో నిండియుండగా నా మెకు పాదరక్ష లిచ్చితిని. ఇది గొప్పవో టగుటచేత దానిని శిరమున ధరించితిని (సర్వగంధః సర్వరసః అని వేదములు శిరమున ధరించుచుండగా అట్టివాడు యిటులచేసెనే యనితలచి) భీ.— నాయనా ఆమాట నిటు తెమ్ము. కృ.— తాతా దాని మీరు తాకరాదు. కృష్ణు డిటుల చెప్పగా వేదవేద్యుడవు నీవు తాకగా నేను తాకరాదా యని భీష్ముడు బలవంతముగ దాని తీసికొని పాదుకలను కన్నద్దు కొనెను. ఇటుల కృష్ణుడు బహుగౌరవము చేయుగా పాంచాలి సిగ్గుచేత తలవంచి యుండెను. దయచేయవలయునని చెప్పి భీష్ముడు స్వామిని పిలుచుకొనిపోయి పూజించి అమ్మా నీకేమి కావలయునని పాంచాలిని అడిగెను. పాం.— తాతా నా భర్తలను చంపరాదు. భీ.— కృష్ణా పారబడి అపరాధ మొనర్చితిని. మన్నింపుము. ఏమి కావల యునో కోరుము. కృ.— నీ విదివరకు చెప్పినది తప్పలేదు. కావున ప్రతిజ్ఞ తప్పరాదు. భీ.— కృష్ణా నీమాటప్రకారము చంపుదునా పాంచాలిమాటప్రకారము చంపకుందు నా. నాకు సందేహ మగుచున్నది. తోచకున్నది. నీవు మాయచేసి యీమెను పిలుచు కొనివచ్చి నాచేత ఆశీర్వదింపజేసి యిటుల సంకటపెట్టుచున్నావు. కృ.— తాతా దుర్యోధను డేమి అడిగెనో తెలుపుము. భీ.— నేను అధర్మయుద్ధ మొనరించుచున్నా నని వాడనెను. అందుచేత నాకు కోపమువచ్చి నాగౌరవమును కాపాడుకొనుటకై పాండవులను చంపెద నంటిని. కాన చంపవలదా. కృ.— తాతా సంగతి కడదాక చెప్పుము. భీ.— పాండవులను చంపకున్న శస్త్రమును క్రిందపెట్టవలయునని వా డనెను. కృ.— అటుల చేయుము. భీ.— కృష్ణా అది మంచియోచనయే. కృ.— నేనుకదా వానికి అట్టిబుద్ధి పుట్టించితిని. భక్తుల యోగక్షేమములు నావి యంటినికదా. (యని కృష్ణుడనగా భీష్ముడతని నాలింగనము చేసికొనెను.) కృ.— తాతా మన మిటు లను కొంటిమి. సాధ్యమైనంతవరకు యుద్ధము చేసెదను. కాకున్న శస్త్రము క్రింద పెట్టెదననికదా చెప్పితిరి. యుద్ధముచేయును వారిని చంపను అనిన వాడు వినడు. భీ.— యుద్ధముచేసిన నిర్వంచనగ చేయవలయును. అటు లగుటచేత శిఖండిని రప్పించిన

యుద్ధముచేయను. కృ.- తాతా అటులే చేయుదుము. భీ.- భగవద్గీత 1 అధ్యా 46 శ్లోకమటుల శిఖండ్రిరాగా నేను నిరాయుధుడనైయుందును. అర్జునుడు శస్త్రపాణియై బాణములను వేయనిమ్ము. వానితో చెప్పుము. బాణమును క్రిందపెట్టినాడని విడువరాదు. నేను రణరంగములో శస్త్రములు పట్టి పోవలయునేగాని యింటికి పోరాదు. కావున వాడు వేయనిమ్ము. వానికి గౌరవము. నాకును గౌరవము. మరియొకడు వేయరాదు అని భీష్ముడనెను. పోయెద మని చెప్పి కృష్ణుడును కృష్ణయు (పాంచాలియు) పోయిరి.

---

(6౨) శరతల్పశయనము

పదియవ దినము యుద్ధము.

పాంచాలి కృష్ణదర్శన మాయెనని భీష్మాచార్యులు ధ్యానయోగములో నుండగా దుర్యోధనుడు వచ్చి యేమి తాతా అనెను. అవును సిద్ధుడనై యున్నాను. తప్పదునాయని భీష్ముడనెను. మీరుచెప్పిన మాటను గమనింపుడని దుర్యోధను డనగా నాయనా పెద్దకార్యము చేయుమంటివి. అది పొరబాటు. పాండవులను చంపవలయునని నీవు అడిగితివి. నేను ఒప్పితిని. పనిచేసెదను. అర్జునునిమాత్రము చంపుటకు కాదు. జయించుటకును కాదు. ఏలననగా పదునాలుగులోకములను కాపాడుస్వామి వాని కాపాడుచున్నాడు. నేను యుద్ధము చేసెదను. నీవు ఒకకార్యము చేయుము. శిఖండియున్నాడు. నీవు నాకు సేనాధిపత్యము నిచ్చినప్పుడే పాండవులను చంపననియు శిఖండ్రియెదురుపడిన యుద్ధము చేయుననియు చెప్పియుంటిని. నీతమ్ముడు దుశ్శాసను డున్నాడు. మీరు శూరులు. వాడు నాయెదురుగ రాకుండునటుల చేయుడు అని భీష్ముడనెను. తాతా యిది యేమి. మేము సోదరులము అనేకులున్నాము. వాని రానీయక చేసెదము అని దుర్యోధను డనెను. యుద్ధమారంభమాయెను.దుర్యోధనుడు పోగా భీష్మాచార్యులు చతురంగ బలములతోడ రణరంగములో నిలిచెను. యుద్ధ మారంభము కాగనే దుర్యోధనుడు దుశ్శాసనుని పిలిచి దుశ్శాసనా నేడు యిన్నిదినములవలె యుద్ధము చేయరాదు. శిఖండ్రి తాతకంట బడరాదు. మీరటుల చేయవలయును అని తెలిపెను.శిఖండ్రి చేతకానివాడు. మేమందరమును ఉండగా యెటుల వచ్చును. వానివలన కానేరదు అని దుశ్శాసను డనగా అర్జునుడు వాని తాతముందు నిలుపును.నలుగురును చేరి బాణములు వేయుదురు. తాత పోవును జాగ్రత అని దుర్యోధను డనెను. పాండవసేన యీమాటలు వినెను. ఓరీ ధృష్టద్యుమ్నా దుశ్శాసనుడు ఉన్నాడని తలపకుము. శిఖండిని భీష్మాచార్యులయెదుట నిలుపవలయును. భయపడకుము నేనున్నాను అని అర్జునుడనెను. ఇటుల అనుకొని యుద్ధముచేసిరి. రెండుసైన్యములును చేరెను. వాద్యములు ఘోషించెను. ఉభయసైన్యముల

ఘోష సముద్రముఘోషగానుండెను. పరమ ఆగ్రహులై అనేక ద్వంద్వ సంకుల యుద్ధములు చేసిరి. యుద్ధమటుల జరుగుచుండెను. స్వామి సర్వత్ర నున్నాడు. రథములో ను ఉన్నాడుకదా. శిఖండినిచూచి ఓరీ సరిగా వచ్చుచుండుము అనెను. స్వామియు అర్జునుడును ఉండగా వాని చంపుటకు యెవరికిసాధ్యమగును. వాడును బాణములు వేయుచుండెను. యుద్ధము బహుదూరము జరిగెను. మధ్యాహ్నమాయెను. ఎండవేగము తగ్గుచుండెను అర్జునా సూర్యాస్తమయమైనటులైన భీష్మాచార్యుల ప్రతిజ్ఞ తప్పును అని కృష్ణమూర్తి రథమునకు కట్టియుండిన గుర్రములను తట్టగా నవి తోలగెను. కృష్ణుని ఆజ్ఞానుసారముగ అర్జునుని రథమునకు వెనుక దాగియుండిన శిఖండి ముందుకు వచ్చి త్వర త్వరగ బాణములు వేసెను. శిఖండి యెంతటివాడు. భీష్మాచార్యులను చూచుటకగునా. కానిమ్ము. నే నున్నాను భయపడకుము అని అర్జును డనుచుండెను. ఇటుల యుద్ధము జరుగుచుండెను. పాండవులను చంపునటులను, లేకున్న శస్త్రమును క్రిందపెట్టునటులను, శిఖండివచ్చిన యుద్ధము చేయననియు భీష్మాచార్యులు చెప్పియుండిరి. పాండవులను జయించుటకు వలనుకాదు. వారు నేను పెంచినబిడ్డలు. శస్త్రమును క్రిందపెట్టెదను అని తలచి భీష్మాచార్యులు దుర్యోధనా శస్త్రమును క్రిందపెట్టితి ననెను. పాండవులను కాపాడితివని స్వామి అనెను. భీష్మాచార్యుల మనసునకు శిఖండి కారణము కావలసియుండుటచేత వాడు బాణములు వేయ నారంభించెను. ఓరీ నీచేతతో రెండు బాణములు వేయుము. పిమ్మట నేను వేసెదను అని అర్జును డనెను. తొమ్మిదిబాణములువేసి భీష్ముని రొమ్మును భేదించెను. అర్జునుని బాణములు పోయి భేదించగా యేమిరా తండ్రీ నీవు బాణములు వేసితివా. తాతయని పుష్పములు వేసితివాయని భీష్మాచార్యు లనిరి. పేరుకు శిఖండిచేత రెండుబాణములను వేయించి అతని తొలగించి అర్జునుడు త్వరత్వరగ బాణములు వేసెను. శిఖండి వేయుచున్నాడా అర్జునుడు వేయుచున్నాడాయని తెలియలేదు. శిఖండి బాణము యిటులుండునా అర్జునుని బాణములే యని భీష్ము డనుకొనెను. ఓరీ శిఖండీ తాత శస్త్రమును క్రిందపెట్టుటకై నిన్ను వేయుమంటిని చాలును తొలగుము అని సరియైనజత అర్జునుడు భీష్ముకు చేరిరి. అని సంజయుడు చెప్పెను. నీవారును పాండవులును అనెను. సంజయుడు అటు లనువా యనిన ధృతరాష్ట్రుడు భగవద్గీత 1 అధ్యా 1 శ్లోకమున మామకాః (మావారును) పాండవాః (పాండవులును) అని చెప్పెనుకదా కావున సంజయు డటు అనెను. అంద రును చేరి అర్జునుని ధ్వంసము చేయవలయునని బాణములు వేయుచుండిరి. అర్జునుని జయించవలయునని ప్రయత్నించిరి. ధృతరాష్ట్రమహారాజా గమనింపుము. అర్జునుడు భీష్ముని పాదాది కేశపర్యంతము బాణములు నిండించెను. భీష్మాచార్యులు తూర్పు తలగా రథములోనుండి క్రిందపడెను. అందరును హా యని యేడ్చిరి. పాండవులను యేడ్చిరి. వారిని కాపాడినవాడుకద. బాణములతోడ పడెను కావున వీరిరి

రము భూమికి తాకలేదు. అర్జునుడు పరుగెత్తిపోయి బాణములను పడకగ చేసెను. భీష్ములు దానిపై పరుండిరి. (అనగా, శరతల్పములో శయనించిరి.) ఓరీ ఒక దిండును తెమ్మని వారనగా దుర్యోధనాదులు పోయి దిండ్లు తెచ్చిరి. అర్జునా తండ్రీ పడకకు తగు దిండ్లు తేలేదని భీష్మాచార్యు లనిరి. వారు వీరశయ్యమీద శయనించి యుండగా శిరస్సు వ్రేలాడుచుండెను. అర్జునుడు మూడుబాణము లిచ్చి తలను యెత్తెను. దుర్యోధనాదులు చూచిరి. ఊరక అర్జునుని చంపుము చంపుము చున్నారే వాని జంపనగునా. ఈ సమయములో యీదిండా. వాని నడిగితినా. తెలిసి చేసెనేయని భీష్మాచార్యు డనెను. భీష్మాచార్యుడు తొమ్మిదిదినములు క్రొత్త క్రొత్తరీతులుగ యుద్ధముచేసి పదియవనాడు యుద్ధము చేయునపుడు సూర్యుడు పైకి వచ్చెను. తన ధ్వజములో గురుతుఅయిన తాటివృక్షమును నిలిపెను. కాపులకు వర్షాకాలమనిన నెటుల సంతోషమో అటుల యుద్ధమనిన అర్జునునికి సంతోషము. క్షత్రియునికి శస్త్రములచేత మరణము కలుగవలసియుండుటచేత అర్జునుడు సాయంత్రము వరకు బాణములు వేసెను. అల్లెత్రాటను బాణము తన్ను త్రోసెనని దానిని బహు దూరము త్రోసెనో అని తోచుచుండెను. భీష్మాచార్యులు లోకవ్యవహారము మరచి పరమసత్వములోనుండి తన స్వరూపమును దలచి నేను అష్టవసువులలో నొకడను కదా. పోవలయును అని తలచి నాకు స్వచ్ఛందమరణము (కోరినపుడు మృతినొందుట) ఉన్నదికావున నిపుడే పోదునా. లేక కొంచెము సహించి ఉత్తరాయణములో పోదునా అని యోచించెను. ఈసంగతి గంగకు తెలిసి ఉత్తరాయణములో రమ్మని మహర్షులతో చెప్పిపంపెను. హంసరూపములోపోయి చెప్పుడని పంపెను. దేవదుందుభులు ఘోషించిరి. పుష్పవృష్టి అయెను. భీష్ముడు ఉపనిషద్వాక్యములను నోట చెప్పుచుండెను. హే హంసరూపులారా దుర్యోధనుడు రమ్మనిన యుద్ధము చేయుదు నేమో యని తలపకుడు. ఉత్తరాయణమునకై ఎదురుచూచుచు ఉన్నానని చెప్పెను. ఏమికార్యము. పరశురాముని శిష్యుడైయుండి వారిని జయించెను అట్టివాడు (బాణస్యహి ప్రభవో మృత్యుః, ఇట్టివాని పోయెనని దేవతలు యేడ్చిరి. రంభాది అప్సరసలు వీరులు పోగా అమృతము నిచ్చి అనుభవింతురు. భీష్ముడు పడగా యీయన పడెనే క్రొత్త క్రొత్తగ వీరులను పంపుచుండెనే యని దుఃఖించిరి భీష్మాచార్యులు ఉత్తరాయణము పుట్టగనే వచ్చెదనని దేవతలతోను మహర్షులతోను చెప్పి వారిని పంపెను. ఆయనకు ప్రపంచవాసన నిలిచిపోయెను. మనసును పరమాత్మలో చేర్చెను. కులశేఖరులు దివివా భువివా అనెడు శ్లోకములో స్వామి నాకు 'దివియందైనను భువియందైనను నరకమునందైనను వాసము కలుగును గాక. చింతలేదు. శరత్కాల కమలములను తిరస్కరించుచున్నట్టి నీయొక్క పాదములను మరణకాలమునందును మిగుల స్మరింపుచుందును గాక అనిరి. అంతే నారాయణస్మృతిః అనిచెప్పియున్నారు. భగవద్గీత 8 అధ్యా॥

5 శ్లో. అంతకాలేపి అనిరి. భీష్మాచార్యులు యీ శాస్త్రార్థమును మనసులో నుంచి ధ్యానించిరి. మిగుల శ్రమజెందియున్నాడే యనిన స్వామిని తలచిన శ్రమ పోవును. శిఖరపల్లవ కరచరణసరోజే అను శ్లోకములో హరిని సరస్సుగ వర్ణించిరి. భీష్మాచార్యులు భగవంతుడను సరస్సులో దిగి శ్రమపరిహారము చేసికొనిరి. ఇరుపార్శ్వములవారును భీష్మాచార్యులను దర్శించుటకై వచ్చి, మరల దొరకువస్తువా యనుచు మాటిమాటికి నమస్కరించి ప్రదక్షిణముచేసి వీరినే తలచుచు గుడారములకు పోయిరి. మిగుల కావలసినవారు దుర్యోధనాదులు పాండవులు ఉండిరి. భగవంతుడును ఉండెను. ఆయన శరతల్పములో పరుండియుండెను. కన్నులు తెరచుచు స్వామిని చూచుచు కన్నులు మూయుచు సేవించుచు నుండెను. భగవద్గీత 2 అధ్యా॥ 62, 63 శ్లోకములలో విషయధ్యానము ఆత్మనాశము గావించునని చెప్పబడెను. అటులగాక కన్నులుమూసికొని కృష్ణధ్యానము చేయుచుండెను. కృష్ణా నీవు యుద్ధములో సారథ్యము చేయునపుడు మనుష్యులకై కొంచెము శ్రమచేత నీకు చెమటపట్టెను. నెత్తిలో చెమట మూర్ధకుంతలములు చెమటలో తడియుచుండెను. గుర్రముల కాలిక్రింది మన్ను ముఖములో చేరి బురదగ నుండెను. కృష్ణా నేను మహాపాపినిరా. భగవద్గీత 2 అధ్యా 23 శ్లోకములో, నైనంఛిందంతి శస్త్రాణి యని ఆత్మకు దేనిచేతను నాశము లేదని చెప్పియుండినను నన్ను బాధించినటుల మీపైని బాణములు వేసి శ్రమ పెట్టితినిరా. అపుడటుల చేసితిని పోనిమ్ము ఇపుడు రక్షించుము. కృష్ణా నిన్ను యిటుల చేయుము అటుల చేయుము అని దేనిని చెప్పుటకు నేను. సేనయోరుభయోర్మధ్యే రథంస్థాపయ మేచ్యుత, ఓ అచ్యుతా రెండు సేనలకు నడుమ సారథమును నిలుపుము అని అర్జునుడు చెప్పుచుండెను. నీవు దూరకే చూచుచుంటివే దుర్యోధనుని పక్కవారి సకలప్రాణుల జీవనాడులను యీడుచుకొనుచుంటివి. అది నాకు తెలిసెనురా. భగవద్గీత 1అధ్యా 20 శ్లో॥ అథవ్యవస్థితాన్ దృష్ట్వా అనినటుల యుద్ధముచేయననినవానికి భగవద్గీతను చెప్పి యుద్ధము చేయునటుల చేసితివిరా. తండ్రీ అది యంతయును అటుండనిమ్ము. మరియొక కార్యము చేసితివిరా. నీవు సామాన్య మనుష్యుడవా. నేనేనో ప్రతిజ్ఞ చేసితినే దానిని కాపాడవలయునని చక్రమును చేతికొని దిని భూమిని గడగడ వడకునటులచేసి పెద్ద మదముపట్టిన యేనుగును చంపుటకు సింహము వచ్చునటుల వచ్చితివే. అర్జునునిమీదగల వాత్సల్యమేమి. వచ్చునపుడు మీద వస్త్రమును వేసికొని రారాదా. ఉత్తరీయములేకయే వచ్చితివే. నన్ను గౌరవించుటకు, నాకు దర్శనమిచ్చుటకు వచ్చితివి. అట్టి నీ చరణారవిందములకు నమస్కారము. అర్జునునిమీదను నామీదను వాత్సల్యముంచి వచ్చితివే అని స్మరించెను. ఈశ్లోకములను తలచినట్లైన భిష్మునికివలె పుణ్యము కలుగును భీష్మాచార్యులు మనసులో యితరవస్తువులను తలక్షణి అన్నివాసనలను విడిచి స్వామిని మనసులో ఉంచుకొనెను. నిష్ఠాను మనుకొని దుర్యోధనాదులు రత్నములు చెక్కినబంగారు దిండులో నూనెను తెచ్చి పెట్టిరి. ఇది

వరకు దింపాయెను. నేను మానుషభావమును విడిచితిని. నేను భీష్మాచార్యులు కానే మీ యింటి బావిజలము త్రాగను అని భీష్మాచార్యు లనిరి పాలు కావలయునేమొ యని ఆవులను తెచ్చిరి. గోమయమనగా జలమనియు పాలనియు బాణమనియు భూమి యనియు అర్థములు. భీష్మాచార్యులు గోమయమను పదమును ప్రయోగించి యుండగ చెప్పిరి. నాకు పాలు వలదు. అగ్నివర్ణము గల బాణము వేసి భూమిలోనుండి జలము ను తేవలయును అని చెప్పిరి. ఉభయులకును తెలియలేదు. దుర్యోధనాదులు గోమయ మనగా ఆవుపేడ యని దాని తెచ్చిరి. భీష్మాచార్యులు అర్జునా యనెను. అర్జునుడు పర్జన్యాస్త్రమును వేసెను ప్రక్కన పాతాళగంగలోనుండి ధారగ జలము వచ్చి వారి నోట పడెను. దుర్యోధనా! జల మనగా నీ యింటిజలము తెచ్చితివి. ఆవులను తెప్పిం చితివి. ఆ మహాపురుషునికి అర్థము చెప్పితినా. సమయము చూచి తెచ్చెనే. ఆబుద్ధి మీ కున్నదా. ఆ బుద్ధికౌశలమే వేరు. నాకు దాహమా. ఎంతవరకు యేమేమి చేయుదురో చూతమని అడిగితిని. వాని జయింప నగునా. అర్జునితో సంధి చేసికొనిన మంచిది అ ని భీష్మాచార్యులు అనిరి. తాతా! యేమి చెప్పుచున్నారు. మీరు బాగుగ నుండినప్పుడే మీమాట వినలేదు, పోయినపుడు వినుదునా అని దుర్యోధను డనెను. ధృతరాష్ట్రమహా రాజా! ధర్మార్థకామము లున్నవి. వానికి సుచించెనా. ఆయువు తీరినవానికి మందు మంత్రము పట్టనియటుల వీనికి అబోధ పట్టలేదు. భీష్మాచార్యులు చెప్పవలసినది చెప్పి[illegible] ని చెప్పి కృష్ణుని ధ్యానించుచుండెను. ఉత్తరాయణమునకు ప్రతీక్షించుచుండెను. ఈ సంగతి కర్ణునికి తెలిసెను. ఇక యిట్టిశూరుని చూడలేమని తన విరుద్ధ అభిప్రాయమును విడిచి వేషమును విడిచి చూచుటకు వచ్చెను. పరమసారగ్రాహి గాన సంపూర్ణవిద్యాంగ లవాడు గాన చూడ వచ్చెను. నన్ను అర్ధరథుడని అనకుండిన నేను తమకు యెంతో స హాయముగ నుండనా. క్షమ లేకుండ చేయనా అని నమస్కరించెను. మీరు నన్ను అ వమానించితి రని హీనముగ మాటలాడితిని అని నమస్కరించెను. భీష్మాచార్యులు కర్ణుని దగ్గరకు పిలిచి నే నొకటి చెప్పెద. వినెదవా యనెను. ఇపుడు విననా యని కర్ణు డ నెను. నీవు నీ తల్లియైన కుంతికి కృష్ణునకు చెప్పగా వినలేదు. నాయెడ నీకు విశ్వాసము వా స్తవముగ నుండిన పాండవులతోడ చేరుము అని భీష్ముడు చెప్పెను. కర్ణుడు మిగుల దుఃఖించెను. తాతా! పాండవులతోడ చేరిన నేను క్షేమపడుదును. నాకు ఆ భాగ్యము లేదు, అర్జునునిచేత చావవలసియున్నది. దుర్యోధనుని అన్నము భుజించితిని. అంతమాత్రమే కాదు. దుర్యోధనుని అఖండరాజ్యమును నాతండ్రిసొత్తువలె అనుభవించితిని. కావున పాండవులతో చేరను అని నమస్కరించి భీష్ముని అనుజ్ఞను పొంది కర్ణుడు దుర్యోధనునియొద్దకు పోయెను.

భీష్మపర్వము ముగిసెను.

ద్రో ణ ప ర్వ ము.

---

(60) భగదత్తపరాక్రమము.

పదునొకండవ దినము యుద్ధము.

భీష్ముడు శరతల్పములో పరుండియుండెను. పదునొకండవ దినము సూర్యోదయమున కర్ణుడు దివ్యరథములో కూర్చుండి అందరును స్తోత్రము చేయుచుండగా రణరంగమునకు వచ్చెను. భీష్మాచార్యులు యెచట పడెనో అచటికి వచ్చి చేరెను. అచటయని యేల చెప్పి రనగా భీష్ముడే పడెను. ఇక వీడు యుద్ధము చేసి యేడ్చినాడని తెలుపుటకు. కర్ణుడు ఉత్సాహముతో రాగా దుర్యోధనుడు చేయి పట్టుకొని, కర్ణా! యెవరిని సేనాధిపతిగ చేయవలయును? నిన్ను చేయుదునా? నీవు యెవరిని చేయు మనిన వారికి అభిషేకము చేసెద ననెను. భారము నంతయు వానితలలో వేసెను. కర్ణుడు పోయి భీష్మాచార్యులకు నమస్కరించి దుర్యోధనుని అన్నము తినినందున వానిప్రక్క చేరితిని. వాడు నాతలపై భారము వేసెను. నన్ను అవమానించితిరని మిమ్ము తిరస్కరించితిని. మీరు నాపై ఆగ్రహ ముంచరాదు. మనఃపూర్వకముగ ఆశీర్వదించి పంపు డనెను. (స్నేహితులలో ద్వేషులలో యెవరైనను పెద్దలుగ నుండిన వారి ఆశీర్వాదమును పొందవలయును.) జయాపజయములు మనవి కావు. ఆయువు మనయధీనము కాదు. పెద్ద కార్యములు చేయుమని భీష్మాచార్యు లనెను. కర్ణుడు భీష్మాచార్యుల అనుజ్ఞను పొంది పోయెను. కర్ణా' ప్రతిపక్షులకును మనకును విద్య చెప్పిన మహానుభావు డుండగా వారితో ఆలోచించి ఆశీర్వాదము పొందక అచటికి పోతివే. వల దనిన నెటుల. ఇక అటు లడుగకుమని దుర్యోధను డనెను. శీఘ్రముగ అభిషేకము చేయుడని కర్ణు డనగా స్వర్ణకలశములలో జలము తెచ్చి ద్రోణాచార్యులకు అభిషేకము చేసి సేనాధిపతిగ చేసిరి. భగవద్గీత 10 అధ్యా॥ 24 శ్లో॥ సేనాధిపతులలో సుబ్రహ్మణ్యుడు నే నని స్వామి చెప్పెను. అట్టి సుబ్రహ్మణ్య స్వామిని ఇంద్రాది దేవతలు సేనాధిపతిగ చేసినటు లుండెను. సేనాధిపతి నిర్వంచనగ ప్రయత్నించి రాజును కాపాడవలయును. దుర్యోధనా' వల దనిన నిర్బంధముగ అభిషేకము చేసితివి. నీ కేమి కావలయును. అపుడు వినలేదని అనరాదు. రాజులారా! కొంచెము వినుడు. వాద్యఘోషములు కొంచెము నిలుపుడు అని ద్రోణాచార్యు డనెను. భీష్మునికై యేడ్చినందున అందరి కన్నులు ఉబ్బియుండెను, నీ కేమి కావలయునని ద్రోణాచార్యు లడుగగా మీరు సంతుష్టులై యుద్ధము చేయుట నిజమైన యెడల పాండవులలో యుధిష్ఠిరుని కట్టి ప్రాణముతో తెచ్చి యీయవలయును. (కుంభయోని యను) అగస్త్యుడు (భూభృత్ = కొండ) వింధ్యపర్వతమును స్తంభనము చేసె

ను. (అణచెను.) (కుంభయోని యగు) మీరు (భూభృత్=రాజు) రాజును బంధించవలయును. ఇందరు చూచుచుండగా యుధిష్ఠిరుని నిగ్రహించుచు తేవలయును అని దుర్యోధనుడు పెద్దవరము అడిగెను. అది యెటుల సాధ్య మగును అని ద్రోణాచార్యు డనెను. ఎటులైనను తేవలయునని దుర్యోధను డనెను. అర్జునుడు లేని సమయముగ నుండవలయును. అర్జునుడు లేకుండ చేసిన తెచ్చి అతని నీకు స్వాధీనము చేసెదను. మరియు యేమేమి కావలయునో అడుగుము. అంతయును చేసెదను. నేను సేనాధిపతిగ నుండగా రాజులందరు ధర్మపుత్రుని చుట్టుకొని యుండినను అర్జునుడు లేకుండిన తెచ్చెదను అని ద్రోణాచార్యు లనెను. అర్జునుడు లేకుండునటుల యేర్పాటు చేసెదనని దుర్యోధను డనెను. పరమాత్మ రథము తోలుచు వచ్చు గుఱ్ఱములశబ్దము వినకూడదు. అర్జునుని ధనుష్టంకారము వినకూడదు. పది మైళ్ళ దూరములో వారు ఉండవలయును. కృష్ణుడును అర్జునుడును సమీపములో నున్నారని నాబుద్ధికి తోచినచో అపుడు నాకు యుద్ధము తోచదు. జాగ్రతగ కాపాడుకొనుము అని ద్రోణాచార్యు డనెను. అటుల చేయుటకు నావలన అగునా యని దుర్యోధను డనవలదా. కానిమ్మనునటుల స్వామి చేసెను. దుర్యోధనుడు ఒప్పెను పదునొకండవ దినము ద్రోణాచార్యులు సేనాధిపత్యమును వహించగా యుద్ధ మారంభ మాయెను. ధనుర్విద్యాచార్యుడు. మహానుభావుడు. బ్రాహ్మణుడు. ఉభయ సేనలును ఆయనశిష్యులు. ఆయన సేనాధిపతిగ నుండగా గొప్పయుద్ధము జరిగెను. సంకుల ద్వంద్వ యుద్ధములు జరుగుచుండెను. ధృష్టద్యుమ్నుడును ద్రోణాచార్యులును చేరిరి. ద్వంద్వయుద్ధము కోలాహలముగ జరిగెను. ఉభయపక్షముల రాజులును తమతమ శక్తికి తగినటుల యుద్ధము చేసిరి. భీష్ముడు బాణములపై శయనించి యుండెను గాన వాని త్రోసికొని నడువవలసినటు లుండెను. ఎత్తి చూడగా ఒక్కొక బాణముమీదను భీష్ముడని వ్రాసి యుండెను. కర్ణుడు వచ్చినందున ఒక్కొకడును భుజములు తట్టుచు సింహధ్వనిచేయుచు ఉత్సాహముతో నుండిరి. ఇటుల యుద్ధము ఆరంభ మాయెను. కేకయ రాజుతో చేరినవారు యేవురు ద్రోణాచార్యులతో డీకొనిరి. దివ్యమైన గుఱ్ఱములు నాలుగు కట్టిన రథములో నుండి ద్రోణాచార్యులు ధర్మరాజును పట్టుటకై బాణములు వేయుచు వచ్చెను. అ దెటు లుండె ననగా, పరివేషముమధ్య చంద్రు డుండగా రాహువు నోరు తెరచుకొని దంష్ట్రిలతేజస్సు వెలుగగా అతని పట్టవచ్చునటు లుండెను. సమీపమునకు రాగా ధర్మరాజు చూచెను. అర్జునుడు లేడు. కృష్ణా! ద్రోణాచార్యులు ప్రతిజ్ఞ చేసినది నీకు తెలియును. అర్జునునికిని తెలియును. వాడు చిన్నవాడు. అచ్చటచట యుద్ధము చేయుచుండును. పాండవులు నీ ప్రాణము లంటివికదా. నేను మొదటి ప్రాణముకదా. రక్షించినను శిక్షించినను నేను నిన్ను విడువను అని ధర్మరాజు ప్రార్థించెను. స్వామికి తెలిసి రథమును త్రిప్పెను. ధర్మరాజు దేహము కంపించుచుండెను. అపుడు ఆ హ్నా భగదత్తుడను మహారాజు ద్రోణాచార్యులను అయన

కన్నులకు కనబడకుండ చేయవలయును. కాబట్టి అర్జునుడు వచ్చి పుంఖానుపుంఖముగ బాణములు వేసెను. ద్రోణుడు వచ్చెనేగాని ధర్మరాజును పట్టుటకు కాలేదు. అర్జునుడు భీష్మయుద్ధములో కడపట చేసినటుల ముందే చేసెను. ద్రోణునికి దిక్కు తెలియలేదు. స్వామి ఎక్కడినా యేమోవచ్చెనని రథము త్రిప్పి కానిమ్ము వేయు మనగా అర్జునుడు బాణములు వేసెను. స్వామి రథమును తెచ్చునపుడు యెటులుండె ననగా, రథము లోపలను వెలుపలను ఇంద్రనీల పద్మరాగ వజ్ర ప్రవాళ స్ఫటికములచేత అలంకరింపబడియుండెను. కృష్ణమూర్తి సారథిస్థానములో పెద్ద యింద్రనీలమాణిక్యము నుంచినటులుండెను. నక్షత్రములమధ్య చంద్రునియటు లుండెను. అర్జునుడు బాణములు వేసి కన్నులు తెలియక ఉండునటుల చేసెను. ద్రోణునికి దిక్కు తెలియలేదు. మోహము కలిగెను. ధర్మపుత్రుడు తన్ను కాపాడవలయు ననగా కాపాడెద నని భీము డనెను. అగ్నిపుత్రుడగు ధృష్టద్యుమ్నుడును అటులే అనెను. నకులసహదేవులును అనిరి. వారందరును ద్రోణునిబాణములకు భయపడి పారిపోయిరి. వీరందరును బాణములు వేయగా ద్రోణుడు మరియును బాణములను వేసి ఆబాణములను పంపెను. అవి తరుమగా పరుగెత్తునటు లుండెను. వేగముగ వచ్చు ప్రవాహమును చెట్లు నిలుపజాలవు. పెద్దపర్వతము నిలుపును. అటుల ఆయనను పట్టుటకు కాలేదు. అర్జునుడు తన పరాక్రమమునంతయు చూపెను. గురువుకు అటుల చూపుట అపచారము కానేరదు. ఆయనకే చూపవలయును. మరచినాడో మరువకున్నాడో యని ఉండును. మరువలేదు. ఒకటికి పదిగ వ్యాఖ్యానము చేసికొంటి నని తెలుపవలయును. బిడ్డయొక్క దార్ష్ట్యము తలిదండ్రులకు సంతోషము. శిష్యునిమహాపాండిత్యము యోగ్యగురువుకు సంతోష మగును. ఒక గురువు పదుగురికి విద్య చెప్పిన అందరును కడతేరుదురా. సముద్రములో అనేకకోటి బిందువులు పడును. అన్నియును వ్యర్థ మగును. ముత్యపుచిప్పలో పడినదే ముత్యమగును. గురుభక్తి యుండవలయును. తప్పి బ్రతికిన చాలునని వాడు యుద్ధమును నిలిపిరి.

పండ్రెండవదినము యుద్ధము.

పండ్రెండవ దినము యుద్ధము కాబోవుచుండగా దుర్యోధనుడు ద్రోణాచార్యులయొద్దకు పోయి యేమి ధర్మరాజును పట్టలే దనెను. కృష్ణుడును అర్జునుడును ఉండరాదంటివే. అతని అందరును కాపాడుచున్నారు. ఎటుల యుద్ధము చేసితిని. ఒక గజము దూరములో నుంటిని. కృష్ణుడు వచ్చెనే యని ద్రోణాచార్యులు అనిరి. వానికెటుల తెలిసినని దుర్యోధను డడుగగా అంతర్యామికదా. అర్జునుడు బాణములచేత మరుగుపరచెను. అంతకుముందు భయపడుచుండిన ధర్మరాజుకు భయము తీరెను అని ద్రోణాచార్యులు చెప్పెను. ఇతర శూరులను అర్జునుని పిలువు మనుడు. శూరుడుగాన వచ్చెను. ఎప్పటికి పిలిచిన అప్పటికి కాలమను ననుడు. వచ్చెను. కాగా ధర్మరాజును పట్టి

తెండని దుర్యోధనుడు చెప్పెను. ద్రోణుడు చెప్పినటుల వారు పిలిచిరి. కృష్ణా భీమా దూరము రమ్మనుచున్నారు. రానందునా యని అర్జును డడుగగా అయోగ్యులు. చేత కానివారు ఎచ్చటికి పిలిచిన నచ్చటికి వచ్చెద ననవలదా. వీరికొరకా భయము అని కృష్ణమూర్తి అనెను. సంశప్తకులు అర్జునుని పిలుచుకొని పోయిరి. అర్జునుడు లేను. ద్రోణాచార్యులు నిర్భయముగ వచ్చెను. అనేక జింకలు వేడుకగ ఆడుచుండునప్పుడు ఆవనములో నిప్పు అంటుకొనిన ఆ జింకలు దూరముగ పోయి పరిచితస్థల మగుటచేత మరల రాగోరును. కొంచెము నిప్పు ఉండినను రావు. అగ్నియంతయును ఆరిపోయిన నిర్భయముగ వచ్చును. అటుల అందరు వచ్చిరి. పండ్రెండవ దినము అర్జునుడు కడుదూరము పోగా నేను ధర్మరాజును పట్టుద మని ద్రోణాచార్యులు వచ్చెను. ఆయన ధనుర్విద్యాపారంగతుడు. బ్రాహ్మణోత్తముడు. ఆయన చూచిన శత్రుసైన్యము భస్మ మగును. అర్జునుడు లేడు. వేరెవ్వ రున్నను భయము లేదు. నాకు వానిని తేవలయునని లేదు. లేకున్న వీడు బాధించును అని ద్రోణాచార్యులకు ధర్మరాజును పట్టవలయునని తోచెను. సమయమునకు వేచియుండెను. ద్రుపదునికొడుకు సత్యజిత్తు. అతడు పరమ శూరుడు. భగవత్ప్రేరణచేత అర్జునుడు సత్యజిత్తును చూచి నేను పోవలసినటు లున్నది. నీవు మామకొనెదవా యని అడిగెను. అర్జునా పొమ్ము నేనున్నాను. చూచుకొనెద నని వాడనెను. అర్జునుడు కృష్ణా యేమనెద వనగా సామాన్యుడా యిరువది అర్జునులతో సమానమని స్వామి అనెను. కృష్ణార్జును లిరువురును చేరి సత్యజిత్తును ఉంచి పోయిరి. భీముడు అర్జునుడు ధృష్టద్యుమ్నుడు వీన సరి వీ డెవడు. వీడు అహాను శేయుండు అని, నేను చూచుకొనెద నంటివా. ఏమి చూచుకొనెదవు అని ద్రోణుడు చూడగా అగ్నికణములు లేలిసెను. ముందు వీని సంహరించి పిదప ధర్మరాజును పట్టవలయునని కోపముతో వచ్చెను. సత్యజిత్తు కృష్ణార్జునులచేత ధర్మరాజురథమునకు సమీపమున నిలుపబడెను. ద్రోణాచార్యులు దగ్గరగ వచ్చిరి. నేను వీరిని కాపాడనటుల చెప్పితిని. ఉండనిమ్ము. స్వామి యున్నాడని సత్యజిత్తు యుద్ధము చేయ నారంభించెను. పదిబాణములు వేసెను. చిన్నవాడు. ఆశతో వచ్చెను. యుద్ధము చేయనిమ్మని ద్రోణాచార్యులు విడిచిరి. వాడు గుర్రములను జంపజూచెను. కాలేదు ఏరుకాలు విరిచెను. పాపము అని విడువగా నీకు పేరు వచ్చెను అని ద్రోణాచార్యులు ఒక బాణము వేసి వానితల నరికెను. తల క్రింద పడెను. దానితోడ ధర్మరాజుయొక్క కన్నీరు క్రిందపడెను. కాపాడుటకు వే రెవరు. వీరలు వచ్చి పడిరి. కుంభయోని యగు అగస్త్యుడు సముద్రమును పానము చేసినటుల కుంభయోని యగు ద్రోణుడు పాండవసైన్యసముద్రమును నోట వేసికొనెను. భీముడు వచ్చి గదతో కొట్టెను. నాలుగు గుర్రములు యమలోకమునకు పోయెను. ధృష్టద్యుమ్నుడు వచ్చి సారథిని కొట్టెను. ధ్వజ మేమి చేసె బాణ మేమని నకులుడు ధనుసును సహదేవుడు ధ్వజమును త్రోసిరి. ధర్మరాజు కొంత అపాయము మాపెను.

దుర్యోధనుడు చూచెను. ఏమేమో చేసితిని. సత్యజిత్తు పోయెను. ఇపుడు కేవలముగనని యుండగా రథము గుఱ్ఱములు సారథి ధ్వజము ధనుస్సు పోయెను అని దుర్యోధనుడు చింతించి, కర్ణునియొద్దకు పోయి కర్ణా ద్రోణాచార్యులకు సహాయము చేయవలయును. నే డాయన పోవు చున్నది అనెను. భగదత్తునికి గల యేనుగులు యెవరికిని లేవు. వాడు అన్ని యేనుగులతోడ వచ్చెను. అసురునిపుత్రుడు డగుటచేత వాడు దుర్యోధనుని ప్రక్క చేరెను. మేమందరము నుండగా ఆచార్యులను అవమదించుటయా యని కోపముతోడ యేనుగులతోడ వచ్చెను. ఏమిరా నకులా సహదేవా రెండని భీముడు యెగ్గాటుచేయుచుండగా వానికి భీమునిమీద కోపము వచ్చెను. ఏనుగునకు కోపము వచ్చె నేని చెవులు ఆడించును. భగదత్తుని యేనుగులకు కోపము వచ్చెను. ఆయేనుగులు చెవులు ఆడించుచు రాగా సుడిగాలి కొట్టెను. కవి యిటు లనెను. రథములు గిరగిర తిరిగెను. ధ్వజములు తిరిగెను. యుద్ధమను సముద్రములో రథములను సుడిగుండము నడుమ ధ్వజములను నురుగు తిరుగునటు లుండెను. ఏనుగులకు గంటలు కట్టి యుందురు. భగదత్తుని యేనుగుల గంటల శబ్దము యెటు లుండెననగా అది అష్టదిక్పాలకుల లోకములలోని జనులకు సమీపములోవలె వినుచుండెను. చెవులు కొంతకాలము వినక యుండెను. ఏనుగులు అన్నియు తొండములు యెత్తుకొని వచ్చెను. ఏనుగులు ఆటుల తొండములను యెత్తియుండుట యెటు లుండె ననగా ఆకాశములో అనేకులు జనులు నిలిచి చూచుచున్నారు. వారు క్రిందపడుదురేమో యని గగనమంటపమునకు యింద్ర నీలమాణిక్య స్తంభములను ఊనికగా నిలిపినటు లుండెను. ఓరీ! యేమైశ్వర్యముచేత ద్రోణాచార్యుల గుఱ్ఱములను కొట్టితివని భగదత్తుడు భీమునితో అనెను. భీముడు వచ్చి నిలువగా అందరును గడగడ వణకిరి. మహావీరుడు శూరుడు ధీరుడు అగు భగదత్తుడు సుప్రతీక మను యేనుగుమీద రాగా యెటు లుండును. ఓరీ భీమా రారా అనగా యెవరితో చెప్పుకొనవలయును. స్వామియే కద. వేరెవ్వరే నీవేగతి. మాకుమాత్రము కాదు. పదునాలుగు లోకములకును. భగవద్గీత 9 అధ్యా॥ 4 శ్లోకమువలె, సకల చరాచర ప్రపంచములో అంతర్యామి వై యుండువాడవు. 7 అధ్యా॥ 6 శ్లో॥ సృష్టి స్థితి లయములు నీవేను. 7 శ్లో॥ సృష్టించినవానిలో లోపలచొచ్చి కాపాడువాడవు. పదునాలుగు లోకములను ధరించువాడవు అని భీముడు స్తుతించెను. స్వామి, కావలయునా. భీమా భయపడకు మనవలయునా. సంకల్పమాత్రముచేత తన తేజస్సును ప్రవేశించగా భీముడు ఓరీ భగదత్తా అనెను, ధైర్యము కలిగెను. ఇది నా తేజస్సు అనుచు, భగవంతుని తేజస్సుని భీముడు గ్రహించెను. ఏనుగులు వచ్చునప్పుడే తొండములు నెత్తి రథములను ఆక్షించి ధ్వజములను క్రింద కొట్టి పాదములతో రాచుచుండెను. గుఱ్ఱములు తిరిగి గాలితో రాచుచుండెను. భీముడు యేనుగులను ఒక్కొక్కటిగ చంపుచుండగా స్వామిని తలచి యేనుగులను గదతో కొట్టెను. అన్నిటిని చూర్ణము గావించెను.

సుప్రతీక మను యేనుగుమాత్రము మిగిలియుండెను. అది చూచెను. ఏనుగులు అన్నియు పోయెను. నేను యేకాకి నైతినని కొంచెము భయపడెను. భగదత్తుని క్రింద కొట్టి పోవలసియుండెను. రక్తప్రవాహములో తన పిడను చూచి తనతోడి యేనుగులు సహాయముగ నున్నవని తలచి అది నిలిచెను. అర్జునా భీముడు మిగుల శ్రమపడెను. సహాయముగ పోదమా యని కృష్ణమూర్తి అనగా అటులే చేయుద మని అర్జును డనెను. రథము వచ్చెను. భగదత్తునికి దగ్గరగ వచ్చిరి. ఇద్దరును పోదురని అందరును హా యని యేడ్చిరి. యమునినోటిలో ప్రవేశించిరి. యముడు మ్రింగునో ఉమియునో యని తలచిరి. భగవద్గీత 9 అధ్యా॥ 11 శ్లో॥ 7 అధ్యా॥ 24 శ్లో॥ భగవంతుని పరంభావ మెరుగని సామాన్యజనులు వారు పోయిరని పరమదుష్టుడైన భగదత్తునియొద్ద చేరిరే యని తలచిరి. అర్జునునికిని భగదత్తునికిని యుద్ధ మాయెను. భగదత్తుడును అర్జునుడును బాణములు వేయుచుండిరి. భగదత్తు డొక యస్త్రము వేయగా నది పళపళ మనుచు ప్రళయకాలాగ్నివలె వచ్చెను. అర్జునుడు కృష్ణా యనగా స్వామి అర్జునా మరుగుమని తనరొమ్ము చూపెను. అది స్వామిరొమ్ములో పోయి పడి వైజయంతిమాల అయెను. అది వైష్ణవాస్త్రము. దానికి బదులు లేదని అర్జునుడు యోచించి కృష్ణా యనగా స్వామి అటుల చేసిరి. ఆయస్త్రమునకు దైవము తానే. అర్జునునిముఖములో కొంచెము కళ తగ్గి కృష్ణా నీవు దాని పట్టనేల అనెను. వైష్ణవాస్త్రము. మరియొకనికి భరించుటకు కాదని స్వామి చెప్పెను. వీని కెటుల లభించెనని అర్జును డడుగగా వీనితండ్రి నరకాసురుడు. (స్వామికిని భూదేవికిని అకాలసంభోగమువలన పుట్టినవాడు.) భార్యయొక్క మొగమోటముచేత ఆయస్త్రమును నిచ్చితిని. వానికొడు కగుటచేత వీనికి అది వచ్చెను అని స్వామి చెప్పెను. ఇక కొట్టవచ్చునా యని అర్జును డనగా పెద్దది యని చూచెదవా మీయన్న యన్ని యేనుగులను కొట్టెను. కూరులను కొట్టు మని స్వామి చెప్పెను. అర్జునుడు బాణములు వేసి యేనుగును కుంభస్థలమునకుమధ్య కొట్టగా అది కదలలేదు. వాడు దానిని కొట్టినను యేమి చేసినను కదలలేదు. దరిద్రునిభార్య యెంటుల చెప్పినమాట వినదో అటుల ఆగజము వానిమాట వినలేదు. తోడనే అర్జునుడు అర్ధచంద్రబాణమును వేయగా యేనుగు క్రింగపడెను. ఫల్గును డనగా అర్జునుడు. కరేణువనగా యేనుగు. అర్జునునికిని యేనుగుకును పోటీయుండెను. ఫల్గునః—అనగా ప్రసిద్ధుడని యర్థము. ఫల్గు—అనగా బయటువేసి వస్తువు. ఫల్గునః అను పదములోని కడపటి యక్షరమును తీసి ఫల్గు అను పదముగ చేయగలవాడనని యేనుగుతలపు. కరేణుః—అనగా యేనుగు. రేణుః—అనగా ధూళి. కరేణుః అనుపదములోని మొదటి యక్షరమును తీసి రేణుః అనుపదముగ చేయగలవాడనని అర్జునుని తలపు. ఏనుగు క్రింద పడగనే భగదత్తుడును పడెను. సుప్రతీక వచ్చెను. వాడు యేనుగుయొక్క మదజలమును బొట్టుగ పెట్టుకొని యుండెను. వాడు కోర్లుపడగనే ఆబొట్టుసంబంధముచేత భూమియంతయును వ్యాపించి వాసన

వచ్చెను. బాణము రొమ్మును భేదించుకొని పోయెను. భగదత్తుడు మృతుడాయెను. భగదత్తుడు యేనుగునోడ పోగా సత్యజిత్తుకై చింతించుచుంటిమి. భగదత్తుడే పోగా వాడెంతటివాడని పాండవు లనుకొనిరి.

(61) అభిమన్యు పరాక్రమము.

భగదత్తుడు పోగనే దుర్యోధనునికి మిగుల ఆగ్రహము కలిగెను. మరియును యుద్ధము జరుపు డనెను. మనవ్యూహములో నొకగొప్పవాడు పోయెను. వారివ్యూహములోను ఒక గొప్పవాడు పోవలయును అని సంకేతము చేసికొనిరి. వేయుచేతులుగలిగి గొప్ప వీర శూరుడైయుండిన కార్తవీర్యార్జునుని వంశములోనివాడైన నీలుడు పాండవులపక్ష యుద్ధముసేయుగా అశ్వత్థామ వానిని సంహరించెను. సత్యజిత్తుకు బదులు భగదత్తుడు పోయెనని సంతోషించుచుండగా నీలుడు పోయెనే. అర్జునుని నమ్మి యిటులాయెనే. అర్జునుడు ఒక్కొక్కనికిని సహాయము చేయునా. అశూరులతో పోరునా. వీని నొకని నమ్మి యుద్ధముచేయుట మిగుల కష్టముగ నుండునటు లున్నదని పాండవులు చింతించిరి. ధృతరాష్ట్రి మహారాజా ఎవరెవరిని నమ్మితిమో వారందరును పోవుచున్నారని పాండవులకు పండ్రెండవనాటి సాయంకాలము మిగుల చింత కలిగెను. గృహాంతరమునకు పోయిరి. పండ్రెండవనాటిరాత్రి దుర్యోధనుడు ద్రోణాచార్యుల గృహాంతరమునకు పోయెను. ఎచ్చటికి వచ్చితివని వా రడిగిరి. ఒకసంగతి చెప్పవచ్చితినని దుర్యోధను డనగా చెప్పుమని ద్రోణాచార్యు లనిరి. నీవు మిగుల అయోగ్యుడవు. ఆచార్యుడవని పేరే. మోసగాడవు అని దుర్యోధను డనెను. దుర్యోధనా నేను మోసగాడనై యుండిన పాండవులు నాకు పరమప్రియులు. సేనాపతినై యుందునా. ధర్మపుత్రుని తెచ్చి యిచ్చెద నందునా అని ద్రోణాచార్యు లనగా అపుడు మిగుల ప్రీతితో వరము నిచ్చితిరి. అపుడు యోగ్యుడుగనుంటిరి. యుద్ధమునకు పోయి కొంచెము వారిని చూడగనే చెడితిరని దుర్యోధను డనెను. వీనియన్నము భుజించినందువలన శరీరమును యీలాగు కలిగివచ్చెను. ఆప్రక్క భగవంతుడును, భగవంతునికి ప్రాణములైన పాండవులును, భగవద్భక్తులైన రాజులును ఉన్నారు. ఇటుఉండ వీనిప్రక్క చేరవలసివచ్చెనే యని ద్రోణాచార్యులు మిగుల నొచ్చుకొనిరి. దుర్యోధనుడు పోయినపుడు ద్రోణాచార్యులు తొడలుకూర్చుండి యుండిరనగా ఒక మంచముగూడ మృదువైన మెత్తమీద కవచమును తీసి, అర్జునుడు వేసిన బాణములు కవచమును భేదించుకొని గాయములు చేయగా ఆవ్రణములలోని రక్తమును తుడుచుకొనుచుండెను. 'వీడు అద్దినమందుములో పోయియుటు' అనినందున వారికి ఎంతో చింత కలిగియుండునుగదా. ఆచార్యా నేను మీకు

[illegible]

కృపా అని యుండెను. ఇపుడు కృప అయెను. ఏల హ్రస్వ మాయె ననగా మీ బావ మరదికి కృప యని పేరు. భార్యయొక్క ముఖోల్లాసముకై బావమరదిని పక్షానిం తురు. కృపా యని యుండిన ఆయనకు కోపము వచ్చునని అటుల కృప చేసితిరా. నాకు శక్తిలేదని చెప్పరాదా. మహారథా మోస మనవలయును. నామనోరథమను వృక్షము నిష్ఫలమాయెను అని దుర్యోధను డనెను. నా నోసట్లివ్రాసె. యుద్ధము చేయుము అర్జు నునిచేత దెబ్బతినియుండగా యిటు లనుచున్నాడే అని తలచి ఏమిరా నీయన్నము భుజిం చినందున యుద్ధము చేసెదను. నాతల్లివ్రాసె. చెప్పినటుల చేయవలయునా. భగవద్భక్తు లతో యుద్ధము చేయవలసి వచ్చెను. ఎందరో ఉన్నారు. వారిలో చెప్పుకొనుము అని ద్రోణాచార్యులు అనగా, వారిని అడుగుటకు న్యాయము లేదు. భీష్మాచార్యులు ఒక్కొక్క వస్తువును ఒక్కొక్కచోట నుంచిరి. తనశరీరమును శరతల్పములోనుంచి హృద యాకాశములో స్వామిని ఉంచి నన్ను మీయొద్ద ఒప్పగించిరి. నాడే నావలన కాదని చెప్పియుండిన ఆయన మరియును నాల్గుదినములు యుద్ధముచేసియుండునే మెం అని దుర్యోధను డనెను. ద్రోణాచార్యులు రేపు నేను యుద్ధమునకు రా ననవచ్చునా అని తలచి దుర్యోధనా యెంతపని చేసితివి. భగవత్సంకల్పము వలనుకాలేదు. అడుగడుగు కును చెప్పినదె చెప్పకుము. అర్జునునా సమీపములో నుండేనటుల చేయుమని చెప్పితిని. నీవు అటుల చేయలేదు. వాడు యెచటినుండియో వచ్చుచున్నాడే. ఒకకార్యము చేయుము. అర్జునుని జయించి ధర్మరాజును తెచ్చుటకు వీలుపడదు. అర్జునునిలో సముని లేక వానికంటెను గొప్పవాని రేపు చంపెద ననెను. అది కొంత మేలని వాడు పోయెను.

పదుమూడవదినము యుద్ధము.

ద్రోణాచార్యులు చతురంగబలములతోడ యుద్ధమునకు పోయెను. పదుమూడవ దినము యుద్ధములో ఒకని చంపెదనని ప్రతిజ్ఞ చేసితిని ఒక పెద్దవానిని చంపవలయు నని ద్రోణాచార్యులు బయలుదేరగా ఆకాశము గడగడ లాడెను. ద్రోణాచార్యులు కవచము ధరించుకొని రథములో కూర్చుండి బాణములు ధనుసును చేతపట్టుకొని వచ్చెను. దుర్యోధనా ఇన్ని దినములవలె కాదు. పద్మవ్యూహము నిర్మించవలయు ననెను. పద్మ వ్యూహమనగా నేమను పద్మమువలె నిలబడుట. ఆసంకేతము వీరికే తెలియును. శత్రువులకు తెలియదు. ఒక పెద్దవాని చంపదలచినారనియు అందుచేతనే పద్మవ్యూహమును యుధిష్ఠిరాదులు పాండవులకు తెలిసెను. ధర్మరాజు కృష్ణుడే గతియని కృష్ణా అనెను. ద్రోణుడు పేరున కృపారాముడున్నాడు కృష్ణమూర్తి అనగా కృష్ణా మరొకరు రక్ష వ్యూహము ... ఏమిచెప్పవలయునా అని ధర్మరాజును ... అర్జునుడు ... నను లేదు. భగవద్గీత 9 అధ్యా॥ 30 ... ఈ సమయమునందె చెప్పియుంటినే అని స్వామి అనగా శ్లోకముయొక్క ...

ర్థములో నేమిచెప్పితివి. అవశ్యభాగముతో నమ్మినయెడల వారు హెచ్చు అంటివి కదా. వారు అయోగ్యులు. మేము నీవు చెప్పినటుల చేయుచుండువారమని ధర్మరాజు అనెను. ఏమి బావా ఒత్తి చెప్పుచున్నారని కృష్ణు డడుగగా దయచేసి కాపాడుము. అట్టిశక్తి యుండుట దొరవు. వ్యూహమును చూచితివా. పద్మవ్యూహము సంగతి తెలిసెనా. దుర్యోధనుడు దూషించెనట. అర్జునుని లేక భీముని లేక గొప్పకూరుని ఒకని సంహరించెద ననెనట అని ధర్మరాజు చెప్పెను. స్వామి మనుష్యలీల ననుసరించి మంచిది. భగవంతు డున్నా డనెను స్వామి సారథ్యము చేయుచుండెను. సంశప్తకుల యుద్ధము శేషించియుండెను. వారు పిలిచిరి. అర్జునుడు పోకుండిన బాగుగ నుండదని పోయిరి. ధర్మరాజు అభిమన్యుని ఆలింగనము చేసికొని మీతండ్రి సమీపములోనుండిన నిన్ను పంపవలసిన ప్రమేయ ముండదు. నేను యీసర్వసైన్యములను కాపాడుభారము నీ దనెను. ధర్మరాజు అటుల ఆలింగనముచేసికొని చెప్పగా చిన్నవా డగు అభిమన్యునికి లజ్జ కలిగెను. అగ్నిలో చిన్న అగ్ని యనియు పెద్ద అగ్ని యనియు భేద మున్నదా. బాలసూర్యుడు పెద్దసూర్యుడు అని యున్నదా. తండ్రీ కవచము వేసికొనుము. ధనుసు చేతకొనుము. ఓరీ నీపై భారమును వేసితినని భయపడకుము. నీకు సహాయముగ యెందరు కావలయునో అందరిని పిలుచుకొనుము అని చెప్పి సేనలను రప్పించి పద్మవ్యూహమువరకు పోయి తండ్రీ లోపల పొమ్ము. పోయి కొల్లు మనెను. అభిమన్యుడు కూరుడు. చెప్పవలయునా. చెప్పినదే చాలునని పోయెను. అటులే పోయెదనని ధర్మరాజు ఆజ్ఞను శిరసా వహించి బయలుదేరెను. తోడ సేనలు అనేకవాద్యములు రేక కాలములో చెలరేగగా భగవద్గీత 1 అధ్యా॥ 18 శ్లోకమువలె ఒకేశబ్దమయ మాయెను. ఆ పద్మవ్యూహములోపల పోవలయు ననిన యితరులకు దిక్కు తెలియక యుండును. అభిమన్యుడు తనయింటివాకిటినుండి లోపల పోవునటుల పోయెను. చిన్నవాడు ఒంటరిగ చిక్కెను. అతనికి సహాయము అతని చేతివిల్లుమాత్రమేను. లోపలపోయి దడబడలు చేయుచుండెను. శస్త్రాస్త్రప్రయోగము చేసి ద్రోణాచార్యుల సైన్యములను హింసింప దలచెను. అభిమన్యుడు పోయి కొట్టగనే ఒకడును లేకపోయెను. అటుల కొట్టెను. దేవాసురయుద్ధములో సుబ్రహ్మణ్యస్వామి అసురసేనలను చంపునటు లుండెను. అభిమన్యుడు లోపల పోయి యుద్ధముచేయుచుండుట ద్రోణాచార్యులసైన్యములు చూచిరి. వారికి ఉత్సాహము తగ్గెను. ఉత్సాహము ఉండెను. ఇపుడును ఉన్నది. ఆ యుత్సాహము పసుగత్తిపోవుటలో చూపిరి. ధనుసులను పడవేసి బంధులను కీర్తి విడిచి గుర్రములు యేనుగులమీద యెక్కి పారిపోయిరి. వానివేగము చాలక వాని తరుముము పోయిరి. అభిమన్యుడు లోపల పోయి మహాయుద్ధము చేయుచుండెను. ద్రోణాచార్యుల సకలసైన్యములు ఒకప్రక్క. ఇతడొకప్రక్క. పితృదేవతలు దేవతలు సిద్ధులు చారణులు పుష్పవృష్టి చేసిరి. దెబ్బతినినవారు మంచిదెబ్బ మంచిదెబ్బ అనిరి.

వీనిముఖము శత్రులు చూడగా అగ్నివలె జ్వలించుచుండెను. వారికి ఆముఖమును చూచుటకు కాలేదు. విశేషముగ నేయి వేసిన అగ్నిగుండము యెటుల ప్రకాశించునో అటుల ప్రకాశించెను. భక్తులకు చల్లగ ఉండును భగవద్గీత 11 అధ్యా॥ 19 శ్లో॥ శశిసూర్య నేత్రమ్ అని చెప్పబడెను. ద్వైతములో చంద్రసూర్యులను నేత్రములో గల అనియు, అద్వైతములో చంద్రసూర్యులను నేత్రములుగా గల అనియు. విశిష్టాద్వైతములో చంద్రునివలె సూర్యునివలె నుండు సకలనేత్రములు గలవాడు అనియు చెప్పబడెను. నేత్రములు చంద్రునివలె చల్లగ నైనను సూర్యునివలె వేడిగ నైనను ఉండును. రెండును యెటు లగును అనగా వ్యక్తిభేదముచేత భక్తులకు చంద్రునివలెను అభక్తులకు సూర్యునివలెను ఉండును. త్యాగయ్యగారు రఘుపతే రామ రాక్షసభీమ అనిరి. రావణకుంభకర్ణలకు భయముగను విభీషణునికి చల్లగను రాము డుండె ననిరి. అటుల అభిమన్యుని చూచుటకు కష్టముగ నుండెను. అభిమన్యుడు పోయినపుడు ధ్వనిగ నుండెను. ఇపుడు ధ్వని తగ్గుచున్నది అని ధర్మరాజు చెప్పగా సహాయము చేయగోరిరి. వ్యూహద్వారములో జయద్రథుడు ఉండెను. వాడు భీమాదులను లోపల పోనియక పోయెను. వీడు ధృతరాష్ట్రుని అల్లుడు. ఇట్టిబల్మెలు కొట్టెనా అనగా పాండవులు వనవాసము చేయునపుడు ద్రౌపదిని ఆశ్రమములో నుంచి వేటకు పోయిరి. ఆమె ఆశ్రమ ద్వారములో నుండెను. కోటికాస్యుడు సారథ్యము చేయుచుండగా జయద్రథుడు రథములో ఆమార్గములో పోవుచుండి ద్రౌపదిని చూచి నేను వచ్చితినని చెప్పి పిలుచుకొని రమ్మని కోటికాస్యుని పంపెను. గామలక్ష్మణులు లేని సమయములో రావణుడు సీతను యెత్తుకొని పోగా వానికి ఏన గతి అగునని ద్రౌపది చెప్పెను. వాడు వినక రథము దిగి వచ్చి ఆమెను తాకి యెత్తుకొని రథములో నుంచుకొని పోయెను. ఈసంగతి అని ధౌమ్యాచార్యులు చెప్పగా పాండవులు పోయి వాని కట్టి తెచ్చి ధర్మపుత్రుని పాదములలో వేసిరి. ద్రౌపదికి మన మేవురము భర్తల మున్నాము. ఒకభర్తను పెండ్లాడినవారు సుఖపడుదురు. ఏవురమున్నాము నాకేమి వేరుగామని భీము డనెను. ధర్మరాజు వలదని జయద్రథునితో నీవు చేసిన అపరాధమునకు నిన్ను దండింపవలయును. మాయింటి బిడ్డ దుస్సల విధవ యగును. బిడ్డను తలచునపుడు వలదని తోచుచున్నది. ఇపుడు విడ్చిపించెదను. ఇకమీదను మాయింటివారిలో కాదు. ఎచ్చటను యిటుల చేయకుము అనెను. వీడు యింటికి పోక హిమవత్పర్వతమునకు పోయి తపమాచరించగా పరమశివుడు వచ్చెను. పాండవులను జయించవలయునని జయద్రథు డనగా అటులే వర మిచ్చెదను. అర్జునుని మాత్రము జయించుటకు కాదని పరమశివు డనెను. అదేలయని జయద్రథు డడుగగా ఇంద్రకీలపర్వతములో నేను సంతోషించి వానికి పాశుపతాస్త్రము నిచ్చితిని. ఒక వరము [illegible] నిచ్చితిని. అర్జునా నీవు యుద్ధములో రథములో పోవునపుడు నేను రథము ముందు [illegible] నడచెదను. నాయొక్కత్వము నేను తగ్గించుకొనవచ్చునా

అని శివుఁడనెను. కాబట్టి శివునివరము. అర్జునుఁడు లేఁడు. లోపల రాకాదని జయద్రథుఁడు అందరిని అటంకపరచెను.

పాండవులు మనము నలుగురమును పోవుటకు లేదని అనేకమార్గలను బంపిరి. పాండవులనే అటంకపరచు వర మున్నగా తక్కినవారిని అటంకపరచకుండునా. ధృతరాష్ట్రమహారాజా యెవరెవరు అభిమన్యునికి సహాయము చేయవచ్చిరో వారినందరిని అటంకపరచెను. ఎవరును లోపల చొచ్చుటకు లేదు. అభిమన్యుఁడు ఒకఁడు. పెద్దయుద్ధము చేయుచున్నాఁడు అని తెలియఁగా ఆకాశములో అనేకులు వచ్చి నిలిచిరి. కొందరు క్రింద చూచిరి. రథ గజ తురగ పదాతుల అడుగులక్రింది ధూళి బయలుదేరి పైకి పోయి పైన సంచరించువారి కన్నుల క్రింది రెప్పలమీద పడెను. అభిమన్యునిమీద పుష్పవృష్టి గురిపించునపుడు పుష్పధూళి పైరెప్పమీద పడెను. రెండుధూళులును చేరఁగా దేవతల కన్నులు మూతపడెను. వారికి అనిమిషులు (దేవతలు) అను పేరు పోయెను. ధూళి అంతవరకు పోయెను. అంత గొప్పగ పువ్వులు చల్లిరి. అభిమన్యునిపరాక్రమ మిటుల వర్ణింపబడెను. కర్ణుఁడు రథములో కూర్చుండియుండఁగా అభిమన్యుఁడు చూచి వీఁడు మాతండ్రివిరోధి. వీనిరథమును విరుగఁగొట్టెద నని పుంఖానుపుంఖముగ కర్ణుని రథముమీద బాణములు వేసి అర్ధరథమును పొడిపొడి చేసెను. కర్ణుఁడు అర్ధరథములో కూర్చుండియుండెను. అది ఒక్కొక కట్టెగ విరిగిపడుచుండెను. ఓరీ మనతాత భీష్మాచార్యులు నిన్ను అర్ధరథుఁ డనఁగా కోపించుకొంటివే. ఇపుడు నీవు అర్ధరథుఁడవా కావా. ఇక ఆయనమాటను అబద్ధ మనకుము అని అభిమన్యుఁ డనెను. మిగతిసగము స్వయముగ విరిగిపడఁగా కర్ణుఁడు పరుగెత్తెను. అశ్వత్థామ ఉండెను. ఆచార్యపుత్రా మీరు గురుపుత్రుఁడు. నేను శిష్యపుత్రుఁడను అని విశేషముగ బాణములు వేయఁగా ఆయనకు కోపము కలిగెను. కోపము దుఃఖము అధికమైన నవ్వువచ్చును. అశ్వత్థామ చిన్నవాఁడా చేయుమని నవ్వఁగా పండ్లు తెలిసెను. గురుపుత్రా! చిన్నతనమున దుర్యోధనుని యింటి పాలు త్రాగితివే ఆపాలు కక్కితివా అనెను అభిమన్యుఁ డెంత. వాని వయ సేమి. యోగ్యత యేమి. ఇంత ధైర్యము వచ్చునా. భగవంతుని దలచిన వాఁడు తన తేజస్సును యెక్కించును. కర్ణుని అర్ధరథుని చేసి అశ్వత్థామను పాలు కక్కితివో యని ద్రోణాచార్యుల యెదురుగ పోయి ఆచార్యా శిష్యశిపుత్రుఁడను. యుద్ధమునకు వచ్చితిని. యుద్ధధర్మము అనెను. ద్రోణాచార్యులు ఊ అనిరి. అభిమన్యుఁడు చిన్నవాఁడు. పదివేల బాణములు వేసెను. ద్రోణాచార్యులు వృద్ధుఁడు. పరుగెత్తుద మని చూడఁగా దిక్కు తెలియలేదు. ఆయన గడగడ వడకెను. ఆయనభార్య యగు కృపి మంగళసూత్రము గడగడ వడకెను. దానిని చూచి ఆమె గ్రహించెను. భర్త [illegible] లేదో అని తలచెను. పిమ్మట కృపాచార్యులు వచ్చిరి. కృప! కృపలేదు. [illegible] రమ్ము అనెను. ద్రోణాచార్యులు దేనిలో పుట్టిరో దానిలో [illegible]

ములో (రెల్లులో) పుట్టితివి. శరములో (బాణములో) పోవుదువని తలచితి. ఇక యుద్ధ ధర్మమును చూచిన కాదని అచ్చటినుండి త్వరితముగ వచ్చిరి. కర్ణుడు వచ్చెను. ఇక ఒక్కొకడుగ వచ్చిన కాదని అందరును వచ్చిరి. ద్రోణుడు కృపుడు అశ్వత్థామ కర్ణుని చేరిరి. కర్ణుడు అభిమన్యుని ధనుసును, ద్రోణుడు రథమును, కృపుడు సారథిని, అశ్వత్థామ ధ్వజమును కొట్టిరి. అభిమన్యుని ఉపకరణములు పోయెను. ఏమి ధైర్యము. వీడు వారికి భయపడలేదు. స్మరించుటయు లేదు. కృష్ణా నీవు పాండవులను కాపాడుటకు అవతరించితివి. భగవద్గీత 4 అధ్యా॥ 8 శ్లో॥ ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే అనియు 9 అధ్యా॥ 29 శ్లో॥ యే భజన్తితు మాం భక్త్యా మయి తే తేషు చాప్యహమ్ అనియు అంటివికదా. నేను నీతో చేరినవాడనైన కాపాడుము. నీవు బ్రాహ్మణప్రియుడవు. ద్రోణాచార్యులప్రక్క చేరుదువేమో యని సందేహము. నీ కిటూత్తు ముండిన చాలును. చక్రమే యెత్తను. యుద్ధము తెలియను. నన్నేల స్తోత్రము చేసెద వనెదవా. సత్యంబు నిత్యంబు సమరమున శౌర్యంబు అత్యంతరూపంబు అమిత బలము నిత్యోత్సవంబు గలవాడవు. నీకు లీల. సమయము వచ్చెనని దాసుడ ననుచున్నా నని తలపకుము. నీకు నిజదాసుడను. నిజమా కాదా యని తలపకుము. తథ్యంబు బల్కెద నేను నిజదాసుడను. నిజదాసుడగు అర్జునునిపుత్రుడను. నీవు బ్రాహ్మణప్రియుడవు. ఏమి చేయుదువో యని అధైర్యము. భగవద్గీత 4 అధ్యా॥ 16 శ్లో॥ అదేమిరా బ్రహ్మాదులకు నారద సనకాదులకు తెలియలేదు. నిజభక్తుడ ననుచున్నావు. నిజభక్తుడవా అని యడుగుదువేమో. భక్తుడనో కానో భక్తుడనని పేరుపెట్టుకొంటిని పోనిమ్ము. నాభక్తునియొక్క వేషము వేసికొనుటచే కొంచెము గొప్ప కలుగునని తెలిసికొనినాడు అని సంతోషింపుము అని ప్రార్థించెను. లోపల వేరు పదార్థములకు చోటులేక భగవంతుని దలచుచు నిర్భయుడై భావనాప్రకర్షణముచేత కన్నుమూసి తెరువగా రొంచ్చుట చూచినను కృష్ణుడుగ తోచుచుండెను. భయపడకుము. వచ్చుచున్నాను అనునటు లుండెను. భగవంతుడు తనతేజస్సును యెక్కించెను. ఆయనకే సందేహము. స్వామిని ప్రార్థించి శత్రులను తృణముగ భావించి కొట్టుచుండెను. గొప్పవాడు. దుశ్శాసనుడు పదమూడోయేటతో గుదము పట్టిన ఏనుగువలె వచ్చెను. ఓరీ చిన్నవాడవు. గొప్ప గొప్పవా రుండగా వీరవాదము చేయుచున్నావు. బాణము వేయుచున్నావు. మధ్య కన్ను మూయుచున్నావు. ఇదిగో చూడుమని బాణములు వేసెను. అభిమన్యుడును బాణములు వేసి దుశ్శాసనుని వెడలగొట్టెను. అహా వీనితోడ ఒక్కొకడుగ యుద్ధము చేసినవారెవ్వరున్నారు [illegible] అని అభిమన్యుని తలలో దేవతలు మందార పుష్పములు వర్షించిరి. ఇతరు లందరా వారిమీద యెనిమిది బుట్టలు కుమ్మరించవలెను. [illegible] వారివిషయ. పోరాటము నుంచియుండిరి. అదే మనగా తిట్లు. ఇందరుచేరి [illegible] అని నిందించిరి. [illegible]

పుష్పములు చల్లి ప్రతిపక్షులను నిందించిరి. దుశ్శాసనుడు అభిమన్యునితో యుద్ధము చేయుచుండెను. దుశ్శాసనుడు మహాభయంకరుడు. అట్టివాడు అభిమన్యునిచేత కష్ట దశను పొంది సహాయమును వెదుకగా దుర్యోధనుడు కర్ణా దుశ్శాసనుడు మహావీరుడు. అభిమన్యునియొద్ద అల్లాడుచున్నాడు. ఆదుఃఖమును చూడు మనెను. కర్ణుడు విరథు డగుదునని యుండెను. ఏమిరా దుశ్శాసనుడు యింత కష్టములో నుండగా నవ్వుచు న్నావు. పొమ్మని దుర్యోధనుడు త్రోసెను. కర్ణునికి కోపము వచ్చి పోయెను. ఏమిరా అర్ధరథముతో విడిచిపెట్టితినే మరల వచ్చితివా యని కొట్టగా పరుగెత్తి పోయెను. మరియొకడు వచ్చెను. ఎవడవురా యని అభిమన్యుడనగా కర్ణునితమ్ముడనని వాడు చెప్పెను వాని తమ్ముడనని వచ్చితివే వాని పడుపాటులు చూచుచున్నావు. నీకు ఒక బాణము చాలును. వారికై శ్రమపడినటుల శ్రమపడుదునని తలపకుము. యోగ్యతకు తగినటుల నీకు ఒక బాణము. ఒక సవరము భూరి యిచ్చుచున్నా రనగా అందరికని యర్థమా. ఆరు పైసలు. సహా యిస్తారు. బాణవర్షమనగా నీకై వ్యయపరతునా అని ఒక బాణము వేసెను. వాడు తల తెగి పడెను. పండ్రెండు దినములు యుద్ధము చేసి యుండెనని చంపి పేరుపొంది వీనిచేతిలో చిక్కి యిటుల అల్లాడుచున్నామే యని కౌరవులు చింతించిరి. రథములు పోవుచుండగా అభిమన్యుడు చేతిలో చక్రము విడ్వగా అది పడును. శత్రురథ ములకు హాని కలిగించి శత్రులకు లజ్జనిచ్చెను. ఒక బాలుడు సకల ఉపకరణములు పోయి యిటుల చేయుచున్నాడని వారు సిగ్గుపడిరి. అందరును పోగా చక్రవర్తి స్వయముగ వచ్చెను. మహాకోపము. వాడు చేయు కార్యములు చూచుటకును ఆడునట్టి మాటలు వినుటకును సహించక వచ్చెను అని సంజయుడు చెప్పగా, వాడే వచ్చెనా ఇక అభిమ న్యునిసంగతి మోసమే అని ధృతరాష్ట్రు డనెను. అటుల వనువలేను. దుర్యోధనుడు వచ్చి పడగనే అభిమన్యుడు యుద్ధమని పెట్టుకొనవలేదు. త్వరితముగ బాణములను వేసెను. వాడు ఉండుచోటు తెలియక పాఱిపోయెను. రాగనే రెండుబాణములు పడ గనే పోయెనా. అనేకబాణములు పడెను. అట్టి భగవదనుగ్రహము గల భగవద్భక్తు లగు పాండవులతో సంధిచేసికొనుటకు తలపరాదా. భగవద్భక్తికి అంతశక్తి కలదని సంజయుడు సంతోషముచేత చెప్పెను. ధృతరాష్ట్రుడు పుత్రవాత్సల్యముచేత యేడ్చుచు వినెను. దుర్యోధనుని కొడుకులు పరుగెత్తిరి. ఏమిరా పోయెదరు రండు. యుద్ధమార్గ ములో చేరి కొండని సంహారము చేసెను. చిన్నవారు. ఒంటరిగ పంపరాదని యెరుగక నమ్మినను ఒంటరిగ పంపెను. ఇటుల పదుమూడవనాడు యుద్ధము జరిగెను. అంతట సాయంకాలము ఆయెను. భగవత్సంకల్పము కార్యము జరిగినపిమ్మట తెలియును. పదు మూడవనాడు అభిమన్యుడు పోవలయునని భగవత్సంకల్పము. అది మారదు మార్చుటకు కాదు. ఆయన మార్చడు. అర్జునుడు కావలసినవాడే. వానికి తెలియదా యనిన తెలిసి యుండిన ధర్మరాజు పంపునా వానికి తెలిసియుండిన [illegible] [illegible]

కృష్ణా కాపాడుమని ప్రార్థింపరా స్వామి బ్రహ్మను నాభికమలములో గూర్చుండబెట్టుకొని వేదశాస్త్రములు లోకులకు తెలియుటకై ఉపదేశించెను. స్వామి అట్టి పరమోపకారి. అట్టిబ్రహ్మకును భగవత్సంకల్పము తెలియదు. ఇక పాండవులకు తెలియగలదా. తెలిసియుండిన ధర్మరాజు వ్యూహములోపలికి పొమ్మనునా. అభిమన్యుడు అసహాయుడై పోవునా. సాయంకాల మాయెను. స్వామి అర్జునుని రథములో నున్నాడని పేరేగాని సర్వాంతర్యామి. వానికి తెలియును. వానిసంకల్పము జరుగవలయును అభిమన్యుడు మహాశూరుడు. ఎవరిచేతిలో పోవచ్చును. క్రిందపడి పోవచ్చునా. క్షత్రియులు రణరంగములో శత్రులచేత శస్త్రముచేత పోవలయును. లేకున్న క్షత్రియులకు గౌరవము లేదు. అభిమన్యుడు దుర్యోధన దుశ్శాసన కర్ణ ద్రోణ కృప అశ్వత్థామ మొదలైనవారిని మిగుల సంకటపెట్టెను. వారెవరైనను అభిమన్యుని చంపినయెడల దుర్యోధనునిప్రక్క గౌరవము అధిక మగును. అసామర్థ్యుడొకడు చంపిన ద్రోణుడు మొదలు అందరిని జయించెను. శూరులనందరిని జయించెను. నిమిత్తమాత్రమై శత్రులచేత పోవలయునని ఒకనిచేత పోయెనని అందరికి తోచును. లేకున్న వారు శూరులు చంపిరని పేరువచ్చును అని స్వామిసంకల్పము. దుశ్శాసనునికుమారుడు గదను యెత్తుకొని వచ్చెను. అభిమన్యునియొక్క రథమును గుఱ్ఱములను సారథిని అందరు చేరి అన్యాయముగను అవినీతిగను పోగొట్టిరి. దుశ్శాసనునికొడుకు అభిమన్యుడు గదాయుద్ధము చేసిరి. క్రిందపడుచు లేచుచు నుండిరి. ఇద్దరును పడిరి. దుశ్శాసనునికొడుకు ముందుగ లేచి సరిపరచుకొని గదను యెత్తుకొనెను. అభిమన్యుడును లేవపోగా వాడు గదతో అభిమన్యుని తలపై కొట్టెను. ఏకాకియై మిగుల శ్రమపడియుండెను, అట్టిసమయములో లేచునపుడు కొట్టగా అతడు క్రిందపడెను. అందరును సమీపమునకు వచ్చిరి. అభిమన్యుడు చంద్రాంశము మన్మథాకృతి ఏమిశౌర్యము ఏమిసౌందర్యము అని అందరు ప్రశంసించిరి. ఏమి అన్యాయము. ఈయుద్ధములో కొంచెమైనను నీతి లేకపోయెనా యని ఆకాశములో దేవతలు దిగివచ్చి చూచిరి. అభిమన్యుడు నవరత్నఖచిత దివ్యకిరీటమును కవచమును ఆభరణములు ధరించి వచ్చెను. ఇపుడు ఆభరణములు కవచము అన్నియును ఛిన్నాభిన్నములై ప్రక్కన పడియుండెను. ఇంద్రసముడు. ఆహా ఏమి బ్రహ్మసృష్టి. అర్జునుడు శూరుడు. యుద్ధము చేయుచున్నాడని ఆశ్చర్యపడితిమే. వాడు ఒక్కరితో చేసెనా. ఇట్టివానికిని చచ్చుటకు ఒక కారణము వచ్చెనే యనిరి. అభిమన్యుడు మృతు డాయెను. తేజస్సు లేదు. పరాక్రమము లేదు. ఆజ్యసమృద్ధిచేత అగ్ని జ్వలించుచుండినటు లుండెను. యాగకార్యమై నేయి లేక అగ్ని తగ్గితగ్గి బూడిదయైనట్లు అభిమన్యుడు పడియుండెను. ఇచట మనుష్యులు అచట దేవతలు దుఃఖపడిరి. ఇది అభిమన్యువధము, జయభేరి వేసిరి. ఇదివరలో ఒకడు వచ్చి యిటుల పోయినను మాట లేదు. అట్టిశూరుడు.

దుర్యోధనా నేనొక మహాశూరుని సంహారము చేసెదనని చెప్పితినే అటుల చేసి ప్రతిజ్ఞ నెరవేర్చితినా అని ద్రోణాచార్యు లనగా ఔనని దుర్యోధను డనెను. ద్రోణాచార్యుల్లను పూజించి అనేక మర్యాదలతోను వాద్యఘోషతోను గుడారము నకు పోయిరి.

సంగతి యేమాయెనో యని ధర్మపుత్రాదులు వచ్చి చూడగా అభిమన్యుడు యిటుల పడియుండెను. ధర్మరాజు వచ్చి అభిమన్యునిమీద పడి హా యని యేడ్చెను. దేవతలు చూచుచుండిరి. వారు అభిమన్యుడు పోయినాడని దుఃఖించలేదు. చక్రవ్యూహ శము విజయలక్ష్మితో పోయెనని పుష్పవృష్టి చేసిరి. అభిమన్యుడు ఒంటరిగ పోయినాడని జాలిపడవలసినది లేదు. అతనితోడ ద్రోణాచార్యుల యశస్సును పోయెను. అందరి యశస్సును పోయెను. ధర్మరాజు అభిమన్యుని అక్కున కౌగిలించుకొని యెత్తి రథములో పెట్టుకొని గుడారమునకు తీసికొనిపోయెను. ధర్మరాజు భీమాదులు అందరును హా యని యేడ్చిరి. ఎవరు సమాధానము చెప్పుదురు. కృష్ణుడు లేడు. అర్జునునితోడ పోయెను. ధర్మరాజు వేదాంతి. భగవత్సంకల్పము అనును. అట్టివాడే అధికముగ యేడ్చుచుండెను. మనుమలు యేడ్చుచుండగా వేదవ్యాసుడు ఆవిర్భవించెను. మీద కార్యము కావలదా. నా అంశమైన కృష్ణుడు లేడు. కృష్ణుడు వచ్చులోపల మీరు పోదురని ఎచ్చిరి. భీమా యేమిరా యని ధర్మరాజు అనును. అన్నా యిక గతి యేమనని భీము డనును. నకుల సహదేవులు తల లెత్త లేదు. ఒకరొకరు మాటలాడలేదు. ఇతర శూరు లేమి చేయుదురు. అర్జునుడు వచ్చిన యింద రుండి నాబిడ్డను చంపితిరా యనునే అని చింతించిరి. కడవరకు వా డుండిన యెటుల చేయునని దుఃఖించిరి. మూడు లోకములకు వానికీర్తి వ్యాపించెను. మీవ్యూహములో యెవరికిని అటుల కీర్తి రాలేదు. ఇదివరకు కాపాడిన కృష్ణుడు ఉండలేదా. రాడా. వాడు కాపాడడా. ధర్మపుత్రా సర్వమును తెలిసినవాడవు నీవు దుఃఖింపవచ్చునా. జాతస్యహి ధ్రువో మృత్యుః. అని యుండలేదా. ధర్మపుత్రా వనవాసములో అనేక ఋషులయొద్ద వినలేదా. భీష్మాచార్యులు సదా చెప్పుచుండలేదా. అందునను నీవు సదా వేదాంతవిచారము చేయుచుండువాడవు. భగవద్గీత 10 అధ్యా॥ 4 శ్లో॥ సుఖము దుఃఖము అన్నియును నావలన నే కలుగుచున్నవి. శమదమములు యింద్రియనిగ్రహము భాగవతులచేతను భగవద్భక్త్యాదులు లేనివారు చింతింపుదురు. భగవద్గీత 2 అధ్యా॥ 57 శ్లోక-మటుల అభిమన్యుని యెడ యింతప్రేమము పెట్టవచ్చునా. వా డెవడు. నీ [illegible]. కార్యార్థము [illegible] చెను. పోయెను. పదమూడు దినములు దుర్యోధనుని [illegible] అనేకులు [illegible] షము కలుగలేదా. సుఖదుఃఖములు [illegible]. ధర్మపుత్రా [illegible] ముగ దుఃఖించరాదు. కృష్ణు డుండలేదా అని [illegible] సమాధానపరచెను.

అకంపనుడు యేడ్వగా ఆయుఃక్లుప్తము బ్రహ్మాదులకును ఉన్నది. నీ కొడుకు వాడు పోయినాడని యింత చింత పడరాదు అని నారదుడు చెప్పిన కథను వేదవ్యాసుడు చెప్పెను. సృంజయుడనువాని పుత్రుడు స్వర్ణష్ఠీవి. ఆ స్వర్ణష్ఠీవి దేహమునుండి బంగారు కురియును. అనగా వాడు మలవిసర్జనము చేసినను మూత్రవిసర్జనము చేసినను బంగారగును. వానిలో బంగారున్నదని చోరులు వాని చంపిరి. సృంజయుడు యేడ్చుచుండగా నారదుడు వచ్చి అతనికి అనేకశాస్త్రార్థములు చెప్పి దుఃఖోపశమనము చేసెను. ధర్మపుత్రా అభిమన్యుడు అంతకంటెను హెచ్చా అని వేదవ్యాసుడు యిరువురి పుత్రశోకమును దృష్టాంతముగ చెప్పి దుఃఖింపవల దనెను. వారు పుత్రుడని యేడ్చిరి. ఆ సంగతి అటు లుండనిమ్ము. అది పుత్రశోకములో చేరినది. ఇది గొప్పవస్తువు పోయెనే అని వా రనిరి. అభిమన్యునివంటి వస్తువు బ్రహ్మసృష్టిలో యేర్పడలేదని తలచితిరా.

పదునార్గురు గొప్పరాజులు పోయిరి. ఈసంగతిని నారదుడు సృంజయునికి చెప్పెను అని వేదవ్యాసుడు వారికథలను పరాక్రమ మరణములను చెప్పి యెందరో పోయి రనెను. (1) మరుత్తుడు సామాన్యుడు కాడు. అతడు యజ్ఞముచేయగా ఇంద్రాది దేవతలు వంటచేయుట వడ్డించుట యిత్యాది పరిచర్యలు చేయుచుండిరి. అంతకంటెను హెచ్చా స్వర్ణష్ఠీవి అని నారదుడు సృంజయునితో చెప్పెను. అటుల అభిమన్యుడు అంతకంటె హెచ్చా యని వేదవ్యాసు డనెను. (2) సుహోత్రుడుండెను. అతనికంటెనా (3) అంగు డెట్టివాడు. (4) శిబి యెట్టివాడు. (5) దశరథపుత్రుడు రాముడు. ఆయన మనుష్యవేషమును వేసియుండినమాత్రమున అంత అల్లాడగా మనుష్యులసంగతి అడుగవలయునా. ఆరాముడు పోలేదా. ఆయన పుట్టిన అవతారమనియు పోయిన అంతర్ధానమనియు అందురు. అంతయేకద భేదము. పుట్టుట పోవుటకద. (6) తనయందు స్నానముచేసినవారిని కడతేర్చునట్టి గంగను భగీరథుడు రప్పించెను. అతడు ఉన్నాడా. (7) దిలీపమహారాజు యెన్ని కార్యములు చేసెను. అత డెచట. (8) రాముని మూలపురుషుడు మాంధాతమహారాజు ఎన్ని కార్యములు చేసెను. (9) యయాతిమహారాజు నహుషునిపుత్రుడు. అతనిపుత్రుడు యదువు యదువంశస్థులు యాదవులు. అట్టి యయాతి పోయెను. (10) అంబరీషుడు. ఇతని దూర్వాసుడు పరీక్షింప వచ్చెను. అల్పద్వాదశి యగుటచేత అంబరీషుడు శాస్త్రమును చూచి సాలగ్రామతీర్థము పారణచేసెను. తన్ను విడిచి [illegible] పారణచేసెనని దూర్వాసుడు జటను లాగి కొట్టగా భూతము బయలుదేరెను. అంబరీషుడు ఊరక ఉండగా చక్రము బయలుదేరి పిశాచమును మ్రింగి ఆకలితీరక దూర్వాసుని వెంటనంటెను. ఆయన అన్నిలోకములకు పోయెను. కైలాసమునకు పోగా భాగవతద్రోహిని రక్షింపను అని శివుడు అనెను. బ్రహ్మయును చక్రము వచ్చుచున్నది రక్షింపను అనెను. వైకుంఠమునకు పోయెను. నేను చక్రమును పొమ్మందును. [illegible] అనెను. దూర్వాసుడు తిరిగివచ్చి అంబరీషుని